సాక్షి 24|7

జయశంకర్ భూపాలపల్లి

ఆదివారం 27-8-2017

లంబోదర నమోస్తుతే..

జిల్లాలో గణపతి నవరాత్రి ఉత్సవాలు శుక్రవారం భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా గ్రామాలు, పట్టణాల్లో వాడవాడనా మండపాల బాధ్యులు వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రత్యేక పూజలు చేస్తున్నారు.

మట్టి గణపతికి జై..

- ఫొటోలు 8,9లో▸



విద్యుదాఘాతంతో రైతు మృతి

- 11లో▸

లొల్లి..లొల్లి

- కాళేశ్వరం ప్రాజెక్టు పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణలో గందరగోళం
- కాంగ్రెస్, టీఆర్ఎస్ వర్గాల మధ్య వాగ్వాదం
- భారీగా పోలీసు బలగాల మోహరింపు, అడుగడుగునా తనిఖీలు

జిల్లా కేంద్రంలోని ఏఎస్ఆర్ గార్డెన్‌లో శనివారం నిర్వహించిన కాళేశ్వరం ప్రాజెక్టు ప్రజాభిప్రాయ సేకరణ రసాభాసగా మారింది. టీఆర్ఎస్, ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ నాయకుల పరస్పర విమర్శలతో ఘర్షణ వాతావరణం నెలకొంది. ప్రతిసారి పోలీసులు జోక్యం చేసుకుని ఇరుపార్టీల నాయకులను సముదాయించారు. ఎస్పీ ఆర్.భాస్కరన్ డ్రోన్ కెమెరా సాయంతో పరిస్థితిని సమీక్షించారు. ముగ్గురు డీఎస్పీలు, ఎనిమిది మంది సీఐలు, 20 మంది ఎస్సైలు, 250 మంది సిబ్బంది గస్తీ మధ్య సమావేశం కొనసాగింది.

- భూపాలపల్లి/కాళేశ్వరం

- వివరాలు 2,11లో▸



శ్రీధర్‌బాబు మాట్లాడుతుండగా ఆందోళన చేస్తున్న టీఆర్ఎస్ శ్రేణులు

పిల్లలకు అన్ని రకాల ఉచిత ఆరోగ్యశ్రీ వైద్య సేవలు

అప్పుడే పుట్టిన శిశువుల నుండి 14 సం॥ల వయస్సు కలిగిన పిల్లలందరికి ఆరోగ్యశ్రీ ద్వారా అన్ని రకాల వైద్య సేవలు మరియు ఆపరేషన్లు ఉచితంగా అందించబడును.

- ఏ ఆసుపత్రిలో జన్మించిన మీ శిశువులకైనా (గవర్నమెంట్ / ప్రైవేట్ హాస్పిటల్) ఉచిత వైద్య సేవలు - డి.యం. నియోనాటాలజిస్ట్ మరియు 8మంది పిల్లల డాక్టర్ల వైద్య బృందంచే 24 గం॥లు అత్యంత ఆధునిక సౌకర్యాలతో ఇక నుంచి హైదరాబాద్ వెళ్ళే అవసరం లేకుండానే వైద్య సేవలు.
- ఎంతటి క్లిష్టమైన, అతి క్లిష్టమైన ప్రసూతి మరియు స్త్రీ వైద్య సేవలు - 7గురు గైనకాలజిస్టుల బృందంచే డా॥ ప్రశాంతి మోహన్ గారి ఆధ్వర్యంలో
- కేవలం తల్లి మరియు పిల్లల వైద్యం కోసమే 100 పడకల నుండి 250 పడకలకు విస్తరిస్తున్న NABH గుర్తింపు పొందిన ఏకైక హాస్పిటల్.

ప్రశాంతి హాస్పిటల్

THE COMPLETE WOMAN, CHILDREN & NEW BORN CARE

బ్రాహ్మణవాడ, మటీబజార్, హన్మకొండ, వరంగల్. ఫోన్: 0870-2422288, 7382792206, 9100082915,








నిర్వాసితుల గ్రామాల్లోనే అభిప్రాయ సేకరణ చేపట్టాలి

భూపాలపల్లి రూరల్: కాళేశ్వరం ఎత్తిపోతల పథకంపై భూ నిర్వాసితుల గ్రామాల్లోనే అభిప్రాయ సేకరణను చేట్టాలని రైతు స్వరాజ్యవేదిక కోఆర్డినేటర్ నాగవెల్లి రాజలింగమూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా కేంద్రంలో రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు వారి అభిప్రాయాలు మాత్రమే చెప్పారని తెలిపారు. దీంతో నిర్వాసితులకు ఎలాంటి లాభం లేదన్నారు. భూములు కోల్పోయిన రైతుల దగ్గరనే అభిప్రాయ సేకరణ చేస్తే బాగుంటుందని తెలిపారు. సమావేశంలో టీజేఏసీ నాయకులు కర్నాటకపు సమ్మయ్య, జోగుల రాజు, రాదండి దేవేందర్ పాల్గొన్నారు.

కొత్తపేటలో నకిలీ పోస్టర్ కలకలం


కొత్తపేటలో చెట్టుకు వెలిసిన నకిలీ పోస్టర్

చిట్యాల: ఒడితల గ్రామ శివారు కొత్తపేట గ్రామంలో మావోయిస్టు దామోదర్ పేర శనివారం వెలిసిన పోస్టర్ కలకలం సృష్టించింది. కొత్తపేటకు చెందిన రాజ్ మహ్మద్ అనే వ్యక్తి అఫ్జల్, రియాజ్ పేర్లతో ఒడితల, కొత్తపేట, చల్లగరిగె గ్రామాలతోపాటు భద్రాచలం, ఇల్లందులో కూడా దందా సాగిస్తున్నాడని ఆ పోస్టర్‌లో పేర్కొనారు. ఈ విషయం తెలుసుకున్న ఎస్సై స్వామి గ్రామానికి వెళ్లి పోస్టర్‌పై ఆరా తీశారు. వ్యక్తిగత కక్షతో గ్రామానికి చెందిన వ్యక్తి వేశాడని ఆయన తెలిపారు. ఆ వ్యక్తిని గుర్తించి చట్టరీత్యా చర్య తీసుకుంటామన్నారు.

డ్రెయినేజీలను పరిశీలించిన వైఎస్సార్ సీపీ నాయకులు

ఎస్ఎస్ తాడ్వాయి: మండలంలోని కాటాపూర్ క్రాస్ వద్ద బీటీ రోడ్డు పక్కన డ్రెయినేజీ మోరీ ప్రమాదకరంగా మారింది. వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి మోరె భిక్షపతి, మండల అధ్యక్షుడు బాగే నర్సింహులు శనివారం డ్రెయినేజీ మోరీని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డుకు దగ్గరగా డ్రెయినేజీ ఉండటంతో వచ్చే పోయే వాహనాలకు ప్రమాదంగా ఉందన్నారు. డ్రెయినేజీ మోరీలో నీళ్ల తోపాటు చెత్తచెదారంతో కంపు కొడుతుందన్నారు. దీంతో ఈగలు, దోమలు వ్యాపించి ప్రజలు అనారోగ్యం భారిన పడే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.

మదర్‌థెరిసాను ఆదర్శంగా తీసుకోవాలి

ములుగు: ప్రపంచానికి సేవా మార్గాన్ని చూపిన మదర్‌థెరిసా జీవితాన్ని ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ములుగు సబ్ రిజిస్ట్రార్ తస్లీబ్ మహ్మద్ పిలుపునిచ్చారు. లిటిల్ ఫ్లవర్ హైస్కూల్‌లోని అనాథ విద్యార్థులతో కలిసి శనివారం ఆమె మదర్‌థెరిసా జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కేక్ కట్ చేసి విద్యార్థులకు పంచారు. వైద్య వృత్తిలో ఉండి ఆమె చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు. మదర్ ఆశయ సాధనకు కృషి చేయాలని సూచించారు.

పింఛన్ కోసం వచ్చి వృద్ధురాలి మృతి


చనిపోయిన కనకమ్మ

గోవిందరావుపేట: పింఛన్ కోసం వచ్చి వృద్ధురాలు మృతి చెందిన సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా గోవిందరావుపేట మండలంలోని చల్వాయిలో శనివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని చల్వాయి గ్రామానికి చెందిన జలిగం కనకమ్మ(87)కు ఎవరూ లేరు. ప్రతి నెలా ప్రభుత్వం అందించే పింఛన్‌తోనే కాలం వెళ్లదీసేది. ఈ క్రమంలో పోస్టాఫీసు ఉద్యోగుల సమ్మె కారణంగా ఆలస్యంగా రెండు రోజుల నుంచి పింఛన్లను అందిస్తున్నారు. దీంతో ఆమె చల్వాయిలో ఉన్న పోస్టాఫీస్‌కు పింఛన్ కోసం వచ్చింది. క్యూ పద్ధతిలో రెండు గంటల నిరీక్షణ అనంతరం డబ్బులు తీసుకుని ఇంటికి బయలుదేరింది. నాలుగు అడుగులు వేయగా కుప్పకూలిపోయింది. గమనించిన స్థానికులు ఆమెను పరిశీలించి వైద్యసిబ్బందికి సమాచారం అందించారు. వారు అక్కడికి వచ్చి పరిశీలించి ఆమె చనిపోయినట్లు నిర్ధారించారు. కనకమ్మ కొద్ది రోజులుగా జ్వరంతో బాధపడుతున్నట్లు స్థానికులు తెలిపారు.

పోలీసుల కష్టాలు

జిల్లా కేంద్రంలోని ఏఎస్ఆర్ గార్డెన్‌లో శనివారం కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై ప్రజాభిప్రాయ సేకరణ జరిగింది. కార్యక్రమానికి పోలీసులు బలగాలను మోహరించారు. సమావేశం జరుగుతుండగా వర్షం రావడంతో పోలీసులు ఇలా చెట్ల కిందే కుర్చీలను గొడుగులాగా, భద్రత కోసం ఉపయోగించే స్టోన్ గార్డ్స్‌ను వాడారు. హైవేపై విధులు నిర్వర్తించే పోలీసులు రేయిన్‌కోట్‌ను ఉపయోగిస్తూ ఇలా తిరిగారు. ఓ ప్రభుత్వ అధికారి వాహనం వరదలో కూరుకుపోయింది. కొందరు రైతులు వచ్చిన వాహనం బురదలో మొరాయించగా రైతులు తలో చేయి వేసి నెట్టారు.


వర్షంలో కుర్చీలను గొడుగులుగా వాడుతున్న పోలీసులు


డ్రోన్ కెమెరా


వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు కిషన్‌ను అడ్డుకుంటున్న పోలీసులు


తమను పిలువలేదని కలెక్టర్‌ను నిలదీస్తున్న రైతులు

సబ్బండ వర్ణాల ఆకలి తీరుతుంది



కాళేశ్వరం బ్యారేజీ నిర్మాణంతో తెలంగాణలోని సబ్బండ వర్ణాల ఆకలి తీరుతంది. ప్రాజెక్టులకు భూములు ఇచ్చిన రైతులకు పాదాభి వందనాలు. నిధులు, నీళ్లు, నియామకాల కోసం పోరాడి తెలంగాణ సాధించాం. తెలంగాణ వచ్చిన తర్వాత సీఎం కేసీఆర్ తెలంగాణ రైతులు సుభిక్షంగా ఉండాలని ప్రాజెక్టుకు రూపకల్పన చేశారు. మేడిగడ్డ నుంచి గోదావరిఖని వరకు గోదావరి 150 కిలో మీటర్లు పొడవునా 20 పొడవునా 20 ఫీట్లతో నీరు ఉంటుంది

– పుట్ట మధుకర్, మంథని ఎమ్మెల్యే

ప్రజాస్వామికంగా లేదు



ప్రజాభిప్రాయసేకరణ ప్రజాస్వామికంగా లేదు. ఐదు రోజుల్లో కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రజాభిప్రాయసేకరణ నిర్వహిండం హాస్యాస్పదం. కాలుష్య నియంత్రమండలి అనుమతుల ప్రక్రియ కోసం 15 రోజుల గడువు ఇవ్వాలి. పెద్ద ప్రాజెక్టు కావడం వల్ల టెక్నికల్ అంశాలు ఉంటాయి. ప్రాజెక్టులకు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకం కాదు. ములుగు రిజిస్టార్‌ను ప్రాజెక్టుల భూనిర్వాసితుల వద్దకు తీసుకు వెళ్లి భూముల రిజిస్ట్రేషన్ చేయించారు.

– దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, మాజీ మంత్రి

ప్రాజెక్టులకు వ్యతిరేకం కాదు..



కాంగ్రెస్ పార్టీ ప్రాజెక్టులకు వ్యతిరేకమని టీఆర్ఎస్ పార్టీ విష ప్రచారం చేసుంంది. కాంగ్రెస్ పార్టీ ప్రాజెక్టులకు వ్యతిరేకం కాదు. వైఎస్.రాజశేఖరెడ్డి రూపకల్పన చేసిన ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టుకు రీడిజైన్ చేశారు. ప్రాజెక్టుల వద్ద ఎంత భూమి పోతుంది...ముంపు ఎంత ఉంటుందో అధికారులు తెలుపడం లేదు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి.

– గండ్ర వెంకటరమణారెడ్డి, మాజీ చీఫ్ విప్

2013 ప్రకారం పరిహారం ఇవ్వాలి



కాళేశ్వరం ప్రాజెక్టులో భూములు కోల్పోతున్న నిర్వాసితులకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం అందజేయాలి. ప్రాజెక్టులకు వ్యతిరేకం కాదు.ఈ ప్రాజెక్టుతో భూపాలపల్లి జిల్లాలోని చెరువులకు నీరందించాలి. మేడిగడ్డ ప్రాజెక్టుల నుంచి బ్యాక్‌వాటర్ ద్వారా తీస్తున్న ఇసుక క్వారీలతో నిత్యం ఇసుక లారీలతో ప్రాణాలు పోతున్నాయి.

– గండ్ర సత్యనారాయణరావు, టీడీపీ జిల్లా అధ్యక్షుడు

పర్యావరణ సమస్యలు లేకుండా చూడాలి



కాళేశ్వరం ప్రాజెక్టు నీళ్లను స్థానికులకు ఇవ్వాలి. స్థానికంగా ఎలాంటి పర్యావరణ సమస్యలు లేకుండా అధికారులు చూడాలి. లక్నవరం, గణప సముద్రం, రామప్ప, భీంగణపురం చెరువులకు నీరందించాలి. నిర్వాసితులకు 2013 చట్టం ప్రకారం పరిహారం అందజేయాలి.

– సీతక్క, ములుగు ,మాజీ ఎమ్మెల్యే

ప్రజాభిప్రాయ సేకరణ వాయిదా వేయాలి



ప్రజాభిప్రాయసేకరణను వాయిదా వేసి మహదేవపూర్‌లోనే నిర్వహించాలి. ప్రాజెక్టులు నిర్మించే చోట ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టాలి. 2013 చట్టం ప్రకారం రైతులకు పరిహారం అందజేయాలి. 365 రోజులు నీళ్లుంటాయి కనుక 101 నుంచి ప్రాజెక్టు ఎత్తును తగ్గించాలి. ప్రాజెక్టు డీపీఆర్‌ను ప్రజల ముందు ఉంచాలి. వైఎస్.రాజశేఖరరెడ్డి రూపకల్పన చేసిన ప్రాణహిత–చేవెళ్లను రీడిజైన్ చేసి మేడిగడ్డగా మార్చారు. ప్రజలకు నష్టం లేకుండా నిర్మించాలి. రైతులకు నష్టం కలిగిస్తే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తాం.

– అప్పం కిషన్,
వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు

గుండెపోటుతో రైతు మృతి

పరామర్శకు వచ్చిన స్పీకర్ కొడుకును అడ్డుకున్న గ్రామస్తులు

రేగొండ: గుండెపోటుతో రైతు మృతి చెందిన సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలంలోని జగ్గయ్యపేట గ్రామ శివారు రామగుండాలపల్లిలో శుక్రవారం చోటు చేసుకుంది. మృతుడి కుటుంబాన్ని పరామర్శించేందుకు వచ్చిన స్పీకర్ కుమారుడు సిరికొండ ప్రశాంత్‌కుమార్‌ను గ్రామస్తులు అడ్డుకున్నారు. గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రామగుండాలపల్లి గ్రామానికి చెందిన రైతు మడుప భాస్కర్‌రెడ్డి (40)కి గుండెపోటు వచ్చింది. కుటుంబ సభ్యులు వెంటనే ఆయనను ఆస్పత్రికి తరలించేందుకు 108కు సమాచారం అందించారు. రోడ్డు గుంతలుగా ఉండడంతో 108 వాహనం ఆలస్యంగా వచ్చింది. వాహనంలో చికిత్స నిమిత్తం పరకాలకు తరలిస్తుండగా రేగొండ సమీపంలో భాస్కర్‌రెడ్డి మృతి చెందాడు.


భాస్కర్‌రెడ్డి (ఫైల్)

కాంగ్రెస్ హయాంలోనే నిధులు మంజూరు..

కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే జగ్గయ్యపేట–చెన్నాపురం బీటీ రోడ్డు రూ.35 లక్షలు మంజూరయ్యాయి. అప్పుడు ఎన్నికలు రావడంతో రోడ్డు పనులు నిలిచిపోయాయి. రోడ్డు నిర్మాణం చేపట్టాలని గ్రామస్తులు పలుమార్లు స్పీకర్ మధుసూదనాచారికి విజ్ఞప్తి చేసినా ఫలితం లేదు. రోడ్డు బాగా లేకపోవడంతో 108 వాహనం రావడం ఆలస్యం అయిందని, దీంతో భాస్కర్‌రెడ్డి మృతి చెందాడని గ్రామస్తులు ఆరోపించారు. భాస్కర్ కుటుంబాన్ని పరామర్శించేందుకు వచ్చిన స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి కుమారుడు, టీఆర్ఎస్ రాష్ట్ర యూత్ నాయకుడు ప్రశాంత్‌కుమార్‌ను గ్రామ పొలిమేరల్లోనే అడ్డుకున్నారు. టీఆర్ఎస్ నాయకులు ఎంత నచ్చజెప్పినా స్థానికులు వినలేదు. దీంతో ప్రశాంత్‌కుమార్ వాహనం దిగకుండానే వెళ్లిపోయారు.


మహిళకు నచ్చజెబుతున్న టీఆర్ఎస్ నాయకుడు

పింఛన్‌కు వచ్చి బురదలో పడిన వృద్ధురాలు


గాయపడిన వృద్ధురాలు

ఏటూరునాగారం: మండల కేంద్రంలోని పోస్టాఫీస్ వద్ద పింఛన్ తీసుకోవడానికి వచ్చిన ఓ వృద్ధురాలు బురదలో పడి గాయాలపాలైంది. శనివారం పోస్టాఫీస్ వద్ద పింఛన్‌దారులు ఒకరినొకరు నెట్టుకోగా ఆమె బురదలో పడింది. పింఛన్ ఇచ్చే క్రమంలో పోస్టాఫీస్ వద్ద తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పోస్టాఫీస్ వద్ద ఉన్న కాల్వలను గ్రామ పంచాయతీ అధికారులు, సిబ్బంది శుభ్రం చేయక పోవడంతో అనేక అవస్థలు పడుతున్నామని వారు చెబుతున్నారు.

బంధువులు తిట్టారని మహిళ ఆత్మహత్య


మొండక్క మృతదేహం

కాటారం: బంధువులు తిట్టారని మనస్తాపానికి గురై మహిళ ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన శుక్రవారం మండలంలోని సుందరాజ్‌పేటలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన చల్ల మొండక్క(50) వ్యవసాయం చేసుకుంటూ ఒంటరిగా జీవిస్తోంది. ఆమెకు 109/4 సర్వే నంబర్‌లో ఐదు ఎకరాల భూమి ఉది. మొండక్క తమ్ముడు కుంభం తిరుపతిరెడ్డి, కుంభం సుజాత, కుంభం మహేష్, కుంభం మధుకర్ ఈ భూమిని స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలో శుక్రవారం తిరుపతిరెడ్డి కుటుంబ సభ్యులు తీవ్ర పదజాలంలో మొం డక్కను దూషించారు. మనస్తాపానికి గురైన ఆమె పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. గమనించిన కుటుంబ సభ్యులు వరంగల్‌లోని ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. మృతురాలి తల్లి మల్లుబాయి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌హెచ్‌ఓ రవూఫ్ తెలిపారు.

గుట్కా, అంబర్ ప్యాకెట్లు స్వాధీనం


స్వాధీనం చేసుకున్న గుట్కా, అంబర్ ప్యాకెట్ల బస్తాలు

ములుగు రూరల్: మండలంలోని మల్లంపల్లిలోని షాపులపై శుక్రవారం దాడులు నిర్వహించి రూ.56 వేల విలువైన గుట్కా, అంబర్ ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై ఓడెల వెంకటేశ్ తెలిపారు. వ్యాపారి గుండె వల్లి వాసుపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. గుట్కా, అంబర్ ప్యాకెట్లను అమ్మిన వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

యువకుడి ఆత్మహత్య

ఏటూరునాగారం: కన్నాయిగూడెం మండలం ఏటూరు గ్రామానికి చెందిన చిట్యాల ఆనంద్ (25) అనే యువకుడు శనివారం పురుగుల మందుతాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్సై వెంకటేశ్వర్‌రావు వివరాల మేరకు ఇలా ఉన్నాయి. ఆనంద్ కొద్ది నెలలుగా మద్యానికి బానిసయ్యాడన్నారు. మద్యం మత్తులో ఇంటిలో ఎవరు లేని సమయంలో పురుగుల మందుతాగి స్పృహ కోల్పోయి పడిపోయాడు. ఇది గమనించి స్థానికులు ఆనంద్‌ను ఏటూరునాగారం సామాజిక ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి తల్లి లాలమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

కరెంట్ షాక్‌తో లేగదూడ మృతి

మంగపేట(ములుగు): కరెంట్‌షాక్‌తో లేగదూడ మృతిచెందిన ఘటన మండలంలోని నర్సింహసాగర్ పంచాయతీ పరిధిలోని గాంధీనగర్‌లో శుక్రవారం సాయంత్రం చోటు చేసుకుంది. బాధిత రైతు తెలిపిన వివరాలప్రకారం.. గ్రామానికి విద్యుత్ సరఫరా అయ్యే సింగిల్‌ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్‌కు అమర్చిన ఎర్త్ వైర్ తెగిపోవడంతో సంబంధిత ట్రాన్స్‌కో అధికారులు నిర్లక్ష్యంగా ఎర్త్ వైర్‌ను పక్కన ఉన్న కాలువ నీటిలో ఉంచారు. సాయంత్రం మేతకు వెళ్లిన ఆవుతో పాటు దూడ ఎర్త్ వైర్‌కు తాకడంతో విద్యుత్ షాక్‌తో లేగదూడ అక్కడికక్కడే మృతి చెందింది. గ్రామానికి చెందిన కొందరు రైతులు ఆవును కాపాడారు.

యథేచ్ఛగా సింగరేణి స్క్రాప్ రవాణా

- కోల్‌బెల్ట్ కేంద్రంగా అక్రమ దందా
- కొనసాగుతున్న విచారణ

కోల్‌బెల్ట్: పాత ఇనుము, పేపర్లు, ప్లాస్టిక్ సామాను సేకరిస్తున్న వ్యాపారులు అక్రమ మార్గంలో సింగరేణికి సంబంధించిన ముడి పదార్థాలను రవాణా చేస్తున్నారు. భూపాలపల్లి కోల్‌బెల్ట్ ప్రాంతాన్ని కేంద్రంగా చేసుకున్న వ్యాపారులు కొంతకాలంగా గుట్టు చప్పుడు కాకుండా ఈ దందా యథేచ్ఛగా సాగిస్తున్నట్లు తెలుస్తోంది. తక్కువ సొమ్ముతో సింగరేణికి సంబంధించిన ముడు సరుకులను కొనుగోలు చేస్తూ ఇతర ప్రాంతాలకు విక్రయాలు జరుపుతూ సొమ్ము చేసుకుంటున్నారు. ఈ క్రమంలో ఈనెల 23న రెండు డీసీఎం వ్యాన్లలో పాత సామానులను తరలిస్తుండగా అనుమానం వచ్చిన సింగరేణి సెక్యూరిటీ సిబ్బంది తనిఖీ చేశారు. వ్యాపారుల బండారం బట్టబయలైంది. సెక్యూరిటీ సిబ్బంది స్వాధీనం చేసుకున్న రెండు వాహనాలను తనిఖీ చేయడంతో అందులో ఒక వాహనం నుంచి 247 కిలోల కాపర్, 132 కిలోల అల్యూమినియం, 90 కిలోల కంచు, 60 కిలోల స్టీల్ బయట పడింది. దీంతో సింగరేణి సెక్యూరిటీ సిబ్బంది అవాక్కయ్యారు. భూపాలపల్లి పట్టణంలోని జవహర్‌నగర్ వద్ద పాత ఇనుప సామాను కొనుగోలు చేసే ప్రసాద్ లోడ్ చేసి తరలిస్తుండగా సింగరేణికి సంబంధించిన ముడి ఇనుము బయట పడింది. దీంతో ఏరియా అధికారుల సూచనలతో స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసి పట్టుకున్న సామగ్రిని తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.


పట్టుకున్న సింగరేణి ఇనుప ముడి పదార్థాలు

మూడు నెలల్లో మరుగుదొడ్లు నిర్మించుకోవాలి

వెంకటాపురం(ఎం): మండలంలోని అడవిరంగాపురం గ్రామ పంచాయితీ పరిధిలో మూడు నెలల్లో మరుగుదొడ్లు నిర్మించుకోవాలని పంచాయతీరాజ్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ అంజన పిలుపునిచ్చారు. అడవిరంగాపురం గ్రామ పంచాయితీ కార్యాలయంలో శనివారం గ్రామస్తులతో ఆమె మాట్లాడారు. గ్రామపంచాయితీ పరిధిలో మరుగుదొడ్లు లేని లబ్ధిదారులు రూ.రెండు వేలు చెల్లిస్తే శాఖ తరపున నెల రోజుల్లో మరుగుదొడ్డి నిర్మిస్తామని తెలిపారు. మూడు నెలల్లోపు మరుగుదొడ్లు నిర్మించుకోని వారికి ఐదు వందల జరిమానా విధించనున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో స్వచ్ఛభారత్ జిల్లా అధికారిణి సీహెచ్.సరిత, ఇంజనీర్ చంద్రశేఖర్, గ్రామాభివృద్ధి సొసైటీ అధ్యక్షుడు ఖమ్మం కుమారస్వామి, పంచాయతీ కార్యదర్శి శంకర్ పాల్గొన్నారు.


గ్రామస్తులతో మాట్లాడుతున్న డీపీఎం అంజన

లాభాల వాటా ప్రకటించాలి

కోల్‌బెల్ట్: సింగరేణి కార్మికులకు 30 శాతం లాభాల వాటా ప్రకటించి తక్షణమే అందజేయాలని సింగరేణి కాలరీస్ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఐఎన్‌టీయూసీ) భూపాలపల్లి బ్రాంచ్ ఉపాధ్యక్షుడు రత్నం సమ్మిరెడ్డి డిమాండ్ చేశారు. పట్టణంలోని బ్రాంచ్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి సంస్థ గత ఆర్థిక సంవత్సరంలో 62 మిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేసిందని తెలిపారు. దీంతో సంస్థ రూ.395 కోట్లను లాభాలుగా ఆర్జించిందని పేర్కొన్నారు. నికర లాభాల నుంచి కార్మికులకు 30 శాతం వాటాను అందజేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను చేపడతామని సమ్మిరెడ్డి హెచ్చరించారు. సమావేశంలో నాయకులు ఎం.సమ్మిరెడ్డి, ధరియాసింగ్, షేక్ హుస్సేన్, మండల శ్రీనివాస్, సమ్మయ్య, రంగారావు, కుడుదుల శంకర్, అయిలాపురం శ్రాచారి, బిచ్చా, రాయమల్లు, దాసరి శ్రీనివాస్ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న సమ్మిరెడ్డి

మోడికుంట పనులకు అనుమతి ఇవ్వండి

అటవీ, పర్యావరణ శాఖ ప్రధాన కార్యదర్శిని కోరిన ఎంపీ సీతారాంనాయక్

ములుగు: వాజేడు మండలంలో మధ్య తరహా ప్రాజెక్టు మోడికుంట వాగు పనులకు అటవీశాఖ, పర్యావరణ అనుమతులు ఇవ్వాలని ఎంపీ సీతారాంనాయక్ కోరారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఢిల్లీలో కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్‌నారాయణ్ ఝాను కోరారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లాల ఎస్‌ఈ శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా ఇరిగేషన్ అధికారి (డీఐఓ) రవీందర్‌తో కలిసి ఎంపీ మాట్లాడారు. అనుమతి ఇస్తే రెండో దశ పనులు ప్రారంభిస్తామని వివరించారు. వాగు ఆయకట్టు 13, 192 ఎకరాలు ఉందని, పనులు పూర్తయితే వాజేడు మండలంలోని 35 ఆదివాసీ గిరిజన గూడేల పరిధిలో 12వేల ఎకరాలకు నీటిని అందించవచ్చని అన్నారు. అటవీశాఖ అడ్డు పడుతుండడంతో ప్రస్తుతం పనులు నిలిచిపోయాయని తెలిపారు. వెంటనే అటవీ, పర్యావరణ మంత్రిత్వ శాఖ కమిటీని కలిసి అనుమతులను కోరారు. కాగా, 2008 నుంచి రెండో దశ పనులకు అనుమతులు ఇవ్వాలని అధికారులు సంబంధిత కేంద్ర మంత్రిత్వ శాఖను కోరుతూ వస్తున్నారు. 2.142 టీఎంసీల నిల్వ సామర్థ్యం గల ప్రాజెక్టును నిర్మించనున్నారు. ఇందులో తాగడానికి 0.12 టీఎంసీలు, మిగతా నీటిని సాగుకు అందించాలని నిర్ణయించారు. ప్రాజెక్టు నిర్మాణ విలువ 425.16 కోట్లు ఉండగా.. ప్రస్తుతం 79 హెక్టార్ల భూమిని అటవీశాఖ కేటాయించాల్సి ఉంది.


అజయ్‌నారాయణ్‌ఝాతో మాట్లాడుతున్న ఎంపీ సీతారాంనాయక్

సంక్షిప్తం

జ్వరంతో వివాహిత మృతి

ఏటూరునాగారం: మండలంలోని శివాపురం పంచాయతీ పరిధిలో ఉన్న గోగుపల్లి గ్రామానికి చెందిన ఈసం సుగుణ (45) జ్వరంతో బాధపడుతూ గురువారం రాత్రి మృతి చెందింది. వారం రోజుల నుంచి ఆమెకు జ్వరం వస్తుండడంతో కుటుంబ సభ్యులు మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేయించారు. అయినప్పటికీ నయం కాలేదు. పరిస్థితి విషమించి వరంగల్‌కు వెళ్తుండగా గురువారం రాత్రి మార్గ మధ్యలో మృతి చెందింది.

కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయాలి

వెంకటాపురం(కె): ఈ నెల 28 జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని తెలంగాణ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి జీవీవీ సత్యనారాయణ అన్నారు. మండల కేంద్రంలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయులు కళావతి, శ్రీదేవి, శివనమ్మ,రమాదేవి, శిరీష, ప్రమీల, రమేష్, సురేష్, శ్రీకాంత్ ఉన్నారు.

జిట్రేగి కలప స్వాధీనం

ఏటూరునాగారం: పలిమెల మండలం నుంచి వరంగల్‌కు కారులో తరలిస్తున్న జిట్రేగి సైజులు స్వాధీనం చేసుకున్నామని అటవీశాఖ సెక్షన్ ఆఫీసర్ (ఎస్‌ఎఫ్ఓ) రాజేష్ తెలిపారు. శుక్రవారం బూటారం సమీపంలో తనిఖీ చేయగా ఓ కారులో జిట్రేగి సైజులు లభించాయన్నారు. వాటిని స్వాధీనం చేసుకుని, కారును సీజ్ చేసి రేంజ్ కార్యాలయానికి తరలించామని పేర్కొన్నారు. కలప విలువ రూ. 10వేలు ఉంటుందన్నారు. డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.

జాగృతిని బలోపేతం చేయాలి



సభ్యత్వం అందజేస్తున్న విజయ్‌భాస్కర్

భూపాలపల్లి అర్బన్: తెలంగాణ జాగృతి స్టూడెంట్ ఫెడరేషన్‌ను జిల్లాలో బలోపేతం చేయాలని జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాస్యం విజయ్‌భాస్కర్ కోరారు. జిల్లా కేంద్రంలోని భారత్ ఫంక్షన్ హాల్‌లో శనివారం జరిగిన సభ్యత్వ నమోదు ప్రారంభ కార్యక్రమానికి విజయ్‌భాస్కర్ హాజరయ్యారు. జిల్లా అధ్యక్షుడు మాడ హరీష్‌రెడ్డికి తొలి సభ్యత్వం అందజేశారు. అంతకు ముందు జయశంకర్ విగ్రహం నుంచి ఫంక్షన్‌హాల్ వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు దాసరి శ్రీనివాస్, రాము, గణేష్, సాయికుమార్, హరీష్, అభిలాష్ రెడ్డి, రాజ్‌కుమార్, రాజేందర్, ప్రకాష్, రాజేందర్, శరత్, వంశీ పాల్గొన్నారు.



స్పెషల్ కంప్యూటర్ కోర్సులు

■ **PGDCA, MDTP, హార్డ్‌వేర్, ఇంటర్నెట్ మొ॥** 12, 6 నెలల కోర్సులు 60, 30 రో॥ నేర్పబడును. శిక్షణ తర్వాత Govt(R) సర్టిఫికెట్ ఇవ్వబడును. యువభారత్ కంప్యూటర్స్, వీణాబజార్, చౌరస్తా, HNK. 9346465292. [W-596549]

ITI SEATS

■ **శ్రీసాయితేజ ITI,** జనగామలో ఎలక్ట్రిషియన్ & డ్రాఫ్ట్‌మెన్ సివిల్ ట్రేడ్‌లలో సీట్లు కలవు. అడ్మిషన్లకు చివరి తేది: 28-8-17. ఇదే చివరి అవకాశం. వెంటనే ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో సంప్రదించండి. [W-847390]

■ **శ్రీసాయి ఆదిత్య ITI,** జఫర్‌గడ్ రోడ్, స్టే॥ఘన్‌పూర్‌లో ఎలక్ట్రిషియన్ ట్రేడ్‌లో సీట్లు కలవు. అడ్మిషన్లకు చివరి తేది: 28-8-17. వెంటనే ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో సంప్రదించండి. ఇదే చివరి అవకాశం. [W-847391]

■ **Ekashila ITI, Jangaon.** Established in 1981. ISO Certified Institutionలో ఎలక్ట్రిషియన్, ఫిట్టర్, Diesel Mechanic మరియు Electronic Mechanic ట్రేడ్‌లలో సీట్లు కలవు. అడ్మిషన్లకు చివరి తేది: 28-8-17. అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో సంప్ర: 9848470667. [W-847396]

SPOT ADMISSIONS

■ **నర్సింగ్ (ANM), MLT,** అగ్రికల్చర్, ఎలక్ట్రిషియన్, D.O.A, DMIT మరియు Male నర్సింగ్. Q: 10th, ఇంటర్, డిగ్రీ, (O/R) అడ్మిషన్స్. సంప్ర: 9849819819, 9177631014. [W-618491]

EDUCATION

■ **మదీన & నవభారత్ హిందీ పండిట్** కళాశాల, కర్నూలు. 2017-2018 బ్యాచ్ హిందీ పండిట్ మేనేజ్‌మెంట్ సీట్లు కలవు. Note: మధ్యవర్తులను నమ్మవద్దు. కరస్పాండెంట్ - 8885505185, ప్రిన్సిపల్ - 9642657140. [L-598016]

■ **Inter/Degree One Sitting Direct** 10th B.A/B.Com/M.B.A/M.Com/B.Tech /M.Tech/M.A/M.C.A/B.Sc/M.Sc/B.B.A/ B.C.A/B.Ed/P.hd. Cont: 9966028640 [HA-529]

2017-18 ADMISSIONS

■ **2017-18 Admissions** available in D.Ed, B.Ed, TPT, HPT, ITI (గ్యారంటీ పాస్) Cont: 9533406650, 7416864330. [W-596569]



FOR SALE

■ **451 చ.గ.ల భూమి, ఇల్లు, మెయిన్** ఏరియాలో నో బ్రోకర్స్/ఏజెంట్స్, నిజమైన పార్టీలు కాల్: 9030614149. [WB-21669]



TO-LET

■ **HNK,** శ్రీనివాసనగర్, హనుమాన్ టెంపుల్ ఎదురుగా (లేబర్ ఆఫీస్ వెనుకాల) 2BHK, 3rd ఫ్లోర్ రూ॥ 5500/- 24hrs నీటి వసతి. కిరాయికి ఇవ్వబడును. 9395561655, 9490157175. [W-596574]

HOUSE FOR SALE

■ వరంగల్, దయానంద కాలనీలో 120 గజాల ఇల్లు అమ్మబడును. సంప్రదించండి. సెల్: 8466077855, 9390527855. [W-596617]

■ **2 Adjacent Independent** RCC Old Houses 640 & 520 Sq.Yds. H.No. 5-8-85 with all Amenities for Sale @ Lashkar Bazar, Opp: Gopi Krishna Residency Hanmakonda, Warangal. Ph: 9121002691. [HA-189208]

FLAT FOR SALE

■ **3 BHK Flat available for** Rent. Srinivasa Colony, Behind Sumangali Function Hall, Hanamkonda. Ph: 7893279159, 7396083929. [WA-10970]

FOR SALE

■ **1500 గజాల ల్యాండు with 6 Rooms,** RCC కన్‌స్ట్రక్షన్ బిల్డింగ్ గ్రౌండ్ ఫ్లోర్‌లో గలది అమ్మబడును. RTC బస్టాండ్ దగ్గర, గ్రా&మం॥ వెంకటాపురం (ములుగు). 9390122847, 7675016477, 7095583607. [W-618498]

PLOT FOR SALE

■ **కాజీపేట** దర్గా ప్రక్కన, పక్కా రిజిస్ట్రేషన్ గల 100గ॥ ప్లాటు 4 లక్షలకే అమ్మబడును. మొత్తం ప్లాటు 213 గ॥ (నో బ్రోకర్స్) సంప్ర: 9949304956. [W-618500]

■ **HNK, 100Ft Road** (తులసి బార్ దగ్గర) Two Sides 30' Road, LRS, Clear Title, 50x45, 245 yards Square Corner ప్లాటు అమ్మబడును. సంప్ర: 9700459171. [W-596550]

■ హైదరాబాద్‌లో తక్కువ ధరలో గజం 3350/- రూ.లకే HMDAలో ప్లాట్స్ కలవు. 22 లక్షలకే 2BHKహౌస్ Nr. ఆదిబట్ల, TCS, BELL ఆఫర్ 3 రో॥ మాత్రమే. Ph: 9642151387. [HA-1592]

RENT / LEASE

■ **HNK, కొత్తూరుజెండా - కుమార్‌పల్లి రోడ్డులో** 4 అంతస్థుల New బిల్డింగ్ (Each ఫ్లోర్ 1850 Sq.ft) గలది లాంగ్‌టర్న్ లీజుకు/అద్దెకు, నర్సింగ్‌హోమ్‌లు /బ్యాంక్‌లకు/ మెడికల్ షాపులకు / స్కూల్స్‌కు / ట్యూటోరియల్స్‌కు / ప్రభుత్వ & ప్రైవేట్ ఆఫీసులకు లీజుకు/ అద్దెకివ్వబడును. సంప్ర॥ 9032473508, Email:renthnk@gmail.com [WA-2258]

కుడా లేఅవుట్ ప్లాట్లకై

■ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అభివృద్ధి చేసిన కుడా ఆమోదించిన లేఅవుట్ ప్లాట్లకై సంప్రదించండి. సెల్: 9032111600. [W-596556]

4 లైన్ల క్లాసిఫైడ్ ప్రకటన
205/-రూ॥
అదనపు లైను 55/-
రూ॥లు మాత్రమే



టైలరింగ్ శిక్షణ

■ **ఏలీము చారిటబుల్ ట్రస్ట్ తరుపున** టైలరింగ్ ట్రైనింగ్ నేర్పించబడును. ప్రతి నెల 500 రూ॥లకు నేర్పించబడును. గణేష్‌నగర్, గుండ్ల సింగారం, HNK. జి.వి.పాల్- 9959326844, 9182271092. [W-596573]

CIBIL SERVICES

■ **CIBILకి** సంబంధించిన ఎలాంటి సమస్యలైనా పరిష్కరించబడును మరియు ITR ఫైల్ చేయబడును. ఏకశిల పార్క్ ఎదురుగా, HNK. Cell: 8790207439, 9700914396. [W-596611]

CITY@PEST CONTROL

■ **చెదలు, బొద్దింకలు కొత్తగా కట్టబోయే** బిల్డింగ్‌లకు ట్రీట్‌మెంట్ చేయబడును. Reg.No.1816, 15సం॥ గ్యారంటీ. సంప్ర: City@PestControl. Cell: 9246364485, 9542487565. [W-596602]

ఆక్యుపంక్చర్ / ఆక్యుప్రెజర్ సెంటర్

■ **బేతెస్థ ఆక్యుపంక్చర్/ ఆక్యుప్రెజర్** సెంటర్: మోకాళ్ళ, మెడ, నడుము నొప్పులు & పక్షవాతం మొ॥ నయం చేయుటకు సంప్ర: మల్లికాంబ మనోవికాస కేంద్రం ఎదురు, న్యూబస్టాండ్, HNK. 9908589844. [W-596523]

HARSHA CATERING

■ **Harsha Outdoor Caters if you** ♥ good, Food, you'll ♥ us. Cont: Balasamudram Main Road, Hanamkonda. Contact: Cell: 9392667700, 9848072151. [W-596548]

MOSQUITO SCREENS

■ **దోమల నివారణకై అల్యూమినియం** Musquito డోర్ & విండోస్‌కు సరసమైన ధరలలో బిగించబడును & న్యూ అల్యూమినియం బాత్‌రూం డోర్స్ అమ్మబడును. Sri Raghavendra Marketing, ప్రొ॥ బి.కిషన్- 9849467379. [W-596557]

వాస్తు యోగి

■ **వాస్తు జగతంలో అద్భుతాలను సృష్టించిన వాస్తు** ఎనర్జీ స్కానర్ మరియు లేఖర్ యాంటినా ద్వారా వైజ్ఞానికంగా సరళ వాస్తు సలహాలను ఉచితంగా చెప్పబడును. V.B గణేష్ స్వామి, 8500967548, [W-618496]

యాత్రలు

■ **కావేరి పుష్కరాల సందర్భగా...** శ్రీరంగం, రామేశ్వరం, కన్యాకుమారి, త్రివేండ్రం, శబరిమలై, తిరుపతి. బయల్దేరు తేది: 8th సెప్టెంబర్. 9 రోజులు భోజనంతో 8500/- 9949758499, 8522881919. [W-596610]

■ **2/9 & 24/10 రామేశ్వరం,** 17/8 & 28/11 పంచద్వారకలు, 5/9 & 22/9 చారదం, 17/10 & 31/10 కాశీ, 11/9 నుండి 22/9 వరకు డైలీ కావేరీ పుష్కర యాత్ర. 22/9 శ్రీలంక, నేపాల్, కేరళ ట్రిప్స్.. సాయిచరణ్: 93983 36779. [P-872906]

GOLD FINANCE

■ **బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు** పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : సెల్: 8790783258. [A-8490]

WATER PROOFING

■ **We undertake Water Proofing Slabs/** Bathrooms/ Water Tank, Gronting Works & Materials available. SriSai Engineers Consultancy, Circuit House Rd, HNK. 9492187832, 0870-2566266. [WA-639]

OLDAGE HOME

■ **మీన్స్ వృద్ధుల సేవా సంస్థ నందు వృద్ధులకు, బెడ్** పేషెంట్స్‌కి, దీర్ఘ వ్యాధులతో ఉన్నవారికి మానసిక శారీరక వికలాంగులకు 24గం॥ వైద్య భోజనం, వసతి అతి తక్కువ వ్యయంతో సేవలు. సంప్ర: 9346029991, 8520047454, 9391039990. [H-693438]



BUSINESS SERVICES



BUSINESS OFFER

■ **కందిపప్పు ఉడికించనవసరం లేదు,** చింతపండు పులుసు పోయనవసరం లేదు. కారం, ఉప్పు, సాంబార్ మసాలా అవసరం లేదు. కూరగాయలను సాంబార్ మిక్స్ నీటిలో కలిపి 5-10ని॥ మరిగించి తాలింపు వేయవలెను. తెలంగాణ 10 జిల్లాలకు ఇన్వెస్టర్స్, డీలర్స్ కావలెను. 9700937979. [W-596614]

■ **రూ.3500/-తో ప్రొడక్ట్స్ తీసుకొని** బిజినెస్ చేస్తూ 8500/- పైన సంపాదించుకునే అవకాశం. ప్రతివారం ట్రైనింగ్ ఇవ్వబడును. సంప్ర॥ 9959974159, 9966338626. [W-596605]

■ **తక్కువ పెట్టుబడితో ట్యూబ్ లైట్ చౌక్ తయారు** చేస్తూ అధిక ఆదాయం పొందండి. రా మెటీరియల్ మేమే ఇస్తాము. తయారీ సరుకు మేమే కొంటాము. 8978517836, 040-40021822. [H-618886]

■ **నెలకు అధిక ఆదాయం. ప్లాస్టిక్** పరిశ్రమ - ప్లాస్టిక్ వస్తువులు తయారు చేయు మిషన్లు అమ్మకం. ముడిసరుకు ఇచ్చి తయారైన సరుకు కొంటాం. సంప్ర॥ రేవతి - 91339 44327 & 91339 39828. [R-171]

HEALTH CARE



ఓజస్వి ఎనర్జీ సెంటర్

■ **పెళ్లి, ఉద్యోగం, అనారోగ్యం,** ఆర్థిక సమస్యలు, వ్యాపార వృద్ధి, కట్టడాలు కూల్చకుండా అడ్వాన్స్ సైంటిఫిక్ వాస్తు సవరణ మరియు ఆరాచెకింగ్, చక్ర హీలింగ్, కలర్ థెరపి, క్రిస్టల్స్ థెరపి, మొ॥వాటిని శాస్త్ర- సాంకేతిక పద్ధతిలో సవరించబడును. సంప్ర: షాప్ నెం.15, 2nd ఫ్లోర్, M.S.రెడ్డి కాంప్లెక్స్, చౌరస్తా, హన్మకొండ. సెల్: 9652566007, 9491013663. [W-596615]

పైల్స్, ఫిస్టులా

■ **పైల్స్, ఫిస్టులా, ఫిషర్ 99.9%** సక్సెస్ for Ladies (ఆపరేషన్ లేకుండా) No Hospitalisation & No Complications. సంప్ర: డా॥ జి.హేమలత, 9491819416, 9440428208. [W-596539]



శ్రీలక్ష్మి ఆక్యుపంక్చర్ క్లినిక్

■ **మోకాళ్ల నొప్పులు, నడుం నొప్పులు,** స్త్రీల ఆరోగ్య సమస్యలు, సయాటిక, షుగర్ వ్యాధులు నయం చేయబడును. మావద్ద ఆక్యుప్రెజర్ & మాగ్నెటిక్ థెరపి నేర్పించి సర్టిఫికేట్ ఇవ్వబడును. సంప్ర॥ సీనియర్ అక్యుపంక్చరిస్ట్, HR చిదిరం శ్రీనివాస్, హనుమాన్ గుడి దగ్గర, బస్టాండ్ రోడ్, HNK. 9959028820. [W-596613]

BODY MASSAGE

■ **Body Massage & Steem Bath** (A Complete Ayurvedic). Service available at your home # Sreeja Men's Parlour. Near: Raj Hotel, HNK. 8106228055. [W-618484]

SEX SPECIALIST

■ **ఆపరేషన్ లేకుండా వరిబీజం, అర్షమొలలు,అంగస్తంభన,** శీఘ్రస్కలనం, అన్నిరకాల సెక్స్ వ్యాధులకు చికిత్స చేయబడును. అనుపమ క్లినిక్, డా॥ SK.సర్కార్,D.N.Y.S కొత్తబస్టాండ్ రోడ్, HNK. 9346366031. [WA-3273]

శ్రీ రాజరాజేశ్వర హోమియో క్లినిక్

■ **ఎంతటి అసాధ్య వ్యాధులకైనను హోమియో** చికిత్సకై సంప్ర॥ 28 సం॥ల Exp. Dr. Ch. జితేందర్, BHMS, శ్రీ రాజరాజేశ్వర హోమియో క్లినిక్, Opp: న్యూబస్టాండ్, HNK. 9849117394. [W-618387]



■ **కోహినూర్ సెక్యూరిటీ సర్వీసెస్,** హన్మకొండ, కాజీపేట, వరంగల్‌లో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ (స్త్రీ/పు), ఫీల్డ్ ఆఫీసర్స్ కావలెను. సంప్ర: 8142017304, 7097709695. [W-596542]

■ **I-IV విద్యార్థులను** 6pm- 8-30pm వరకు చదివించుటకు అనుభవజ్ఞులైన Lady Tutors కావలెను. శరత్ ట్యుటోరియల్స్, గోపాలస్వామి గుడి దగ్గర, వరంగల్. సెల్: 9949202402. [WA-3584]

■ **ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఉద్యోగ అవకాశాలు.** Q:10th to డిగ్రీ, ITI P/F, ఫీజు లేదు. పోస్టులు:110. ఈ అవకాశం మొదటి 100 మందికి మాత్రమే. WGL: 9951944771, ఖాజీపేట: 9848131520. [S-615944]

■ **Associated with CDSL** వరంగల్ జిల్లాలో GST Suvidha Centre కొరకు సంప్రదించగలరు. WGL: 9441237056, BHPL: 9908889240. [W-596608]

■ **హన్మకొండ చౌరస్తాలోని క్రోని స్పోర్ట్స్** వరల్డ్‌లో కంప్యూటర్ Billing Operator మరియు షాపులో పని చేయుటకు పర్మినెంట్ వర్కర్స్ కావలెను. సంప్ర॥ 9849210696. [W-596612]

■ **Ideaలో పని చేయుటకు** మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ (M/F) కావలెను. అ: 10th & above. సంప్ర: కిషన్‌పుర, HNK. Cell: 9010354884. [W-618497]

■ **GNM నర్సులు మరియు ఆయాలు** కావలెను. సంప్ర: గార్డియన్ హాస్పిటల్, Opp: L.B. కాలేజి, ములుగు 'X' రోడ్, వరంగల్. [WA-232]

■ **మిత్ర రెసిడెన్సీ(లాడ్జ్) లో పని చేయుటకు** రూమ్ బాయ్స్, వెయిటర్స్ కావలెను. రూం+ భోజనం & ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. సంప్ర॥ 0870-6450999, 9700094562. [W-618495]

■ **విజయవాడలోని ప్రముఖ డిజిటల్ కలర్** ల్యాబ్‌కు వరంగల్, హన్మకొండ, జనగాంలలో పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Q : డిగ్రీ, ఆకర్షణీయమైన జీతం+ ఇన్సెంటివ్స్+ అలవెన్స్. 2 వీలర్ మస్ట్, పై ప్రాంతాల వారికి ప్రాధాన్యత. ✆ 80961 85999, 83675 56999. [B-594]

■ **వికలాంగులకు మాత్రమే. రండి కోర్స్ పూర్తి చేయండి.** జాబ్‌తో వెళ్ళండి. A: 18-35, Q: 10th & Above @Grow Dr.Reddy Foundation క్లాక్ టవర్ Sec'bad. Ph: 9000714503/ 9177787042. [H-693520]

■ ప్రముఖ కంపెనీలో పని చేయుటకు టెలీ కాలర్స్ (Female No Age Limit), ఫీల్డ్ ఆఫీసర్స్ కావలెను. Part Time/ Full Time, మంచి జీతం+ఇన్సెంటివ్ కలవు. ఫోన్: 9908350039 [H-693784]

■ **పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరులో** ఉండి ఇంటిపని, వంటపని, వృద్ధులసేవ, పిల్లల పోషణ చేయుటకు స్త్రీలు, హౌస్‌కీపింగ్, (M/F) కావలెను. సంప్ర: 9032688849/040-66207272 [H-693227]

■ **Field Service Technicians for a** Reputed co. at Hyderabad. Free Accomodation Qly: ITI/Diploma/ SSC, Salary+Inc @ 9298055992. [H-691254]

WANTED TEACHERS

■ **Wanted Teachers.** English (High School) (VI-X) & Ayahs. Contact immediately. AVANTHI High School, Hunter Road, HNK. Cell: 9666025025. [WA-22889]

ఈ సెక్షన్‌లో ప్రకటనల
కొరకై సంప్రదించండి
హన్మకొండ
9505507558
9010144453
వరంగల్
9705748198

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.



పందులతో ప్రమాదం



భూపాలపల్లి అర్బన్: పట్టణంలోని ప్రదాన రహదారిపై పందులు విచ్చల విడిగా తిరుతుగుతున్నాయి. పందుల యజమానులపై నగర పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలి.

–పంపినవారు. పువ్వాడ రాంబాబువె

వాట్సప్ చేయండి

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి, సమస్య పరిష్కారానికి‘సాక్షి’ కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా నంబర్: 9533728871

పాడితో లాభాల పంట

భూపాలపల్లి రూరల్:

ప్రకృతి విపత్తులను తట్టుకోలేక రైతు చిత్తవుతున్నాడు. వాతావరణ ప్రతికూల పరిస్థితులు కూలీల కొరత, పెట్టుబడులు పెరగడం తదితర కారణాల వల్ల సాగు ప్రశ్నార్థకమవుతున్న తరుణంలో చాలామంది చిన్న, సన్నకారు రైతులు ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలు చూసుకుంటున్నారు. రైతులు ముఖ్యంగా వ్యవసాయానికి దగ్గరగా ఉండే పాడి పరిశ్రమపై మొగ్గు చూపుతున్నారు. ఉపాధి పొందుతుండడమే కాకుండా ఆర్థికంగా అభివృద్ధి చెందుతూ. పలువురికి ఉపాధి కల్పిస్తున్నామని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అదే కోవలో పంబాపూర్ గ్రామానికి చెందిన రైతు నాగిల్ల ధనుంజయ్ పాడి పరిశ్రమను స్థాపించాలనే ఆలోచనతో ముందుకు సాగుతున్నాడు..

భూపాలపల్లి మండలంలోని పంబాపూర్ గ్రామానికి చెందిన రైతు నాగిల్ల ధనంజయ్, పాడి అబివృద్ధి కోసం గ్రామంలో జెర్సీ, హెచ్ ఎఫ్ రకానికి సంబంధించిన 14 ఆవులు. 5 దూడలతో పాడి పరిశ్రమను స్థాపించ తలపెట్టాడు మరో 30 ఆవులను తీసుకు రావాడానికి ప్రణాళిక సిద్ధం చేశాడు.. దీంతో పాటు పాడి పరిశ్రమను అభివృద్ధి చేసి పంబాపూర్ గ్రామంలో ఇంటికో ఆవును కోనుగోలు చేయించి పాలు ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేసి మరో ముల్కనూర్‌గా తీర్చిదిద్దాలనే ఆలోచనతో ముందుకు సాగుతున్నాడు.



జెర్సీ ఆవుతో ధనుంజయ్



జెర్సీ ఆవులు

గ్రామానికి పేరు తీసుకురావాలని ..

హైద్రాబాద్‌లో నెలకు రూ. 30 వేల వేతనంతో నేను, ఇంకో స్నేహితుడు ఉద్యోగాలు చేస్తున్న సమయంలో ఉన్న ఊరిలో పదిమందికి ఉపయోగ పడాలనే ఆలోచన వచ్చింది. ఉద్యోగాలను వదిలి అతను యాదాద్రి జిల్లాలోని గ్రామంలో 5 ఆవులతో డైరీ ప్రారంభించి నేడు 70 ఆవులతో అభివృద్ధి చేశాడు, అందుకే అతన్ని స్ఫూర్తిగా తీసుకున్నాను. ఒక జెర్సీ ఆవు రోజుకు 20 నుంచి 25 లీటర్లు పాలు ఇస్తుంది. లీటరు పాలధర రూ. 40 పైనే ఉంటుంది. తగిన జాగ్రత్తలు తీసుకుంటే పాడి పరిశ్రమలో లాభాలే తప్ప నష్టాలు ఉండవు .అసక్తిగల రైతులు సంప్రదిస్తే తగిన సలహాలు సూచనలు ఇస్తా. .

–ధనుంజయ్, పాడి పరిశ్రమ నిర్వాహకుడు

బహుళ ప్రయోజనం..

పాడి పరిశ్రమ ద్వారా అనేక లాభాలున్నాయి. ప్రతి రైతు పాడి సంపదను పెంచుకోవాలి. దీంతో కుటుంబ అవసరాలకు పోను పాలను డైరీలకు విక్రయించవచ్చు. పశు సంవర్ధక శాఖ పాడి రైతుల సంక్షేమానికి ఎన్నో పథకాలను అందిస్తోంది.

–మైథిలి, పశు వైద్యురాలు



PUBLIC NOTICE

Under the instructions of my client M/s. Shriram City Union Finance Limited, Parkal Branch. I issue the following notice to general public. My client intends to grant loan to **Shakeera Parveen, W/o. Nazeer Pasha,** Resident of Bhupalpalli, Dist. Warangal (Jayashankar) by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if anyone have any claims, charges mortgages Sale agreements Court Attachments, court disputes etc., shall be informed to the address mentioned below in writing within 7 days from the date of this notice otherwise, later objections will not bind my client in this regard.

SCHEDULE OF THE PROPERTY

House and open place bearing Nagarapanchayath H.No. 3-166/5/A Out of Sy.No. 317/A admeasuring to an extent of 90.00 Sq.Yards or 75.25 Sq.Mtrs situated at Bhupalpally village and Mandal of Warangal District, within the registration District, Warangal and Sub-Registrar, Parkal is bounded by: **East:** Joint way lane, **West:** Joint wall in Houses of Manthena Prathap, **North:** Land of vendors (Joint lane), **South:** Nagarapanchayath Road.

Sd/- **NALLELA SURENDER,** Advocate
H.No. 7-5-169/2, Kapuwada,
Hanamkonda, Warangal,
Cell: 9849365117

2019లో బీజేపీదే అధికారం

బీజేపీ రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ వెంకట రమణ



వర్క్ షాప్‌లో మాట్లాడుతున్న మహేందర్

గణపురం: 2019లో జరిగే ఎన్నికల్లో బీజేపి గెలుపు ఖాయమని బీజేపీ రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ వెంకటరమణ అన్నారు. శనివారం మండలకేంద్రంలోని హరిత హోటల్‌లో బీజేవైయం సోషల్ మీడియా వర్క్‌షాప్ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి బీజేవైయం జిల్లా అధ్యక్షుడు నందగిరి మహేందర్ రెడ్డి అధ్యక్షత వహించారు. బీజేవైఎం జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ చిరుపోతుల శ్రీనివాస్, ఐటీ సెల్ కన్వీనర్ యాంసాని నాగరాజు, బీజేపీ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ లింగంపెల్లి ప్రదీప్‌రావు,స్వామి, నాయకులు నిషీధర్‌రెడ్డి, గణేష్, మంద మహేష్, ఫజల్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

ఫాగింగ్ చేపట్టాలి..



భూపాలపల్లి రూరల్: భూపాలపల్లి పట్టణంలో దోమల మందు పిచికారి చేయాలి. వర్షాకాలం మెదలైనప్పటి నుంచి ఇప్పటి వరకూ ఒకసారి కూడా ఫాగింగ్ చేయలేదు. అధికారులు దోమల మందు పిచికారి చేసి కాలనీ వాసులను దోమల బారినుంచి కాపాడాలి.

–చుక్కబాలరాజు, ఆర్ఎంపీ వైద్యులు, సుభాష్ కాలనీ

న్యూస్ బాక్స్

‘సెప్టెంబర్ 1ని పెన్షన్ విద్రోహ దినంగా పాటించాలి’



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

చిట్యాల: సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినంగా పాటించాలని ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యచరణ కమిటీ నాయకులు శివరాంభట్ల రమేష్, పాముకుంట్ల తిరుపతి అన్నారు. శనివారం చిట్యాల హైస్కూల్ ఆవరణలో సీపీఎస్ విదానాన్ని రద్దు చేయాలని కోరుతూ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉద్యోగుల హక్కులకు భంగం కలిగిస్తున్న సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని వారు కోరారు. జాక్టో నాయకులు క్యాతం శ్రీధర్, సదయ్య, కుమారస్వామి, ఓనపాకల కుమారస్వామి, సుధాకర్, గోపగాని రాజయ్య, కొంక అనురాధ, చిరంజీవి, వేణుమాధవ్, కార్తీక్, శ్రీనివాస్, రాజేంద్రప్రసాద్, దేవేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

‘డబుల్ బెడ్‌రూం ఇండ్ల పథకం పక్కదారి పడుతోంది’

చిట్యాల: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన డబుల్ బెడ్రూమ్ ఇళ్ల పథకం రాజకీయ జోక్యంతో పక్కదారి పడుతోందని టీడీపీ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పులి తిరుపతిరెడ్డి, దొడ్డి కిష్టయ్య అన్నారు. శనివారం మండల కేంద్రం లో వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని ఐదు గ్రామాలలో టీఆర్ఎస్ నాయకులు తమ కార్యకర్తలనే లబ్ధిదారులుగా ఎంపిక చేస్తున్నారని విమర్శించారు. గ్రామ సభల ద్వారా పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక చేయాలని కోరారు. వారి వెంట నాయకులు ఓరం సమ్మయ్య, చిలుకల రాయకోంరు, గుర్రపు తిరుపతిగౌడ్, బుర్ర శ్రీనివాస్‌గౌడ్, గుమ్మడి సత్యం, దబ్బెట రవి, బుర్ర శ్రీధర్, గంగాధరి రాజు, రామకృష్ణ ,లక్ష్మణ్ ఉన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

‘ముదిరాజ్‌లకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి’

రేగొండ: ఆర్థికంగా, సామాజికంగా వెనబడిపోయిన ముదిరాజ్‌లు అభివృద్ధి చెందాలంటే రూ.5వేల కోట్లతో ముదిరాజ్‌లకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు మారబోయిన ధనుంజయ్ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన వెంట యూత్ మండల నాయకులు బండి భద్రయ్య, పాండవుల శ్రీను, రాజయ్య, తదితరులు ఉన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

మొగుళ్లపల్లి: మండల కేంద్రంలోని టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. పిడిసిల్ల గ్రామానికి చెందిన కోడారి రమ్యకు రూ. 34 వేలు, పెద్ద కోమటిపల్లికి చెందిన దొంగల పోషాలుకు రూ.8 వేలు, పర్లపల్లి గ్రామానికి చెందిన ఎండీ జబునీసాకు రూ. 15,500లు చెక్కులను ఎంపీపీ నల్లభీం విజయలక్ష్మి ,నాయకులు ఉన్నారు.

ఇసుక ట్రాక్టర్ సీజ్

చిట్యాల: మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ వద్ద శనివారం అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు ఎస్సై స్వామి తెలిపారు. రేగొండ మండలం జగ్గయ్యపేటకు చెందిన కట్కూరి మహేందర్‌రెడ్డి తన ట్రాక్టర్‌లో ఇసుకను తరలిస్తుండగా పట్టుకొని సీజ్ చేసినట్లు ఆయన వివరించారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా నా క్లయింట్ **M/s. Shriram City Union Finance LTD, Warangal** బ్రాంచి **Warangal-I** వారు ఇచ్చిన భోగట్టా ప్రకారము యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూల్‌లో చూపిన స్థిరాస్తిని రిజిష్టర్ తనఖా చేయించుకుని శ్రీ **దోమల రాజన్‌బాబు, తండ్రి: నాగరాజు** గారికి ఋణము ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్థిపై ఎవరికైనను ఎటువంటి జప్తులు, చార్జీలు, క్లయిములు, తనఖాలు, అగ్రిమెంట్, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్న యెడల నేటి నుండి ఏడు దినములలో ఈ క్రింది చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి అభ్యంతరములు నా క్లయింటు బాధ్యుడు కారు.

వరంగల్ జిల్లా మండలం, భూపాలపల్లి గ్రామపంచాయతీ భూపాలపల్లి మండలం పరిషత్ భూపాలపల్లి వరంగల్ రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్ ఉప జిల్లా పరకాల ఏరియాకు చెందిన వార్డ్ భూపాలపల్లి వార్డ్ నెం.2లో 2-64/5, నెంబర్ ఇంటి దగ్గర విక్రయించిన భూమి కొలతలు తూర్పు: 10'3", పడమర: 10'3", ఉత్తరం: 96'0", దక్షిణం: 96'0" ఈ విధంగా కొలతలు కలిగిన భూమి మొత్తం విస్తీర్ణం 109.3 చ॥గ॥ లేక 91.143 చ॥మీ॥ ఇట్టి ఆస్తికి సంబంధించిన ప్లాను దీని వెంట జతపర్చనైనది. **అట్టి హద్దులు: తూర్పు:** పెంచల ఆగయ్య మరియు కొడిశాల కొండయ్య గార్ల భూమి, **పడమర:** పరకాల To భూపాలపల్లి PWD రోడ్, **ఉత్తరం:** ప్లిలల మర్రి మురళి గారి భూమి, **దక్షిణం:** అమ్మినవారి భూమి.

Sd/- **NALLELA SURENDER,**
Advocate
H.No. 7-5-169/2, Kapuwada,
Hanamkonda, Warangal,
Cell: 9849365117

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక మరియు సాక్షి టీవీలో ఇవ్వదలుచుకుంటే సంప్రదించండి.
9505507557

తిరుమల సమాచారం



తిరుమలలో శనివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండి క్యూ వెలుపలకు వెళ్లింది.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు – ఖాళీ లేవు
రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ– ఖాళీ లేవు
వసంతోత్సవం – ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు

పాడి-పంట

విజృంభిస్తున్న అగ్గి తెగులు



రాకేష్
మండల ఇన్‌చార్జ్ వ్యవసాయాధికారి

కొత్తగూడ(ములుగు): వింత వాతవరణ పరిస్థితుల కారణంగా ఏజెన్సీలో అగ్గి తెగులు విజృంభిస్తోంది. మధ్యాహ్నం వరకు ఉక్కబోత సాయంత్రం పలుచటి చినుకులుపడుతూ మబ్బులు ఏర్పడటంతో అగ్గి తెగులు విస్తృతంగా వ్యాపిస్తోంది. దీంతో రైతులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఒక్కో రైతు రెండు మూడుసార్లు పిచికారి చేసినా పంటలో ఎలాంటి మార్పు కనిపించకపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మందుల కోసం పెస్టిసైడ్ షాపులకు పరుగులు తీస్తున్నారు. ఈ తెగులు ఒక్క రోజులోనే వరిపొలం మొత్తం వ్యాప్తి చెందుతోంది. ఆరుగాలం శ్రమించి నారు దశ నుంచి కాపాడుకున్న రైతుకు కన్నీళ్లే మిగులుస్తోంది. ఏపుగా ఎదుగుతుందని సంతోషించే దశలో అగ్గితెగులు ఏడిపిస్తోందని పలువురు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.



తెగులు సోకి మాడిపోయిన వరిగంటను చూపిస్తున్న రైతు

అగ్గితెగులు లక్షణాలు

వరి ఆకులపై నల్ల నల్ల మచ్చలు కనిపిస్తాయి. నిర్లక్ష్యం చేస్తే విస్తరించి ఆకులు మొత్తం మాడిపోతాయి. గుంపులు గుంపులుగా వరి గంటలు కుంగిపోతాయి.

రైతులు ముందస్తు చర్యలు చేపట్టాలి

అగ్గి తెగులు రాకుండా రైతులు ముందుస్తు చర్యలు చేపట్టాలి. తెగులును తట్టుకునే విత్తనాల ఎంపిక చేసుకోవాలి. ఎంపిక చేసుకున్న విత్తనాలను విత్తన శుద్ధి చేసుకోవాలి. సన్న రకాలకు మొదటి స్ప్రేలో కార్బండిజం, మాంకొజెబ్‌లను కలిపి పిచికారీ చేసుకుంటే తెగులు రాకుండా అడ్డుకోవచ్చు. తెగులు వచ్చిన తరువాత ట్రైసైక్లోజోల్ 75 శాతం 15 రోజులకోసారి పిచికారీ చేసుకోవాలి. అలా చేస్తే ఇంతకు ముందు ఆకులపై వచ్చిన మచ్చలు పోవు కానీ కొత్త ఆకులపై మచ్చలు రావు. అగ్గి తెగులు వచ్చిన వరి పొలంలో మెడ విరుపు తెగులు కూడా వచ్చే అవకాశం ఉంది. పంట పొట్ట దశలో, ఈనిన తరువాత పాలు పోసుకునేలోపు ట్రైసైక్లోజోల్ 75 శాతాన్ని తప్పకుండా పిచికారీ చేయాల్సి ఉంటుంది. వరి పంటలో యూరియా వాడకాన్ని తగ్గించి, కాలిబాటలు తీసుకుంటే తెగుళ్లు, సుడి దోమ లాంటి వాటి నుంచి పంటను కాపాడుకోవచ్చు.

– రాకేష్, మండల ఇన్‌చార్జి వ్యవసాయాధికారి

మత్స్య సంఘం చైర్మన్ ఎన్నికపై
హెచ్‌ఆర్‌సీకి ఫిర్యాదు

గణపురం(భూపాలపల్లి): గణపురం మత్స్య సహకార సంఘం చైర్మన్ ఎన్నికపై అధికార పార్టీ నేతలు బెదిరింపులకు గురిచేస్తున్నారని డైరెక్టర్‌గా గెలుపొందిన మునిగాల కుటుంబ రమేష్ కుటుంబ సభ్యులు శనివారం హైదరాబాద్‌లో రాష్ట్ర మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 21న జరిగిన గణపురం మత్స్య సహకార సంఘం ఎన్నికల్లో 9 మంది డైరెక్టర్లకు ఐదుగురు టీడీపీ సభ్యులు, నలుగురు టీర్ఎస్‌కు చెందిన డైరెక్టర్లు గెలుపొందారని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. టీడీపీ ప్యానల్ నుంచి తాము గెలుపొందామని, టీఆర్ఎస్ పార్టీకి చెందిన చైర్మన్‌ను గెలిపించాలని స్పీకర్ అనుచరులు, పోలీసులు బెదిరింపులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. అధికార పార్టీకి చెందిన వ్యక్తిని చైర్మన్‌గా ఎన్నుకోవడానికి ఓటు వేయాలని తమపై ఒత్తిడి తెస్తున్నారని తెలిపారు. తాము వినకపోవడంతో బెదిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. స్పీకర్ అనుచరులు, పోలీసుల నుంచి రక్షణ కల్పించాలని రమేష్ కుటుంబ సభ్యులు కోరారు.

ఎన్ఎంఆర్ సిబ్బందిని క్రమబద్ధీకరించాలి

- 14 జీఓ అమలుచేయాలి
- ఆగస్టులో టోకెన్ సమ్మె
- మున్సిపల్ స్టాఫ్, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఏసురత్నం

మహబూబాబాద్: మున్సిపాలిటీల్లో, నగర పంచాయతీల్లో స్వల్ప వేతనాలతో దీర్ఘకాలంగా పనిచేస్తున్న ఎన్ఎంఆర్ సిబ్బంది సర్వీసులను క్రమబద్ధీకరించాలని రాష్ట్ర మునిసిపల్ స్టాఫ్, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ అనుబంధ) రాష్ట్ర అధ్యక్షుడు, తెలంగాణ మున్సిపల్ ఉద్యోగుల, కార్మిక సంఘం(జేఏసీ) రాష్ట్ర నాయకుడు కె.ఏసురత్నం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో శనివారం పట్టణ మున్సిపల్ ఉద్యోగుల సంఘం సమావేశం జరిగింది. సంఘం నాయకుడు సింగు రమేష్ అధ్యక్షత వహించగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. హైదరాబాద్‌లో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులకు వేతనాలు పెంచి మిగిలిన మున్సిపాలిటీ, నగర పంచాయతీల్లో పనిచేస్తున్న కార్మికులకు వేతనాలు పెంచకపోవడం దారుణమన్నారు. దీర్ఘకాలికంగా పనిచేస్తున్న వారందరికీ పర్మినెంట్ చేయాలని, జీఓ 14ను అమలు చేయాలని ఆయన డిమాండ్‌చేశారు. ఈ నెల 29, 30 తేదీల్లో టోకెన్ సమ్మె చేపడుతున్నామన్నారు. మున్సిపల్ జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 29న ప్రిన్సిపల్ సెక్రటరీతో సమస్యలపై చర్చలు జరుపుతున్నట్లు ఆయన తెలిపారు.



మాట్లాడుతున్న ఏసురత్నం

భవిష్యం



మేషం: పనుల్లో ముందడుగు. ఆస్తిలాభం. కార్యజయం. ఆస్తి వివాదాల పరిష్కారం. శుభవార్తలు. వాహనయోగం. వ్యాపారవృద్ధి. ఉద్యోగులకు ఉన్నతహోదాలు.

వృషభం: కొత్త వ్యక్తుల పరిచయం. శుభకార్యాలకు హాజరవుతారు. ఆలయ సందర్శనం. విందువినోదాలు. కుటుంబ సభ్యులతో సఖ్యత. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి.

మిథునం: పనుల్లో జాప్యం. ఆర్థిక ఇబ్బందులు. ఆకస్మిక ప్రయాణాలు. ఆస్తి వివాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిడులు.

కర్కాటకం: దూరప్రయాణాలు. కార్యక్రమాలలో ఆటంకాలు. వ్యయప్రయాసలు. బంధువిరోధాలు. అనారోగ్యం. వ్యాపారాలు నిరాశ. ఉద్యోగులకు పనిభారం.

సింహం: నూతన పరిచయాలు. సంఘంలో గౌరవం. వస్తు, వస్త్రలాభాలు. చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు మంచి గుర్తింపు.

కన్య: వ్యయప్రయాసలు. బంధుమిత్రులతో వివాదాలు. అనుకోని ప్రయాణాలు. ఇంటాబయటా చికాకులు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒడిదుడుకులు.

తుల: దూరపు బంధువుల కలయిక. యత్నకార్యసిద్ధి. చిన్ననాటి మిత్రుల నుంచి కీలక సమాచారం. భూములు, వాహనాలు కొంటారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూల మార్పులు.

వృశ్చికం: వ్యవహారాలలో ఆటంకాలు. ఆదాయానికి మించిన ఖర్చులు. బంధువులతో మాటపట్టింపులు. ఆధ్యాత్మిక చింతన. వ్యాపార, ఉద్యోగాలలో నిరుత్సాహం.

ధనుస్సు: దూరప్రాంతాల నుంచి కీలక సమాచారం. విందువినోదాలు. కార్యజయం. గత సంఘటనలు గుర్తుకు వస్తాయి. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు ఉన్నతస్థితి.

మకరం: ఇంటర్వ్యూలు రాగలవు. ఆస్తి వివాదాల పరిష్కారం. శుభవార్తలు. కుటుంబసభ్యులతో ఉత్సాహంగా గడుపుతారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ప్రోత్సాహకరంగా ఉంటుంది.

కుంభం: రాబడికి మించి ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. కుటుంబసమస్యలు. అనారోగ్యం. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో నిరాశ తప్పకపోవచ్చు.

మీనం: వ్యవహారాలలో అవరోధాలు. ధనవ్యయం. బంధువులతో తగాదాలు. ఆరోగ్యభంగం. వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి. ఉద్యోగులకు కొద్దిపాటి చికాకులు.

– సింహంభట్ల సుబ్బారావు

వాతావరణం

రానున్న 24 గంటల్లో విదర్భ, పశ్చిమ మధ్యప్రదేశ్, దక్షిణ ఉత్తరప్రదేశ్‌తోపాటు పశ్చిమ తీరప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. తెలంగాణ, ఉత్తరాంధ్ర, ఉత్తరాఖండ్, పశ్చిమ ఉత్తరప్రదేశ్, తూర్పు మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌తోపాటు ఒడిశాలో మోస్తరు వర్షం కురుస్తుంది. పశ్చిమ రాజస్తాన్, దక్షిణ తమిళనాడులో చిరుజల్లులు కురుస్తాయి.

గుంటూరు వాతావరణం
వాతావరణం
గరిష్ఠం కనిష్ఠం
గరిష్ఠం కనిష్ఠం
32.4/25.2
32.6/24.5

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	32.8	26.5
కోల్‌కతా	34.4	27.2
బెంగళూరు	28.5	20.8
ముంబై	29.2	24.2
చెన్నై	34.9	26.0

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
చిత్తూరు	35.5/26.0	విశాఖపట్నం	32.4/27.0
తిరుపతి	35.5/26.0	గుంటూరు	32.4/25.2
ఒంగోలు	34.9/25.7	కర్నూలు	32.1/24.0
నెల్లూరు	34.4/26.4	ఆదిలాబాద్	31.6/20.8
శ్రీకాకుళం	33.9/26.6	ఏలూరు	31.5/25.7
విజయనగరం	33.9/26.6	రాజమండ్రి	31.5/25.7
కాకినాడ	33.4/26.1	తాడేపల్లిగూడెం	31.5/25.7
నల్లగొండ	33.4/23.2	కరీంనగర్	31.4/25.0
కడప	33.3/23.0	మెదక్	31.2/20.6
అనంతపురం	33.2/23.6	మహబూబ్‌నగర్	30.1/22.6
విజయవాడ	32.6/25.2	నిజామాబాద్	29.9/23.4
వరంగల్	32.6/24.5	హైదరాబాద్	29.5/21.1
ఖమ్మం	32.6/20.2	రంగారెడ్డి	29.5/21.1

బుల్లితెర

www.sakshi.com

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 సత్యవాక్యం
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 కాకినాడ ఎలక్షన్
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 కాకినాడ ఎలక్షన్
ఉ.11.30 కాకినాడ ఎలక్షన్
మ.02.30 కెరీర్ ప్లస్
సా.04.30 కాకినాడ ఎలక్షన్
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 జనపథం
సా.06.30 పండగ వేళ
రా.07.30 స్టార్ స్టార్
రా.08.00 మనసులో మాట
రా.09.00 న్యూస్ 360
రా.10.30 సదరన్ స్పైస్


టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.09.30 రొమాన్స్
మ.12.00 కొండవీటి దొంగ
మ.03.00 సత్యమేవ జయతే
సా.06.00 ఏవండీ ఆవిడ వచ్చింది
రా.09.00 సందడి



మూవీస్ నౌ
ఉ.08.00 రిచ్చీ రిచ్
ఉ.10.00 డెత్ రేస్
మ.02.55 యాంట్-మ్యాన్
సా.09.00 క్యాసినో రాయల్
రా.11.55 క్లిఫ్‌హ్యాంగర్



హెచ్‌బీవో
ఉ.07.34 పాన్
ఉ.09.21 కుంగ్‌ఫు పాండా 2
మ.01.00 ద కంజ్యూరింగ్ 2
సా.05.08 సూసైడ్ స్క్వాడ్
రా.11.00 10,000 బి.సి.



స్టార్ మూవీస్
ఉ.06.01 టెర్మినేటర్ సాల్వేషన్
ఉ.10.18 పెంగ్విన్స్ ఆఫ్ మడగాస్కర్
మ.02.57 ఫెంటాస్టిక్ ఫోర్
రా.07.02 అనకొండ 3
రా.09.00 టైటానిక్



మా మూవీస్
ఉ.07.00 ఓం
ఉ.09.30 సత్యం
మ.03.00 అందాల రాక్షసి
సా.05.00 ఈగ
రా.10.30 మహేశ్



జీ సినిమా
ఉ.07.21 జర్నీ బాంబే టు గోవా
ఉ.10.35 హ్యాపీ న్యూ ఇయర్
మ.02.31 వివాహ్
సా.06.04 ధమాల్
రా.09.00 ఫిర్ హెరా ఫెరీ

విఘ్నమేల.. వినాయకా..!

జీఎస్టీ ప్రభావంతో పెరిగిన విగ్రహాల ధరలు

- పెరిగిన మండపాలు, డెకరేషన్, పూజ సామగ్రి ధరలు
- దక్షిణ పెంచిన అయ్యగార్లు, ట్రాన్స్‌పోర్టు వాహనదారులు
- ధరలను చూసి బెంబేలెత్తుతున్న గణపతి మండపాల నిర్వాహకులు

ఆది దేవుడికి సైతం ధరాఘాతం మోయక తప్పడం లేదు. వినాయక విగ్రహాల తయారీకి ఉపయోగించే ముడి సరుకులపై జీఎస్టీ పన్ను ప్రభావం పడింది. దీంతో విగ్రహాల ధరలను అమాంతం పెంచేశారు. గత ఏడాది కంటే ఈసారి పూజా సామగ్రి, డెకరేషన్, మండపాల ధరలతోపాటు వాహన చార్జీలు సైతం పెరిగాయి. ఫలితంగా వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు బెంబేలెత్తుతున్నారు.

– సాక్షి, వరంగల్ రూరల్



వినాయక విగ్రహాలకు ప్రధానంగా పీఓపీ, కొబ్బరి పీచు, వెదురుకర్రలు, ఇనుము వాడుతారు. గత ఏడాదితో పోల్చితే జీఎస్టీతో 20 నుంచి 25 శాతం వరకు విగ్రహాల ధరలు పెరిగాయి. గతంలో పీఓపీ 40 కేజీల బస్తా రూ.500 ఉంటే జీఎస్టీతో రూ.650కి పెరిగింది. దీనికి తోడు వినాయకులకు వేసే రసాయన రంగుల ధరలు సైతం పెరిగాయి. ఇది వరకు 6 ఫీట్ల గణపతి రూ.3 వేలు ఉండేది. ఇప్పుడు రూ.4 వేల వరకు ఉంది. ఇలా ధరలు పెరగడంతో మండపాల వారు ఇబ్బంది పడ్డారు. వినాయక విగ్రహాలు కొనిచ్చే దాతలు సైతం ధరలను చూసి అవాక్కయ్యారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో వినాయక విగ్రహాల తయారు చేసినవి సరిపోకపోవడంతో అమ్మకందారులు హైదారాబాద్, కరీంనగర్, ఇతర ప్రాంతాల నుంచి వరంగల్‌కు తీసుకవచ్చి విక్రయించారు. ధరలు ఎక్కువగా ఉండడంతో పెద్ద వినాయక విగ్రహాలను తీసుకోవాలనుకున్న వారు సైతం చిన్న విగ్రహాలతో సరిపెట్టుకున్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీఎస్టీ చట్టంతో అన్నింటి ధరలు పెరిగాయి. వాటిని చూసి గణపతి మండళ్ల నిర్వాహకులు ఆశ్చర్య పోతున్నారు.

పెరిగిన మండపాల ధరలు..

గత సంవత్సరం 20 ఫీట్ల పొగుడు, 20 ఫీట్ల వెడల్పు మండపానికి రూ.10 వేలు ఉంటే ఈ సంవత్సరం రూ.12 వేల నుంచి రూ.15 వేలకు పెరిగింది. మండపానికి వినియోగించే కర్రలు, తడకలకు ధరలు పెరిగాయి. అన్ని ధరలు పెరిగాయాని మండపాలు వేసే కూలీలు సైతం వారి కూలి పెంచారు.

డెకరేషన్..

సినిమా సెట్టింగులను తలపించే విధంగా మండపాలను ఏర్పాటు చేయడానికి చాలా మంది ఆసక్తి కనబరుస్తున్నారు. డెకరేషన్‌కు వినియోగించే క్లాత్‌పై ఈ ఏడాది జీఎస్టీ పడడంతో వాటి ధరలు పెరిగాయి. గణపతి మండపం దగ్గర సౌండ్ సిస్టమ్, లైటింగ్ తప్పనిసరి. వీటికి కూడా వారు ధరలు పెంచారు. పెద్ద పెద్ద ఫ్లైవుడ్ సెట్టింగ్‌లకు సైతం ధరలు పెరిగాయి.

పూజ సామగ్రి..

మండపాల్లో కొలువుదీరిన వినాయకుడు నవరాత్రుల పూజలు అందుకుంటాడు. తొమ్మిది రోజుల పాటు పువ్వులు, నూనె, కొబ్బరి కాయలు పూజలో వినియోగిస్తారు. గత సంవత్సరంతో పోల్చితే ఈ సారి వీటి ధరలు 5 నుంచి 10 శాతం పెరిగాయి. గణపతి విగ్రహాన్ని ప్రతిష్ఠించిన వారికి వీటి అవసరం తప్పనిసరి అవడంతో ధర ఎక్కువైనా కోనుగోల చేసి తీసుకువెళ్తున్నారు.

ట్రాన్స్‘పోటు..’

గణపతిని కోనుగోలు చేసిన తర్వాత మండపం వద్దకు తీసుకువెళ్లేందుకు, నిమజ్జనానికి తరలించేందుకు వాహనం అవసరం. నిత్యావసర ధరలతో పాటు అన్ని వస్తువుల ధరలు పెరగడంతో వాహనదారులు సైతం ట్రాన్స్‌పోర్టుకు ధరలు పెంచారు. అయితే కొన్ని ప్రాంతాల్లో కొంత మంది దేవుడి మీద భక్తితో ఉచితంగానే సేవలు అందించేందుకు ముందుకు వస్తున్నారు.



అయ్యగార్లకూ..

మండపాల్లో ప్రతిష్ఠించిన గణపతిని తొమ్మిది రోజుల పాటు అయ్యగార్లు పూజలు తప్పనిసరిగా చేయాల్సి ఉంటుంది. జీఎస్టీ వల్ల అన్ని ధరలు పెరిగాయని తాము సైతం దక్షిణ పెంచామని చెబుతున్నారు. గత సంవత్సరం కంటే ఎక్కువ ఇవ్వాలని అంటున్నారు.

కాగితపు వినాయకుడిని పూజిస్తున్న భక్తులు



పేపర్ గణపతికి జై...

కాజీపేట అర్బన్ : పర్యావరణ పరీరక్షణకు మేము సైతం అంటూ నగరంలోని 35వ డివిజన్‌కు చెందిన యువతరం యూత్ అసోసియేషన్ పేపర్ వినాయకుడిని స్వయంగా రూపొందిస్తున్నారు. ఏకో ఫ్రెండ్లీ గణేష్‌ను రూపొందించాలని కాగితపు గణపయ్యకు శ్రీకారం చుట్టారు. పది రోజుల వ్యవధిలో 200 కీలోల కాగితాలతో 14 ఫీట్ల ఎత్తు, 6 ఫీట్ల వెడల్పుతో శివలింగార్చన చేస్తున్న గణపతిని రూపకల్పన చేశారు. కేవలం వెదురు బొంగులు, పాత న్యూస్‌పేపర్లు, పనికిరాని కాగితాలను గుజ్జుగా చేసి వినాయకుడి ఆకారాన్ని రూపొందించారు. 2014, 2015, 2016 మూడు సంవత్సరాలు వరుసగా కాజీపేట పీస్ కమిటీచే ప్రథమ బహుమతి అందుకుంటున్నట్లు అసోసియేషన్ భాద్యులు సాధినేని రఘురాం, అల్లం వినోద్‌కుమార్, జీవన్, నరేష్, అక్షయ్, రజాక్ తెలిపారు.

వెదురు గంపలతో విఘ్నేశ్వరుడు

రామన్నపేట: నగరంలోని రామన్నపేటలోని తాపీమేస్త్రీ సంఘం కార్యాలయం సమీపంలో వెదరు చాటలు, గంపలతో రూపొందించిన గణపతి ప్రతిమ అందరినీ ఆకర్షిస్తోంది. వినూత్నంగా రూపొందించిన ఈ గణపతిని ప్రజలు పెద్ద సంఖ్యలో దర్శించుకుని పూజలు చేశారు.



వెదురు చాట, గంపలతో తయారు చేసిన గణపతి

46 ఏళ్లుగా గజాననుడి సేవలో...

కాజీపేట అర్బన్ : నగరంలోని 31వ డివిజన్‌లోని పద్మాక్షికాలనీలోని బాలాంజనేయస్వామి దేవాలయ ఆవరణలో 46 సంవత్సరాలుగా వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. హనుమాన్ భజన మండలి ఆధ్వర్యంలో సుమారు 200 మంది ఆలయ దాతల సహకారంతో ప్రతి ఏడాది వినాయకుడికి అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నట్లు భజన మండలి అధ్యక్షుడు గందె కృష్ణ, కోశాధికారి కనుకుంట్ల రవికుమార్, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు సల్లా జనార్ధన్, ఉపాధ్యక్షుడు ఆకుల దుర్గయ్య, కోశాధికారి మిరుకుల మనోహర్ తెలిపారు.



46 ఏళ్లుగా ఉత్సవాలు నిర్వహిస్తున్న హనుమాన్ భజన మండలి సభ్యులు

మట్టి గ...

జై

'ఎకో' గణపతికి అపూర్వ స్పంద...


గట్ల సురేందర్, నీరజ, ఏటూరునాగారం


ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల, చిన్నబోయినపల్లి

ఎస్.రమ్య, హంటర్...



కుంటమళ్ల ఈశ్వర్, పవన్‌కుమార్, హన్మకొండ


జి. బాలకృష్ణుడు, వెంకటాపురం, భద్రాచలం

పి.రాజేశ్, నర్సంపేట, వరంగల్ రూరల్



ఆడెపు ప్రసన్న, దేవగిరిపట్నం, ములుగు


కుసుమ రాజేశ్, పెద్దపెండ్యాల


సిరిమళ్ల సాకేత,
మడికొండ, వరంగల్ అర్బన్


దీపక్, కౌశిక్ అండ్ ఫ్రెండ్స్...


కె.వంశీకృష్ణ,
వడ్డేపల్లి, హన్మకొండ


మౌనిక, సరస్వతినగర్,
గోపాలపురం, హన్మకొండ


మౌనిక,
పాపయ్యపేట్ చమన్, వరంగల్


నిఖిల్,
కాజీపేట, వరంగల్


యు.అశోక్, తొర్రూరు,
మహబూబాబాద్


తాళ్ల రాకేశ్, అనంతారం,
మహబూబాబాద్

...రోడ్, హన్మకొండ





సూరం రాజు, దేవన్నపేట, హసన్‌పర్తి మండలం



తోట రజిత సతీశ్‌కుమార్ , రంగశాయిపేట, వరంగల్

...ణపతికే..

గణపతి నవరాత్రి ఉత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ ఏడాది ఉమ్మడి జిల్లాలోని ప్రజలు చాలా మట్టి గణపతికే జై కొట్టారు. ముఖ్యంగా తమ తమ ఇళ్లల్లో ఈసారి మట్టి బొమ్మలనే ప్రతిష్ఠించారు. ఎకో ఫ్రెండ్లీ గణేష్‌కు పూజలు చేసి పర్యావరణ పరిరక్షణకు నడుం బిగించారు.

కొండ శ్రీనివాస్, వీవర్స్ కాలనీ, జనగామ





కె.సాయికుమార్, తిరుమలగిరి, రేగొండ



వి. సాత్విక్, కమలాపురం, మంగపేట



వడ్డేపల్లి భాస్కర్‌రావు, పరిమళ కాలనీ, హన్మకొండ



పోచమ్మమైదాన్, వరంగల్



జి.అగస్త్య, విద్యానగర్ కాలనీ, హన్మకొండ



విష్ణుచందర్, గీసుకొండ, వరంగల్ రూరల్



జనగామ : మట్టి గణపతితో చిన్నారులు



పవన్‌కుమార్, కట్కూర్, బచ్చన్నపేట



కొత్తపల్లి విశాల్, బచ్చన్నపేట, జనగామ



ఎం.ప్రకాశ్, కొత్తపేట, మహబూబాబాద్



పి.చంద్రశేఖర్, నాంచారి మడూరు, తొర్రూరు, మహబూబాబాద్



పున్నం తరుణ్, నర్సింహులగూడెం, నెల్లికుదురు, మహబూబాబాద్

ఔషధ గణపతి నమోస్తుతే..

గణేశుడి పూజలో విశేషమైంది పత్రిపూజ. సహజంగా దొరికే ఏక వింశతి(21) రకాల పత్రాలతో అర్చించడం ఆనవాయితీ. ఇవన్నీ మన ఆరోగ్యాన్ని పరిరక్షించే అపురూప పత్రాలు. ప్రకృతిలో ఇవి ఎంతో ముఖ్యమైనవి.

– హన్మకొండ కల్చరల్, కొత్తగూడ




మాచీ పత్రం



వాడుక భాషలో చేమంతి, శాస్త్రీయంగా ఆర్టిమీసీయా వల్గారిస్ అంటారు. ఉదర కోశ వ్యాధులకు, తలనొప్పి నివారణకు ఉపయోగిస్తారు.

అపామార్గ పత్రం



వాడుకలో ఉత్తరేణి అని, శాస్త్రీయంగా అఖిరాంథస్ ఆస్పెరా అంటారు. ఈ మొక్క వేళ్లతో దంత ధావనం చేస్తే పండ్లు మెరవడమే కాక దంత సమస్యలు ఉండవు.

దూర్వార పత్రం



వాడుకభాషలో గరిక పత్రం, శాస్త్రీయంగా సైనోడాన్ డాక్టిలిన్ అని పిలుస్తారు. పశువులకు ఆహారం, క్రిమి సంహారిణిగా ఉపయోగిస్తారు.

కరవీర పత్రం



వాడుకభాషలో గన్నేరు, శాస్త్రీయంగా నీరియం ఇండికమ్ అంటారు. కుష్టు వ్యాధి నివారణలో శ్రేష్ఠమైనది. కాయలు విషపూరితమైనవిగా భావిస్తారు.

అర్క పత్రం




వాడుకభాషలో జిల్లేడు, శాస్త్రీయంగా కెలోట్రొపిస్ ప్రొసెరా అంటారు. ఈ పత్రాలను తలపై ఉంచుకుని స్నానం చేస్తే జలుబు, పడిశం తగ్గిపోతాయి.

మరువక పత్రం



శాస్త్రీయంగా ఒరిగానం మేజరానా అంటారు. దీన్ని పూలతో మాలలు అల్లేందుకు వాడుతారు. దీన్ని నుంచి తీసే నూనె కీళ్ల నొప్పుల నివారణకు ఉపయోగిస్తారు.

సింధూర పత్రం



వాడుకలో వావిలాకు అని, క్లవెవిటెక్స్ నెగొండ అంటారు. ఈ పత్రాలను తల కింద పెట్టుకుని నిద్రిస్తే.. తలనొప్పి, సైనసైటిస్ నుంచి ఉపశమనం లభిస్తుంది.

శమీ పత్రం



జమ్మి చెట్టును శాస్త్రీయంగా ప్రోసోపిస్ సినరేరియా అంటారు. ఔషధ లక్షణాల కారణంగా అజ్ఞాత వాసంలో పాండవుల ఆయుధాలు తుప్పు పట్టకుండా ఉన్నాయంటారు.

దామిడీ పత్రం



దానిమ్మను ప్యూనిక గ్రనేటమ్ అంటారు. రక్త స్రావాన్ని నియంత్రిస్తుంది. జీర్ణకోశ వ్యాధులు, నోటిపూతకు మందుగా పని చేస్తుంది.

తులసీ పత్రం



శాస్త్రీయ పరిభాషలో ఆసిమం సాంక్టమ్ అంటారు. సర్వరోగ నివారిణి, రక్త స్రావాన్ని నియంత్రిస్తుంది. అతిసార, కడుపులు నులి పురుగుల నివారణలో ప్రభావం చూపుతుంది.

బృహతీ పత్రం



వాడుకభాషలో నేలమునగాకు, శాస్త్రీయంగా సొలానం ఇండికమ్ అంటారు. క్షయ, ఉబ్బసం, దగ్గు, మల బద్ధకం నివారణలో వాడుతారు.

బిల్వ పత్రం




వాడుక భాషలో మారేడు పత్రం, శాస్త్రీయంగా ఏజిల్ మార్మలిస్ అంటారు. శివుడికి అత్యంత ప్రీతినిచ్చే ఈ పత్రాన్ని అతిసార నివారణలో ఉపయోగిస్తారు.

ఉమ్మెత్తపత్రం



శాస్త్రీయ పదం దతూరమెటల్. ప్రధానంగా ఉబ్బసం వ్యాధి నివారణలో ఉపయోగిస్తారు.

విష్ణుక్రాంత



శాస్త్రీయం కన్వాల్యులస్ ప్లూరికల్స్ అంటారు. ఈ పత్రాల కషాయంతో విద్యార్థుల్లో ధారణ, జ్ఞాపకశక్తి ఇనుమడిస్తాయి.

చూత పత్రం



వాడుక పేరు మామిడాకు. మాంజిఫెరా ఇండికా. అన్ని శుభకార్యాలకు ఉపయోగిస్తారు. గుండెల్లో మంట, అతిసార వ్యాధిని అరికడుతుంది.

దేవదారు పత్రం



సాలవృక్షంగా పిలుచుకునే దీన్ని శాస్త్రీయంగా సిడ్రస్ డియోడర అంటారు. పత్రాలతో కాచిన నూనె కళ్లకు చలువ చేసే లక్షణం ఉంటుంది.

బదరీ పత్రం



వాడుక భాషలో రేగుపత్రం, శాస్త్రీయంగా జిజిఫస్ జుజుబ అంటారు. గాయాలు, పుండ్లు మాన్పించే లక్షణం ఉంటుంది.

అశ్వత్థ పత్రం



రావి చెట్టును శాస్త్రీయంగా ఫైకస్ రెలిజియోస అంటారు. గర్భస్థ దోషాల నివారణకు, ఆస్తమా వంటి శ్వాసకోశ సంబంధ రోగాల నివారణలో ఉపయోగిస్తారు.

అర్జున పత్రం



వాడుకబాషలో మద్ది, శాస్త్రీయంగా టెర్మినేలియా అర్జున అంటారు. కఫం, పిత్తం, వాతం వంటి త్రిదోషాల నివారణలో ఉపయోగిస్తారు.



జాజి పత్రం

శాస్త్రీయభాషలో జాస్మినం గ్రాండినోరమ్. సుగంధ తైలాలకు మంచి గిరాకీ ఉంది.

గండకీ పత్రం

దేవకాంచనం.. లత డుర్వా అంటారు. చర్మ వ్యాధులకు, కడుపులో పురుగుల నివారణకు మంచి ఔషధంగా పనిచేస్తుంది.

సై అంటే సై

- రసాభాసగా కాళేశ్వరం ప్రాజెక్టు పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ
- కాంగ్రెస్, టీఆర్ఎస్ నేతల ఘర్షణ
- వ్యక్తిగత విమర్శలకు దిగిన నాయకులు
- ఇరువర్గాలను బుజ్జగించిన పోలీసులు
- పరిస్థితిని సమీక్షించిన భూపాలపల్లి ఎస్పీ భాస్కరన్

భూపాలపల్లి/కాళేశ్వరం: కాళేశ్వరం ప్రాజెక్టు పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ రసాభాసగా సాగింది. జిల్లా కేంద్రంలోని ఏఎస్ఆర్ గార్డెన్‌లో జిల్లా కలెక్టర్ ఆకునూరి మురళి అధ్యక్షతన శనివారం పర్యావరణ, కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయ సేకరణ జరిగింది. ఈ కార్యక్రమం ఉదయం 11 గంటలకు ప్రారంభం కాగా మధ్యాహ్నం మూడు గంటలకు ముగిసే వరకు ఉత్కంఠ నెలకొంది. సమావేశంలో కాంగ్రెస్, టీఆర్ఎస్ నాయకుల మధ్య తీవ్ర వాగ్వివాదం నెలకొంది. ప్రతీసారి పోలీసులు జోక్యం చేసుకొని బుజ్జగించడం, ఇరువర్గాల చుట్టూ పోలీసు అధికారులు, సిబ్బంది వలయంలా ఉండడంతో గొడవలు సద్దుమణిగాయి.

విమర్శలు.. ఘర్షణలు..

ప్రజాభిప్రాయ సేకరణ ప్రారంభం కాగానే సీఈ నల్లా వెంకటేశ్వర్లు ప్రాజెక్టు ప్రయోజనాలు, స్థితిగతులను వివరించారు. అనంతరం మంథని ఎమ్మెల్యే పుట్ట మధు తన అభిప్రాయాన్ని వెల్లడించారు. కాళేశ్వరం ప్రాజెక్టు అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని, జీవనోపాధి లభిస్తుందని, రైతులు రెండు పంటలు పండించుకోవచ్చన్నారు. కులవృత్తులకు చేయూత లభిస్తుందని తెలిపారు. తన అభిప్రాయం తెలిపిన అనంతరం సమావేశ మందిరం నుంచి హడావుడిగా వెళ్లిపోయారు. తరువాత పలువురు రైతులు, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీల నాయకులు తమ అభిప్రాయాలను చెప్పారు. అనంతరం మాజీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తన అభిప్రాయాలను తెలుపుతుండగా టీఆర్ఎస్ నాయకులు పదేపదే నినాదాలు చేస్తూ అడ్డు తగిలారు. దీంతో కాంగ్రెస్ నాయకులు ప్రతి నినాదాలు చేస్తూ ముందుకు వచ్చేందుకు



ఆందోళనకారులను అడ్డుకుంటున్న ప్రత్యేక పోలీసు బలగాలు

ప్రయత్నించారు. ఇరువర్గాలను పోలీసులు బుజ్జగించడంతో గొడవ సద్దుమణిగింది. ఉమ్మడి వరంగల్ జిల్లా టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తక్కళ్లపల్లి రవీందర్‌రావు, మహాముత్తారం జెడ్పీటీసీ సభ్యుడు మందల రాజిరెడ్డి మాజీమంత్రి శ్రీధర్ బాబుపై వ్యక్తిగత విమర్శలకు దిగారు. గత ప్రభుత్వాల తీరును విమర్శిస్తూ తెలంగాణ ఉద్యమం నాటి సంఘటనలను సైతం ప్రస్తావించారు. ప్రజాభిప్రాయ సేకరణ సమావేశంలో టీఆర్ఎస్ వర్గీయులు ఇలా మాట్లాడటమేంటని కాంగ్రెస్ నాయకులు ఆగ్రహానికి లోనవుతూ అధికారులను నిలదేసేందుకు ప్రయత్నించారు. పోలీసులు వారిని శతవిధాలా ప్రయత్నించి నచ్చజెప్పి కూర్చోబెట్టారు. శ్రీధర్‌బాబు మాట్లాడుతున్న సమయంలో రెండుసార్లు మైక్ కనెక్షన్‌ను తొలగించడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. అభిప్రాయం తెలపడానికి నిర్దేశిత సమయం కేటాయించడం సరికాదని కలెక్టర్ మురళితో అన్నారు. కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం



రైతులను తనిఖీచేసి లోపలికి పంపిస్తున్న పోలీసులు

మహదేవ్‌పూర్ మండలాధ్యక్షురాలు గీతాబాయి మాట్లాడుతున్న సమయంలో మహిళా పోలీసు సిబ్బంది అడ్డుకోవడంపై కాంగ్రెస్ నాయకులు ఆగ్రహించారు.

అధికారుల తీరుపై విమర్శలు..

ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించిన జిల్లా అధికారులపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. కొందరు టీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు వ్యక్తిగత విమర్శలకు దిగడం, గత ప్రభుత్వాల తీరును ఎండగట్టడం, కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతున్నప్పుడు అడ్డుకున్నారు. కొందరు నాయకులు ఏకంగా పరుష పదజాలం వాడారు. అయినప్పటికీ అధికారులు మౌనం పాటించడంపై విమర్శలు వచ్చాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న కాళేశ్వరం ప్రాజెక్టు ప్రజాభిప్రాయ సేకరణను ఒక చిన్న ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించారు. ఆలస్యంగా వచ్చిన భూనిర్వాసితులు, రైతులకు కూర్చీ కాదు కదా నిలబడేందుకు స్థలం కూడా లేదు.

పోలీస్ సక్సెస్..!

ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నిర్వహించడంలో పోలీసులు సఫలీకృతం అయ్యారు. పరిస్థితిని జిల్లా ఎస్పీ ఆర్ భాస్కరన్ స్వయంగా పర్యవేక్షించారు. ముగ్గురు డీఎస్పీలు, సుమారు ఎనిమిది మంది సీఐలు, 20 మంది ఎస్సైలు, 250 మంది సిబ్బంది విధులు నిర్వర్తించారు. వివిధ పార్టీల నాయకులను బుజ్జగిస్తూ గొడవలు జరగకుండా చూసుకున్నారు. డ్రోన్ కెమెరా సహాయంతో పరిస్థితిని పరిశీలించారు.



పర్యవేక్షిస్తున్న ఎస్పీ భాస్కరన్

దీంతో కొందరు భారీవర్షంలో తడుస్తూ బయట నిలబడగా, మరికొందరు ప్రారంభంలోనే వెనుదిరిగారు. తమ అభిప్రాయాన్ని వెల్లడిస్తామని చీటీలు అందించిన వారిని సీరియల్ ప్రాతిపధికన పిలవకుండా ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీల నాయకులకు ప్రాధాన్యం ఇవ్వడంపై విమర్శలు వచ్చాయి. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అమయ్‌కుమార్, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి వరంగల్ రీజినల్ కార్యాలయ ఇంజనీర్ సురేష్‌బాబు, కాళేశ్వరం, అన్నారం బ్యారేజీ ఈఈలు ఓంకార్‌సింగ్, మల్లికార్జున్ ప్రసాద్, డీఈఈలు సూర్యప్రకావ్, ప్రకాష్, ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ ట్రెనింగ్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ హైదరాబాద్ కోఆర్డినేటర్ రామకృష్ణ, ప్రాజెక్టు ఫ్యాకల్టీ రాహుల్, ఆర్డీఓ వీరబ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.

రేపు న్యాక్ బృందం రాక

- కేయూలో మూడురోజుల పాటు పర్యటన

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీ నేషనల్ అసెస్‌మెంట్ అక్రిడిటేషన్ కమిటీ (న్యాక్)కమిటీ బృందం ఈనెల 28న రానుంది. ఈనెల 30వరకు క్యాంపస్‌లోని వివిధ విభాగాలను సందర్శించి బోధన, పరిశోధన, విద్యార్థులకు కల్పిస్తున్న మౌళిక వసతులను పరిశీలించనుంది. పూర్వ విద్యార్థులతోనూ, విద్యార్థులతోనూ, రిటైర్డ్ ప్రొఫెసర్లతో, టీచింగ్, నాన్‌టీచింగ్‌తోనూ వేర్వేరుగా సమావేశం కానుంది. న్యాక్ పీర్‌టీం రానుండటంతో యూనివర్సిటీఅధికారులు సర్వం సిద్ధం చేశారు. న్యాక్ కోసం కేయూ ముస్తాబైంది. రీ అక్రిడిటేషన్‌లో మంచి గ్రేడ్‌ను సాధించాలనే లక్ష్యంతో వీసీ ప్రొఫెసర్ ఆర్ సాయన్న, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.పురుషోత్తం, ఐక్యూఏసీ డైరెక్టర్ ప్రొఫెసర్ వి.కృష్ణమాచార్య కొన్ని రోజులుగా సమావేశాలు ఏర్పాటుచేసి టీచింగ్, నాన్‌టీచింగ్ ఉద్యోగులను సన్నద్ధం చేశారు.

బృందంలో ఏడుగురు సభ్యులు..

న్యాక్ పీర్‌కమిటీ బృందం చైర్ పర్సన్‌గా మధ్యప్రదేశ్‌లోని మహాత్మాగాంధీ చిత్రకూట్ గ్రామోదయ విశ్వవిద్యాలయం వీసీ ప్రొఫెసర్ ఎన్‌సీ గౌతమ్, సభ్యులుగా మధ్యప్రదేశ్‌లోని దేవిఅహిల్యా విశ్వవిద్యాలయ ఇండోర్, హెడ్ స్కైల్ ఆఫ్ సోషల్‌సైన్స్ డాక్టర్ కాన్హాయా అహూజా, రాజాస్థాన్ యూనివర్సిటీ ప్రొఫెసర్ హెడ్‌ది డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎడ్యూకేషన్, డిపార్టుమెంట్ ఆఫ్ సైకాలజీ, డైరెక్టర్ పీజీస్కూల్ హ్యూమనిటీస్ డాక్టర్ ఏవి సింగ్ మాద్నావత్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని డాక్టర్ రామ్‌మనోహర్ లోహియా అవద్ యూనివర్సిటీ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగం డీన్ ప్రొఫెసర్ హెచ్ పి పాండే, చండీఘర్ యూనివర్సిటీలోని పంజాబ్ యూనివర్సిటీలోని బయోటెక్నాలజీ, ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ విభాగం ప్రొఫెసర్ సంజీవ్‌పూరి, న్యూఢిల్లీలోని ఆల్‌ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఫార్మకాలజీ విభాగం విభాగాధిపతి ప్రొఫెసర్ వై కె గుప్తా ఉన్నారు. ఈ టీం మెంబర్ల కోఆర్డినేటర్‌గా పశ్చిమ బెంగాల్ దుర్గాపూర్ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ టెక్నాలజీ కంప్యూటర్ సైన్స్‌అండ్ ఇంజనీరింగ్ విభాగం మాజీ డీన్ మాజీ విభాగం అధిపతి ప్రొఫెసర్ గౌతమ్ సన్యాల్ వ్యవహరిస్తున్నారు. ఈ బృందం ఈనెల 27 సాయంత్రం హన్మకొండకు చేరుకుంటారు. ఈనెల 28 ఉదయం తొలుత యూనివర్సిటీలో వీసీ ప్రొఫెసర్ వీసీ ఆర్ సాయన్న యూనివర్సిటీ గురించి ప్రొఫైల్ ఓరల్‌గా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా న్యాక్ బృందానికి వివరిస్తారు. ఆ తరువాత ఆ టీం రెండు లేదా మూడు గ్రూప్‌లుగా విడిపోయి కేయూలోని అన్ని విభాగాలను పరిశీలించనుంది.

మనిషి గౌరవాన్ని పెంపొందించే దిశగా..

రాజ్యాంగం అమలు జరగాలి

టీజేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరామ్

కేయూ క్యాంపస్: సమాజంలో ప్రతిఒక్కరికీ సమాన విలువలు దొరికే విధంగా సాధించుకునే లక్ష్యాలతో భారత రాజ్యాంగాన్ని రూపొం దించారని, మనిషికి గౌరవాన్ని పెంపొందించే దిశగానే రాజ్యాంగం అమలు జరగాల్సింటుందని టీజేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ ఎం.కోదండరామ్ అన్నారు. శనివారం స్టూడెంట్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా (ఐఎస్ఓ)ఆధ్వర్యంలో హ్యూమన్ డిగ్నిటీ అనే అంశంపై కేయూలో రౌండ్‌టేబుల్ కాన్ఫరెన్స్ నిర్వహించుకునేందుకు మొదట సంబంధిత యూనివర్సిటీ అధికారులు అనుమతినిచ్చారు. ప్రొఫెసర్ కోదండరామ్ రావడంతో ఆ అనుమతిని రద్దు చేశారు. అప్పటికే ఇస్లామిక్ స్టూడెంట్ ఆర్గనైజేషన్ బాధ్యులు కాన్ఫరెన్స్‌కు వచ్చారు. కోదండరామ్ వచ్చిన విషయం తెలుసుకొని ఆయన వెనుదిరుగుతుండగా పలువురు మీరు మాట్లాడాలన్నారు. దీంతో కేయూ ఆవరణలో ఉన్న చెట్టు కింద కోదండరామ్ మాట్లాడారు. భారత రాజ్యాంగం ఏ ఆలోచనలతో, ఏ లక్ష్యాల కోసం ఏర్పడిందనేది చర్చ జరిగినప్పుడు లక్ష్యాల ప్రకటన తీర్మాణాన్ని అప్పటి పీఎం జవహార్‌లాల్ నెహ్రూ ప్రవేశపెట్టారన్నారు. అందరు సమాన విలువలు పొందేలా అమలు పర్చుకునేలా సాధించుకోవటం మనందరి కర్తవ్యంగా భావించాలన్నారు. రాజ్యాంగం



మాట్లాడుతున్న కోదండరామ్

లో పేర్కొన్న విధంగా మనుషులపై సమాజ గౌరవం పెంపొందించేలా కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఈ రోజు కాకపోయినా మరోరోజైనా హ్యూమన్ డిగ్నిటీపై సెమినార్‌ను విద్యార్థులు పెద్దఎత్తున ఏర్పాటుచేస్తారని ఆకాంక్షిస్తున్నానన్నారు. బీసీ జేఏసీ చైర్మన్ డాక్టర్ తిరుణహరిశేషు మాట్లాడుతూ హ్యూమన్ డిగ్నిటీపై సదస్సు అనుమతి రద్దు చేయటం యూనివర్సిటీ అధికారులు వ్యవహరించిన తీరు సరికాదన్నారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ నేత నర్సింహారావు, ఎస్ఐఓ రాష్ట్ర అధ్యక్షుడు లయాఖ్ ఆహ్మద్‌ఖాన్, న్యాయవాది అంబటి శ్రీనివాస్, వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్, ఇస్లామిక్ ఆర్గనైజేషన్ స్టూడెంట్స్ యూనియన్ బాధ్యులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో రైతు మృతి

వెంకటాపురం(ఎం): మండలంలోని రామాంజాపూర్ పరిధిలో గల చెంచుకాలనీకి చెందిన గాదె వీరేందర్ (34) అనే రైతు విద్యుత్ షాక్‌తో శనివారం మృతి చెందాడు. మృతుడి కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. చెంచుకాలనీకి చెందిన వీరేందర్ శనివారం తన వ్యవసాయ పొలానికి నీరు పెట్టడానికి మోటార్ వేసే క్రమంలో విద్యుదాఘతానికి గురై అక్కడికక్కడే మృతిచెందాడని తెలిపారు. మృతుడికి భార్య రోజా, కూతురు వైష్ణవి, కుమారుడు వికాస్ ఉన్నారు.



మృతుడు వీరేందర్ (ఫైల్)

పీజీ కోర్సులో అడ్మిషన్ల ప్రక్రియ

కేయూ క్యాంపస్: కేయూ, శాతవాహన యూనివర్సిటీల పరిధిలో వివిధ పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు స్పెషల్ కేటగిరీల విద్యార్థులకు శనివారం క్యాంపస్‌లోని అడ్మిషన్ల డైరెక్టరేట్‌లో అడ్మిషన్ల ప్రక్రిను నిర్వహించారు. 150 మందికిపైగా స్పెషల్ కేటగిరీల పీహెచ్‌సీ, స్పోర్ట్స్, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ కేటగిరీలో విద్యార్థులు హాజరుకాగా అందులో అర్హులైన 64మందికి అడ్మిషన్లు కల్పించారు. ఈ ప్రక్రియలో కేయూ అడ్మిషన్ల డైరెక్టర్ ప్రొపెసర్ వి.రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి కేయూ పీజీ తరగతులు ప్రారంభం

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీ, శాతవాహన యూనివర్సిటీల పరిధిలో పీజీ కోర్సుల ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలు సీట్లు కేటాయింపు జరిగిన విషయం విధితమే. ఫీజు చెల్లించి అడ్మిషన్లు పొందే గడువు శనివారం సాయంత్రం ముగిసింది. కాకతీయ యూనివర్సిటీల్లో 32 పీజీ కోర్సుల్లో ప్రవేశాలు పొందిన ఆయా విద్యార్థులకు ఈనెల 28నుంచి తరగతులు ప్రారంభమవుతాయని కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.పురుషోత్తమ్ తెలిపారు. తాము ప్రథమ సంవత్సరంలో అడ్మిషన్లు పొందిన విభాగాల కళాశాలల్లో తరగతులకు హాజరుకావాలని విద్యార్థులను కోరారు. కాగా, కేయూ పీజీకోర్సుల్లో మిగిలిపోయిన సీట్లకు కేయూ అడ్మిషన్ల డైరెక్టర్ ప్రొఫెసర్ రవీందర్, జాయింట్ డైరెక్టర్ డాక్టర్ వె.వెంకయ్య రెండోదశ వెబ్ ఆప్షన్లకు త్వరలో తేదీలను త్వరలో వెల్లడించనున్నారు.



వెండి తెర



భూపాలపల్లి:

ఊర్వశి థియేటర్ – జయ జనకీ నాయక
ఆనంద్ థియేటర్ – నేనే రాజు నేనే మంత్రి

గణపురం:

శ్రీనివాస – జయ జానకీ నాయక

చెల్పూరు:

అన్నపూర్ణ – జయ జానకీ నాయక

'విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి'

రేగొండ: సెప్టెంబర్ 17న జరిగే తెలంగాణ విమోచన దినోత్సవాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బీజేపీ మండల అధ్యక్షుడు సుంకరి మనోహర్ కోరారు. శనివారం మండల కేంద్రంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. ఆయన వెంట మండల కేంద్రం గ్రామ కమిటీ అధ్యక్షుడు తూముల శేఖర్, కూరాకుల మల్లయ్య, తూరపాటి మల్లేష్ తదితరులు ఉన్నారు.

'రాష్ట్ర శాఖ సూచించిన అభ్యర్థులకే మద్దతు'

మొగుళ్లపల్లి: భూపాలపల్లి జయశంకర్ జిల్లాలో పీఆర్‌టీయూ టీఎస్‌లో ఆదివారం జరగే ఎన్నికలకు పీఆర్‌టీయు టీఎస్ రాష్ట్ర శాఖ సూచించిన అభ్యర్థులకే మద్దతు తెలపనున్నట్లు పీఆర్‌టీయూ మెగుళ్లపల్లి మండల శాఖ అధ్యక్షుడు పోడేటి ఎల్లయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలో పీఆర్‌టీయూ మండల కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మంచాల రమేష్, రాష్ట్ర బాధ్యులు మోహన్‌రావు, శ్రీధర్, సుదర్శన్, సదానందం, మండల అసోసియేట్ అధ్యక్షుడు సామంతుల సదానందం, మహిళా అధ్యక్షురాలు శ్రీవాణి, కుమారస్వామి సీనియర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

29న హుండీ లెక్కింపు

రేగొండ: మండలంలోని కొడవటంచ గ్రామంలోని శ్రీ లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో హుండీ లెక్కింపు కార్యక్రమం ఈ నెల 29న నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ సులోచన, ఆలయ కమిటీ చైర్మన్ కొల్గూరి రాజేశ్వర్‌రావు తెలిపారు. శనివారం వారు స్థానిక విలేకరులతో మాట్లాడారు. హుండీ లెక్కింపుకు ఆలయ కమిటీ డైరక్టర్లు, పూజారులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

ఆర్థిక సాయం

మొగుళ్లపల్లి: మండలంలోని మొట్లపల్లి గ్రామానికి చెందిన వడ్డెపల్లి లచ్చమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా ఆమె కుటుంబాన్ని ఎంపీపీ నల్లబీం విజయలక్ష్మి పరామర్శించి రూ 2 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట నాయకులు టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బల్గూరి తిరుపతిరావు, వైస్ ఎంపీపీ రాజిరెడ్డి, నాయకులు దండ వెంకటేశ్వర్‌రెడ్డి, రఘుపతిరెడ్డి, రవి ఉన్నారు.

సెప్టిక్ ట్యాంకులపై మూతలు కరువు



భూపాలపల్లి రూరల్: భూపాలపల్లి పట్టణంలోని సుబాష్ కాలనీలోని గోదావరి వాటర్ దగ్గర ఉన్న సెప్టిక్ ట్యాంకులపై కప్పులు వేయాలి. కప్పులు లేకపోవడంతో సెప్టిక్‌ట్యాంకు నుంచి వచ్చే దుర్వాసనకు ప్రజలు, బాటసారులు ఇబ్బందులు పడుతున్నారు. గోదావరి నీటి కోసం వచ్చేవారు వాసనను భరించలేక పోతున్నారు. అది ప్రమాదకరంగా ఉండడంతో చిన్న పిల్లలు కూడా ఎడిపోయే అవకాశాలున్నాయి.


కొలువుదీరిన గణనాథులు



చిట్యాల: పూజలు చేస్తున్న భక్తులు



గణపురంలో కొలువుదీరిన గణపతి



మొగుళ్లపల్లిలో..

గణపురం/రేగొండ/మొగుళ్లపల్లి/టేకుమట్ల/చిట్యాల:

గణపతి నవరాత్రుల ప్రారంభోత్సవ సందర్భంగా ఆయా మండలాల్లోని అన్ని గ్రామాల్లో వాడ వాడలా గణనాధుడు కొలువయ్యాడు. వీధులన్నీ ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. వివిధ ఆకృతులలో కొలువుదీరిన గణపయ్య విగ్రహాలు చూపరులను మంత్రముగ్ధుల్ని చేస్తున్నాయి. కాగా నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేందుకు పోలీసుల ఆధ్వర్యంలో ప్రత్యేక బందోబస్తును ఏర్పాటు చేశారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గణపతి ఉత్సవ కమిటీలకు పోలీసులు కౌన్సిలింగ్ నిర్వహించారు.

కోల్‌బెల్ట్‌లో 'వినాయక చవితి'

కోల్‌బెల్ట్: వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని భూపాలపల్లి కోల్‌బెల్ట్ ప్రాంతంలో శుక్రవారం భక్తులు వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. విఘ్నాలు తొలగాలని కోరుతూ ప్రతి ఇంటిలో వినాయక విగ్రహాన్ని ప్రతిష్ఠించి అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. కోల్‌బెల్ట్ ప్రాంతంలోని పలు కార్మిక వాడలలో గల వినాయక మండలి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున వినాయక విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని చేపట్టారు. కాలనీలలో పందిళ్లు వేసి పచ్చని తోరణాలు కట్టి సుందరంగా అలంకరించారు. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ కోసం ఏర్పాటు చేసిన మట్టి విగ్రహాలను జీఎం కార్యాలయంలో కార్మికుల కుటుంబాలకు పంపిణీ చేశారు. ఏరియా జీఎం పి కొండయ్య, సేవా అధ్యక్షురాలు క్రిష్ణవేణి, పర్సనల్ మేనేజర్ డాక్టర్ రాజేంద్రకుమార్ మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు.



కార్మిక కాలనీలో పూజలు చేస్తున్న భక్తులు

పంచాయతీగా ఏర్పాటు చేయాలి

టేకుమట్ల: మండలంలోని దుబ్యాల గ్రామ పంచాయతీ శివారు మందలోరిపల్లిని నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు మొగుళ్లపల్లి ఎంపీడీవో అశోక్‌కుమార్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మందలోరిపల్లిలో 650 మంది జనాభా ఉన్నారని, ప్రభుత్వం ఏర్పాటు చేసే పంచాయతీలలో మందలోరిపల్లిని చేర్చాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తిరుమల, బండి రాయమల్లు, లావణ్య, ఖాదర్, రజాక్ పాల్గొన్నారు.

కేటికే 6వ గనిలో స్వచ్ఛ పక్వాడ



పరిసరాలను శుభ్రం చేస్తున్న అధికారులు

కోల్‌బెల్ట్: సింగరేణి ఆధ్వర్యంలో చేపడుతున్న స్వచ్ఛ పక్వాడ కార్యక్రమంలో భాగంగా భూపాలపల్లి ఏరియాలోని కేటికే 6వ గనిలో శుక్రవారం పారిశుధ్య కార్యక్రమం చేపట్టారు. సింగరేణిలో ఈనెల 16 నుంచి 31 వరకు స్వచ్ఛ పక్వాడ కార్యక్రమం నిర్వహిస్తుండగా కేటికే 6వ గని ఆవరణలో అధికారులు, కార్మికులు పరిసరాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో గని మేనేజర్ జయరాజు, సంక్షేమాధికారి శ్రావన్‌కుమార్ పాల్గొన్నారు.

భగతసింగ్ జయంతిని జయప్రదం చేయాలి



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

భూపాలపల్లి అర్బన్: సెప్టెంబర్1వ తేది నుంచి 16వ తేది వరకు జరగనున్న భగత్‌సింగ్ జయంతి వేడుకలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు నాగుల అరవింద్ కోరారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి వాల్‌పోస్టర్ అవిష్కరించారు. నాయకులు అశోక్, రాజేందర్, కిరణ్, ప్రశాంత్, దేవేందర్, ప్రవీణ్, సాయికిరణ్ పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

కత్తి సుమలత, గ్రామ సర్పంచ్, ద్వారకపేట
అంశం: గ్రామాభివృద్ధి



టేకుమట్ల:

ప్రశ్న: ద్వారకపేట గ్రామం స్వచ్ఛ మిషన్‌లో ఎంపికవడానికి కారణం ఏంటి?

జవాబు: వెనకబడిన గ్రామం కావడంతో దాన్ని అభివృద్ధి పర్చాలనే లక్ష్యంతో స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి ప్రత్యేక శ్రద్ధతో స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా గ్రామాన్ని ఎంపిక చేసారు. ఆరుబయట మల విసర్జన లేని గ్రామంగా ద్వారకాపేటను మార్చడమే మా లక్ష్యం.

ప్రశ్న: ఇప్పటి వరకు ఎంత శాతం ఇంకుడు గుంతలు, మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేసారు?

జవాబు: గ్రామంలో ఇప్పటి వరకు 90శాతం ఇంకుడు గుంతలు, మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేసాం. త్వరలోనే నూరుశాతం పనులను పూర్తి చేస్తాం.

ప్రశ్న: సీసీ రోడ్ల నిర్మాణం గ్రామంలో పూర్తి స్థాయిలో జరిగిందా?

జవాబు: ఇప్పటి వరకు పూర్తి స్థాయిలో సీసీ రోడ్ల నిర్మాణం జరిగింది.

ప్రశ్న: ఇప్పటి వరకు గ్రామ అభివృద్ధికి తీసుకున్న చర్యలేమిటి.?

జవాబు: గత ప్రభుత్వాల హయాంలో జరగని పనులు స్పీకర్ చొరవతో జరిగాయి. గ్రామానికి తారు రోడ్డు, సీసీ రోడ్లు, వాటర్ ప్లాంట్ నిర్మించాం. నూతన పంచాయతీ భవనం నిర్మాణంలో ఉంది. మిషన్ భగీరథలో ఇంటింటికీ నల్లా కోసం వాటర్‌ట్యాంకుల నిర్మాణం, గ్రామానికి 30 డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణాన్ని త్వరలో ప్రారంభిస్తాం.

సాక్షి
ఆదివారం |
ఆగస్టు | 27 | 2017

Portal Updates:
www.sakshieducation.com
→ IBPS PO & RRBs Officers Material and Online Practice Tests
→ IB ACIO Success tips, Material, Solved Papers & Online Tests
→ UPSC: CDS Exam (II) 2016 Final Result Released

విద్య
శ్రద్ధావాన్ లభతే జ్ఞానం

Sakshi Vidya Online Edition www.sakshieducation.com/Vidya.aspx
Send your Feedback to..sakshieducation@gmail.com

'ప్లానింగ్ అండ్ ద పూర్' గ్రంథ రచయిత?



బి. శ్రీనివాస్ పట్నాయక్
సబ్జెక్టు నిపుణులు
Sky wizards IAS academy.

మాదిరి ప్రశ్నలు

1. చాలా సందర్భాల్లో ద్రవ్యోల్బణం వల్ల ఎక్కువ ప్రయోజనం పొందేవారెవరు?
1) పెన్షనర్లు 2) ఉద్యోగులు
3) వినియోగదార్లు
4) రుణగ్రస్తులు

2. నాబార్డ్ నేరుగా ఎవరికి అప్పు ఇస్తుంది?
1) చిన్న రైతులకు
2) గ్రామ చేతిపనివారికి
3) చిరు వ్యాపారులకు
4) పైవేవీకావు

3. మనదేశంలో నగరీకరణ పెరగడానికి కారణం?
1) నగరంలో పరిశ్రమలు, వ్యాపారం పెరగడం
2) గ్రామీణ ప్రాంతాల్లో అధిక జనాభా ఒత్తిడి
3) వ్యవసాయ రంగంలో అల్ప ఉత్పాదకత
4) పైవన్నీ

4. భారత్‌లో 'లక్ష్యం ప్రజాపంపిణీ విధానం (TPDS)'ను ఏ సంవత్సరం నుంచి అమలు చేశారు?
1) 1991 2) 1995
3) 1997 4) 2001

5. 20-పాయింట్ పథకాన్ని ఇందిరాగాంధీ ఏ సంవత్సరంలో ప్రకటించారు?
1) 1973 2) 1975
3) 1977 4) 1976

6. భారత ఆర్థిక వ్యవస్థ వెనుకబడి ఉండటానికి కింది వాటిలో ముఖ్య కారణం ఏది?
1) అధిక జనసాంద్రత
2) మూలధన కొరత
3) వినియోగం కాని మానవ వనరులు, సహజ వనరుల సహజీవనం
4) స్వల్ప తలసరి ఆదాయం

7. 'బాంబే ప్రణాళిక'కు సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?
1) ఇది జాతీయ ఆదాయానికి మూడురెట్లు
2) తలసరి ఆదాయాన్ని రెండు రెట్లు పెంచడం లక్ష్యం
3) 15 ఏళ్లకు ఏర్పాటు చేసిన ప్రణాళిక
4) పైవన్నీ

8. 'దీర్ఘదర్శి ప్రణాళిక'కు సంబంధించి కింది వాటిలో సరైనవి ఏవి?
ఎ) ద్రవ్యోల్బణ రహిత ఆర్థిక సుస్థిరత
బి) సత్వర ఆర్థిక వృద్ధి
సి) సాంఘిక న్యాయం లక్ష్యం
డి) 15 నుంచి 20 ఏళ్ల పరిధి కలిగి ఉండటం
1) ఎ, బి, సి 2) ఎ, సి, డి
3) బి, సి, డి 4) ఎ, బి, సి, డి

9. వాక్యం (ఎ): రెండో పంచవర్ష ప్రణాళికను భారీ పెట్టుబడుల వ్యూహం ఆధారంగా రూపొందించారు
వాక్యం (బి): పబ్లిక్ రంగం అభివృద్ధి చెందితేనే ప్రైవేట్ రంగ పెట్టుబడులకు అనుకూల వాతావరణం ఏర్పడుతుంది
1) (ఎ), (బి) వాక్యాలు సరైనవి, (ఎ)కు (బి) సరైన వివరణ
2) (ఎ), (బి) వాక్యాలు సరైనవి, (ఎ)కు (బి) సరైన వివరణ కాదు
3) (ఎ) సరైంది, (బి) సరైంది కాదు
4) (బి) సరైంది, (ఎ) సరైంది కాదు

10. భారతదేశంలో వ్యవసాయ ధరల కమిషన్‌ను ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?
1) 1960 2) 1965
3) 1970 4) 1968

11. ఆర్థిక వ్యవస్థలోని వ్యవసాయ రంగం నుంచి ఇతర రంగాలకు పనివారిని మార్పు చేయడానికి సూచించేది?
1) వెనుకబాటు తనం
2) సాంకేతిక పురోగతి
3) ఆర్థిక వృద్ధి 4) ఎక్కువ వేతనాలు

12. పెట్టుబడుల ఉపసంహారణల కమిటీ అధ్యక్షుడు ఎవరు?
1) అరుణ్ జైన్
2) రంగరాజన్ 3) అమర్త్య సేన్
4) ఎల్.కె. ఝా

13. హరిత విప్లవ ప్రయోజనాలు.. ఏ సౌకర్యాలున్న ప్రాంతాలకు పరిమితమైనవి?
1) అధిక దిగుబడి రకాల వంగడాలు ఉన్న సౌకర్యాలు
2) నీటి పారుదల సౌకర్యాలు
3) రసాయన ఎరువుల లభ్యత సౌకర్యాలు
4) పంటల మార్పిడి సౌకర్యాలు

14. ప్రపంచీకరణ అంటే వివిధ దేశాల మధ్య స్వేచ్ఛగా ప్రవహించేది..?
1) వస్తువులు 2) పెట్టుబడులు
3) సాంకేతిక పరిజ్ఞానం
4) పైవన్నీ

15. సమష్టి డిమాండ్ పెరుగుదల కారణంగా ఉత్పన్నమయ్యేది?
1) మందకొడి ద్రవ్యోల్బణం
2) డిమాండ్ ప్రేరిత ద్రవ్యోల్బణం
3) వ్యయ ప్రేరిత ద్రోవ్యోల్బణం
4) సప్లయ్ ప్రేరిత ద్రవ్యోల్బణం

16. ఆర్థిక ప్రణాళికలను అమలు చేయడంలో ఏ దేశాన్ని మార్గదర్శకంగా తీసుకున్నారు?
1) రష్యా 2) జపాన్
3) అమెరికా 4) నార్వే

17. మోక్షగుండం విశ్వేశ్వరయ్య "Planned Economy of India"ను ఏ సంవత్సరంలో రాశారు?
1) 1933 2) 1934
3) 1935 4) 1936

18. భారతదేశ ప్రజల ఆర్థిక సంక్షేమానికి సంబంధించి కింది వాటిలో సరికానిది?
1) ట్రికల్ – డౌన్ బెనిఫిట్
2) వినియోగ వస్తువుల అధిక దిగుమతులు
3) నిలకడతో కూడిన వృద్ధి
4) అసమానతలతో తగ్గింపు

19. రైత్వారీ పద్ధతికి సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?
1) దీన్ని లార్డ్ హేస్టింగ్స్ గవర్నర్ జనరల్‌గా ఉన్నప్పుడు ప్రవేశపెట్టారు
2) 1820లో ప్రవేశపెట్టారు. ఇది 52% ఆచరణలో ఉంది
3) దీన్ని థామస్ మన్రో, రీడ్ పర్యవేక్షించారు
4) పైవన్నీ సరైనవే





20. ప్రచ్ఛన్న నిరుద్యోగం అంటే?
1) అన్ని కాలాల్లో ఉద్యోగ లభ్యత
2) విశ్రాంత ఉద్యోగులు
3) పూర్తికాలం ఉద్యోగం లేని వ్యక్తులు
4) తక్కువ మంది కావాల్సిన పనిలో ఎక్కువ మంది పనిచేయడం

21. ఏ విధానంలో గ్రామ భూమి సంయుక్త స్వామ్యం పరిధిలో ఉంటుంది?
1) జమీందారీ విధానం
2) మహల్వారీ విధానం
3) రైత్వారీ విధానం 4) పైవేవీ కావు

22. భారతదేశ వ్యవసాయానికి సంబంధించి కింది వాటిలో సరికానిది?
1) హరిత విప్లవం అంటే వ్యవసాయ ఉత్పత్తుల త్వరిత పెరుగుదల
2) భారత వ్యవసాయం రుతుపవనాల జూదం
3) భారతదేశంలో వ్యవసాయం ద్వితీయ పరిశ్రమ
4) కమతాల సమీకరణ వ్యవసాయం పెరగడానికి ఉపయోగపడుతుంది

23. కింది వాటిలో పేదరికానికి కారణమైన ఆర్థికేతర అంశం ఏది?
1) వ్యవసాయంలో అల్ప ఉత్పాదకత
2) ఆదాయ అసమానతలు
3) అధిక జనాభా పెరుగుదల
4) అధిక నిరక్షరాస్యత

24. 'ప్లానింగ్ అండ్ ద పూర్' అనే గ్రంథాన్ని రాసిందెవరు?
1) బి.ఎస్. మిన్‌హాస్
2) వై.కె. అలఘ్ 3) జగదీష్ భగదత్
4) అమర్త్యసేన్

25. 'కిసాన్ క్రెడిట్ కార్డ్' పథకాన్ని సూత్రీకరించింది?
1) ఆర్.బి.ఐ. 2) జి.ఐ.సి.
3) ఐ.సి.ఐ.సి.ఐ. 4) నాబార్డ్

26. దేశంలో వేగవంతమైన పారిశ్రామీకరణకు ప్రారంభించిన కొత్త విధానం?
1) ప్రైవేట్ పారిశ్రామికవేత్తలకు వివిధ రకాల రాయితీలను కల్పించడం
2) ప్రత్యేక ఆర్థిక మండళ్లను ఏర్పాటు చేయడం
3) అనేక దేశాలతో వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకోవడం
4) పారిశ్రామిక విధానాల్లో సరికొత్త మార్పులకు ప్రణాళికలు వేయడం

27. మన దేశంలో అంత్యోదయ కార్యక్రమం మొదటగా ఏ రాష్ట్రంలో ప్రారంభించారు?
1) తమిళనాడు 2) ఆంధ్రప్రదేశ్
3) ఒడిశా 4) రాజస్థాన్

28. కింది వాటిలో పరోక్ష పన్నుకు ఉదాహరణ?
1) ఎక్సైజ్ పన్ను
2) ఎస్టేట్ పన్ను 3) ఆదాయ పన్ను
4) సంపద పన్ను

29. కింది వాటిలో దేశంలో పేదరికం ఏర్పడటానికి కారణం?
1) తక్కువ ఉత్పాదకత
2) ఉద్యోగిత లేని ఆర్థిక అభివృద్ధి
3) తక్కువ స్థాయి ఆర్థిక అభివృద్ధి
4) పైవన్నీ

30. సాధారణంగా బ్యాంకు రేటులో పెరుగుదల దేన్ని సూచిస్తుంది?
1) మార్కెట్ వడ్డీ రేటులో పతనం
2) సెంట్రల్ బ్యాంకు.. ఇతర వాణిజ్య బ్యాంకులకు రుణాలు ఇవ్వకపోవడం
3) సెంట్రల్ బ్యాంకు సులభ ద్రవ్యవిధానాన్ని అనుసరించడం
4) సెంట్రల్ బ్యాంకు కఠిన ద్రవ్య విధానాన్ని అనుసరించడం

31. జనాభా డివిడెండ్‌కు సంబంధించిన పూర్తి ప్రయోజనాలు పొందడానికి భారతదేశం ఏం చేయాలి?
1) నైపుణ్య వికాసాన్ని పెంపొందించాలి
2) మరిన్ని సామాజిక భద్రత పథకాలను ప్రవేశపెట్టాలి
3) శిశుమరణాల రేటును తగ్గించాలి
4) ఉన్నత విద్యను ప్రైవేటీకరించాలి

32. జతపరచండి.
జాబితా - I
i) నారిమన్ కమిటీ
ii) సరయూ కమిటీ
iii) మల్హోత్రా కమిటీ
iv) నరసింహం కమిటీ
జాబితా-II
a) లీడ్ బ్యాంక్ పథకం
b) ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు
c) బీమా రంగ సంస్కరణలు
d) బ్యాంకింగ్ సంస్కరణలు
1) i-a, ii-b, iii-c, iv-d
2) i-b, ii-c, iii-d, iv-a
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-d, ii-a, iii-b, iv-c

33. జతపరచండి.

బ్యాంకు	స్థాపించిన సంవత్సరం
i) ఐ.సి.ఐ.సి.ఐ.	a) 1955
ii) ఎల్.ఐ.సి.	b) 1956
iii) యు.టి.ఐ .	c) 1964
iv) ఎగ్జిమ్ బ్యాంక్	d) 1982

1) i-a, ii-b, iii-c, iv-d
2) i-b, ii-c, iii-d, iv-a
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-d, ii-a, iii-b, iv-c

34. జతపరచండి.
జాబితా-I
i) పుర నమూనా
ii) భారీ పరిశ్రమల వ్యూహం
iii) మానవ అభివృద్ధి సూచిక
iv) నవకల్పనల వృద్ధి రేటు
జాబితా-II
a) ఎ.పి.జె. అబ్దుల్ కలాం
b) మహలనోబిస్
c) మహబూబ్ హక్
d) షుంపీటర్
1) i-a, ii-b, iii-c, iv-d
2) i-b, ii-c, iii-d, iv-a
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-d, ii-a, iii-b, iv-c

35. సాధారణ ట్రెజరీ బిల్లుల కాలపరిమితి?
1) 91 రోజులు 2) 94 రోజులు
3) 90 రోజులు 4) 95 రోజులు

36. జతపరచండి.
జాబితా-I
i) మహవీర్ త్యాగి సంఘం
ii) భూతలింగం సంఘం
iii) కె.ఎన్. రాజ్ సంఘం
iv) సి.సి. ఛోక్స్ సంఘం
జాబితా-II
a) ప్రత్యక్ష పన్నుల పరిశీలన
b) పన్ను విధానాల ఆధునికీకరణ
c) వ్యవసాయంపై పన్ను
d) ప్రత్యక్ష పన్నులు
1) i-b, ii-c, iii-d, iv-a
2) i-a, ii-b, iii-c, iv-d
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-a, ii-b, iii-d, iv-c

37. కింది వాటిలో ఏ దక్షిణాసియా దేశం స్థూల జాతీయ సంతోషాన్ని ప్రజల సుఖశాంతులకు సూచికగా పరిగణిస్తోంది?
1) భూటాన్ 2) బంగ్లాదేశ్
3) శ్రీలంక 4) ఆఫ్ఘనిస్తాన్

38. 'వృత్తులవారీ వ్యవస్థకు, ఆర్థికాభివృద్ధికి అవినాభావ సంబంధం ఉంటుంది' అని పేర్కొన్న వారెవరు?
1) ఎ.జి.బి. ఫిషర్
2) కాలిన్ క్లార్క్ 3) మాల్థస్
4) అమర్త్యసేన్

39. MRTP (Monopolies and Restrictive Trade Practices) చట్టాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?
1) 1969 2) 1970
3) 1968 4) 1971

40. మిశ్రమ ఆర్థిక వ్యవస్థకు పునాదులు వేసిన పారిశ్రామిక తీర్మానం ఏది?
1) 1956 2) 1948
3) 1977 4) 1991

సమాధానాలు

1) 4	2) 4	3) 4	4) 3	5) 2
6) 3	7) 4	8) 4	9) 1	10) 2
11) 3	12) 2	13) 2	14) 4	15) 2
16) 1	17) 2	18) 2	19) 4	20) 4
21) 2	22) 3	23) 4	24) 1	25) 4
26) 2	27) 4	28) 1	29) 4	30) 4
31) 3	32) 1	33) 1	34) 1	35) 1
36) 2	37) 1	38) 2	39) 1	40) 2

Who is the author of "I Do What I Do"?



N. Vijayender Reddy
Subject Expert, Hyderabad.

GENERAL AWARENESS

1. Which of the following became the first video to hit 3 billion views on YouTube in August 2017?
   1) "Sorry" by Justin Bieber
   2) "Gangnam Style" by Psy
   3) "See You Again" by Wiz Khalifa
   4) "Blank Space" by Taylor Swift
   5) "Despacito" by Luis Fonsi
2. Which former RBI Governor is the author of the book "I Do What I Do"? (The book will be launched in September 2017)
   1) D. Subbarao
   2) Dr. Y.V. Reddy
   3) C. Rangarajan
   4) Raghuram Rajan
   5) Bimal Jalan
3. Which State government has formed "Maa" Committees to check mid-day meals quality in schools?
   1) Punjab 2) Haryana
   3) Uttar Pradesh 4) Bihar 5) Madhya Pradesh
4. Who was elected as the Chairman of FIFA governance committee in May 2017?
   1) Justice Manmohan Singh
   2) Justice V.K. Shali
   3) Justice Suresh Kait
   4) Justice Mukul Mudgal
   5) Justice G.P. Mittal
5. Who was appointed the chairman of National Commission for Minorities (NCM) in May 2017?
   1) Syed Ghayorul Hasan Rizvi
   2) George Kurian
   3) Sunil Singhi
   4) Vada Dasturji Khurshed
   5) None of these
6. Which Hindi actor was honored with the Master Dinanath Mangeshkar Award in April 2017?
   1) Shah Rukh Khan
   2) Salman Khan
   3) Aamir Khan
   4) Akshay Kumar
   5) Anupam Kher
7. Who won the 2017 Pulitzer Prize in fiction for the book "The Underground Railroad"?
   1) C.E. Morgan
   2) Colson Whitehead
   3) Adam Haslett 4) Kelly Link
   5) Margaret Verble



BANK
POs, Clerks
Special
Also useful for
Groups
& Other Exams

8. As per an IMF report India will overtake which of the following countries in 2022 as the world's fourth largest economy?
   1) USA 2) China 3) Japan
   4) Germany 5) U.K.
9. Yusra Mardini was appointed as UNHCR Goodwill Ambassador in April 2017. She belongs to:
   1) Turkey 2) Yemen
   3) Syria 4) Greece
   5) Lebanon
10. September 28^{th} marks the death anniversary of Louis Pasteur. It is observed as:
    1) World Tuberculosis Day
    2) World Rabies Day
    3) World Heart Day
    4) World Kidney Day
    5) World Health Day
11. The International Council on Monuments and Sites (ICOMOS) has its headquarters at:
    1) Paris 2) Vienna 3) Rome
    4) Venice 5) The Hague
12. The Executive Secretary of the United Nations Framework Convention on Climate Change (UNFCCC) visited India recently. Her name is:
    1) Christiana Figueres
    2) Patricia Espinosa
    3) Federica Mogherini
    4) Sylvie Goulard
    5) Annick Girardin
13. Pudong International Airport is located in which of the following cities?
    1) Seoul 2) Beijing
    3) Shanghai 4) Hongkong
    5) Tokyo
14. Who is the author of the book "On Balance: An Autobiography"?
    1) Justice Anna Chandy
    2) Justice Leila Seth
    3) Justice Fathima Beevi
    4) Justice Sujata Manohar
    5) None of these
15. Which of the following topped the International Institute for Management Development's (IMD) World Competitiveness list released in June 2017?
    1) Hong Kong
    2) Switzerland 3) Singapore
    4) USA 5) Netherlands
16. Where are the headquarters of the World Water Council?
    1) Zurich, Switzerland
    2) Frankfurt, Germany
    3) Marseille, France
    4) Nairobi, Kenya
    5) Sochi, Russia

KEY

1) 5	2) 4	3) 3	4) 4
5) 1	6) 3	7) 2	8) 4
9) 3	10) 2	11) 1	12) 2
13) 3	14) 2	15) 1	16) 3

పక్కా ప్రణాళికతో పది గ్రేడ్ పాయింట్లు



యార్లగడ్డ వనంరాజు
స్కూల్ అసిస్టెంట్, జీహెచ్ఎస్.

పదో తరగతిలో పది గ్రేడ్ పాయింట్లు సాధించాలంటే విద్యార్థులు ఇప్పటి నుంచే పక్కా ప్రణాళికతో ప్రిపరేషన్ సాగించాలి. మ్యాథమెటిక్స్ సబ్జెక్టుకు సంబంధించి విద్యార్థులు ముఖ్య భావనలపై దృష్టి సారించాలి. నిరంతర, సమగ్ర మూల్యాంకనం (సీసీఈ) విధానంలోని ప్రశ్నపత్రంపై అవగాహన పెంపొందించుకోవాలి.

పదో తరగతి
మ్యాథమెటిక్స్
ప్రత్యేకం

అధ్యాయాల విశ్లేషణ: పదో తరగతి గణితంలో మొత్తం 14 అధ్యాయాలున్నాయి. 1 నుంచి 7 వరకు ఉన్న అధ్యాయాలను పేపర్–1గా, 8 నుంచి 14 వరకు ఉన్న అధ్యాయాలను పేపర్–2గా పేర్కొన్నారు.

పేపర్-1:
1. వాస్తవ సంఖ్యలు; 2. సమితులు; 3. బహుపదులు; 4. రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత; 5. వర్గ సమీకరణాలు; 6. శ్రేఢులు; 7. నిరూపక రేఖాగణితం.

పేపర్-2:
8. సరూప త్రిభుజాలు; 9. వృత్తానికి స్పర్శ రేఖలు– ఛేదన రేఖలు; 10. క్షేత్రమితి; 11. త్రికోణమితి; 12. త్రికోణమితి అనువర్తనాలు; 13. సంభావ్యత; 14. సాంఖ్యకశాస్త్రం.

- వాస్తవ సంఖ్యలు, సమితులు, సంభావ్యత, సాంఖ్యక శాస్త్రం అధ్యాయాలు సాధారణ విద్యార్థికి కూడా సులువుగా అర్థమవుతాయి. శ్రేఢులు, సరూప త్రిభుజాలు, వృత్తానికి స్పర్శరేఖలు–ఛేదన రేఖలు, క్షేత్రమితి, త్రికోణమితి అధ్యాయాలు క్లిష్టమైనవి.
- రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత, నిరూపక రేఖాగణితం, క్షేత్రమితి అధ్యాయాల్లో ఎక్కువ మార్కులు సాధించడానికి ఆస్కారం ఉంటుంది.
- పబ్లిక్ పరీక్షల్లో రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత, వర్గ సమీకరణాలు, సాంఖ్యకశాస్త్రం అధ్యాయాల నుంచి మాత్రమే గ్రాఫ్ సమస్యలు ఇస్తారు. సరూప త్రిభుజాలు, వృత్తానికి స్పర్శరేఖలు–ఛేదన రేఖలు అధ్యాయాల నుంచి మాత్రమే నిర్మాణ సమస్యలు వస్తాయి. సరూప త్రిభుజాలు, వృత్తానికి స్పర్శరేఖలు–ఛేదనరేఖలు అధ్యాయాల నుంచి సిద్ధాంతాలు, సిద్ధాంత అనువర్తనాలను ఇస్తారు. సీసీఈ విధానం ప్రకారం ప్రశ్నపత్రంలో ఏ అధ్యాయం నుంచైనా, ఏ సమస్యనైనా అడగొచ్చు. అందువల్ల విద్యార్థులు తప్పనిసరిగా అన్ని అధ్యాయాలను అధ్యయనం చేయాలి.


అధ్యాయాలు-ముఖ్యమైన భావనలు


1. **వాస్తవ సంఖ్యలు:** అకరణీయ సంఖ్యల్లో ఏవి అంతమయ్యే దశాంశాలో, ఏవి అంతం కాని ఆవర్తన దశాంశాలో కనుక్కోవడం, $\sqrt{2}$, $5-\sqrt{3}$, $3\sqrt{2}$, $\sqrt{2}+\sqrt{3}$ మొదలైనవి కరణీయ సంఖ్యలు అని నిరూపించే విధానం, మూడు సంవర్గమాన న్యాయాలు – వాటి నిరూపణ, వాటిపై సమస్యలు.
2. **సమితులు:** సమితులు–రకాలు, సమితుల సమ్మేళనం, ఛేదనానికి సంబంధించిన సమస్యలు.
3. **బహుపదులు:** వర్గ బహుపదులు–రేఖాచిత్రాలు, వర్గ, ఘన బహుపదుల గుణకాలకు, శూన్యాలకు మధ్య సంబంధం. బహుపదుల భాగహార నియమ సమస్యలు.
4. **రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత:** గ్రాఫ్ పద్ధతి, ప్రతిక్షేపణ పద్ధతి, చలరాశి తొలగింపు పద్ధతుల ద్వారా రేఖీయ సమీకరణాల జత సాధన కనుక్కొనే సమస్యలు.
5. **వర్గ సమీకరణాలు:** వర్గ సమీకరణాన్ని సాధించే సమస్యలు, గ్రాఫ్ పద్ధతి, కారణాంక పద్ధతి, వర్గాన్ని పూర్తి చేయడం ద్వారా సాధించే పద్ధతి, వాటి అనువర్తన సమస్యలు.
6. **శ్రేఢులు:** nవ పదం, n పదాల మొత్తం కనుక్కొనే అంకశ్రేఢి, గుణశ్రేఢి సమస్యలు.
7. **నిరూపక రేఖాగణితం:** రెండు బిందువుల మధ్య దూరం, విభజన సూత్రం, త్రిభుజ వైశాల్యం సూత్రాలపై ఇచ్చే సమస్యలు.
8. **సరూప త్రిభుజాలు:** ప్రాథమిక అనుపాత సిద్ధాంతం, పైథాగరస్ సిద్ధాంతం, వాటి అనువర్తన సమస్యలు, రేఖాఖండాన్ని $m:n$ నిష్పత్తిలో విభజించే నిర్మాణం.
9. **వృత్తానికి స్పర్శరేఖలు–ఛేదన రేఖలు:** వృత్తానికి స్పర్శరేఖలు గీసే నిర్మాణం, అల్ప, అధిక వృత్త ఖండ వైశాల్యాన్ని కనుక్కోవడం.
10. **క్షేత్రమితి:** ఘనాకార వస్తు సముదాయ ఉపరితల వైశాల్యం, ఘన పరిమాణం సమస్యలు.
11. **త్రికోణమితి:** త్రికోణమితి నిష్పత్తులు–సమస్యలు, త్రికోణమితీయ సమీకరణాలు–సమస్యలు.
12. **త్రికోణమితి అనువర్తనాలు:** త్రికోణమితి నిష్పత్తులను ఉపయోగించి శిఖరం, స్తంభం ఎత్తు, నది వెడల్పు, దూరాలు కనుక్కోవడం
13. **సంభావ్యత:** నాణేలు, పాచికలు, పేకముక్క కార్డులకు సంబంధించిన వివిధ రకాల ఘటనల సంభావ్యత సమస్యలు.
14. **సాంఖ్యక శాస్త్రం:** వర్గీకృత దత్తాంశం సగటు, మధ్యగతం బాహుళకాన్ని కనుక్కొనే సమస్యలు, ఓజీవ్ వక్రం నుంచి మధ్యగతాన్ని కనుగొనే గ్రాఫ్ సమస్య.


ప్రిపరేషన్ ఇలా..

- గత పబ్లిక్ పరీక్ష పత్రాలను పరిశీలించి ఎక్కువ సమస్యలు వచ్చే అధ్యాయాలు, వాటిలోని ముఖ్యమైన సమస్యలు, ప్రశ్నల సరళిని, మార్కుల వెయిటేజీని గుర్తించి ప్రిపరేషన్ ప్రారంభించాలి.
- ప్రతి అధ్యాయంలోని సూత్రాలు, నిర్వచనాలను ఒక నోట్‌బుక్‌లో రాసి పెట్టుకుని తరచూ చదువుకుంటూ ఉండాలి.
- వాస్తవ సంఖ్యలు, సమితులు, సంభావ్యత, సాంఖ్యక శాస్త్రం లాంటి సులువైన అధ్యాయాల్లోని సమస్యలన్నింటిని ప్రాక్టీస్ చేయాలి. కష్టమైన అధ్యాయాల నుంచి కనీసం ముఖ్యమైన సమస్యలను సాధన చేయాలి.
- సీసీఈ విధానంలో గణితం విద్యా ప్రమాణాలైన సమస్య సాధన, కారణాలు చెప్పడం, నిరూపణ చేయడం, వ్యక్తపరచడం, అనుసంధానం, దృశ్యీకరణ, ప్రాతినిధ్యపరచడం విభాగాల కింద ప్రశ్నపత్రంలో ఇచ్చే ప్రశ్నల గురించి అవగాహన చేసుకోవాలి. ఇందుకోసం గణిత ఉపాధ్యాయుడి సహకారం తీసుకోవాలి.
- గ్రాఫ్, నిర్మాణం సమస్యలు, సిద్ధాంతాలు కచ్చితంగా వస్తాయి. వాటికి సంబంధించిన అన్ని సమస్యలను సాధన చేయాలి.
- ప్రతి అధ్యాయంలోని బిట్స్‌తోపాటు ఏపీఆర్‌జేసీ, పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షల గత ప్రశ్నపత్రాలు, మోడల్ పేపర్లను ప్రాక్టీస్ చేయాలి.

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి








ఇక్కడ రంగులలో ఉన్న బొమ్మల నీడలు రెండో వైపున ఉన్నాయి. దేని నీడ ఏదో కనుక్కుని జత కలపండి.

నాన్నా చెప్పవా?

గాలి కింది పొరల్లో ఓజోన్ ఉండటం మంచిది కాదా?

భూగోళాన్ని ఆవరించి ఉన్న వాతావరణాన్ని ట్రోపో ఆవరణం, స్ట్రాటో ఆవరణం, ఐనో ఆవరణం అనే మూడు ప్రధాన భాగాలుగా విభజించారు. వీటిలో ట్రోపో ఆవరణం నేల నుంచి 10 మైళ్ల ఎత్తు దాకా వ్యాపించి ఉంటే, స్ట్రాటో ఆవరణం దీనిపై భాగంలో ఉంది. ఈ రెండు మండలాల్లోనూ ఓజోను ఉన్నప్పటికీ ట్రోపో ఆవరణంలోని ఓజోను జీవులకు హానికలిగిస్తే, స్ట్రాటో ఆవరణంలోని



ఓజోను మాత్రం మొత్తం జీవ జాతికి ఒక పెద్ద రక్షణ కవచంలా నిలుస్తోంది. మూడు ఆక్సిజన్ పరమాణువులతో రూపొందే ప్రత్యేకమైన ఆక్సిజన్ అణువునే ఓజోన్ అంటారు. భూగోళంపై 10 మైళ్ల ఎత్తు నుంచి మొదలు పెట్టి 30 మైళ్ల ఎత్తుదాకా ఉన్న వాతావరణంలో పెద్ద మొత్తంలో ఉన్న ఓజోన్ వాయువు సూర్యుడి నుంచి వచ్చే అతినీలలోహిత కిరణాల వంటి కొన్ని ప్రమాదకరమైన కిరణాలను అడ్డుకుని, మొత్తం ప్రాణికోటికి మేలు చేస్తోంది. ఒకవేళ ఓజోన్ వాయువు ఈ పని చేయనట్లయితే భూమిపై సంచరించే జీవులలో చర్మ క్యాన్సరు, కంటికి సంబంధించిన జబ్బులు, మరికొన్ని ఇతర వ్యాధులు అపారంగా పెరుగుతాయి. వ్యాధినిరోధక శక్తి బాగా దెబ్బతింటుంది. నేలపై పెరిగే సోయాబీన్ వంటి కొన్ని పంటలు బాగా దెబ్బతినడమే గాక, సముద్రంలో మొత్తం ఆహార చక్రాలకు మూలాధారమైన ఫైటో ఫ్లాంక్టన్ అనే చిరుమొక్కల పెరుగుదల కూడా బాగా తగ్గిపోతుంది. దాని పర్యవసానం జలచరాలపై చాలా తీవ్రంగా ఉంటుంది. ఆ విధంగా వాతావరణం పై పొరలోని ఓజోన్ వాయువు మన భూగోళానికి మేలు చేస్తుంటే, కింది పొరల్లోని ఓజోన్ వాయువు మాత్రం మనుషుల ఆరోగ్యానికి, పంటలకు హాని చేసే ఓ కాలుష్య కారకంగా నిలుస్తోంది. అయితే కింది పొరల్లో ఉన్నప్పటికీ, పై పొరలో ఉన్నప్పటికీ ఓజోన్‌కి సంబంధించిన రసాయనిక ధర్మాలలో మాత్రం ఎలాంటి మార్పు ఉండదు.

గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి.

hippo
bridge
forest
finger
dragon
bicycle
cricket
booties

b	o	o	t	i	e	s	i	g
b	a	h	u	v	a	q	n	o
a	h	i	p	p	o	m	e	e
s	t	e	k	c	i	r	c	l
m	e	f	i	n	g	e	r	c
d	r	a	g	o	n	w	v	y
i	b	r	i	d	g	e	l	c
z	m	d	s	a	n	w	s	i
l	p	f	o	r	e	s	t	b



దారి చూపండి

బయట ఉన్న కాకరకాయ మధ్యలో ఉన్న ఉల్లి, టమాటా, వంకాయల దగ్గరకు వెళ్ళాలి. దారి చూపండి




చుక్కలు కలపండి.. రంగులు వేయండి



మీకు తెలుసా?

పులులు వేటాడటంకోసం సూర్యాస్తమయం కావాలని ఎదురుచూస్తాయి





దవడలకున్న అనుకూలత వల్ల పాములు తమ తలకన్నా పెద్ద జంతువులను కూడా తింటాయి.

అమెరికాలో సరస్సులో ఏటా ఈతగాళ్లకు దొరికే గోల్ఫ్‌బాల్స్ విలువ లక్షాయాభైవేల డాలర్లు



అలారం తయారు చేసిన తొలిరోజుల్లో కేవలం ఉదయం నాలుగు గంటలకు మాత్రమే మోగేది



జయశంకర్ భూపాలపల్లి
ఆదివారం । ఆగస్టు । 27 । 2017
సాక్షి

మెనూ ప్రకారం భోజనం అందించాలి

డీటీడీఓ మంకిడి ఎర్రయ్య

గోవిందరావుపేట: ప్రభుత్వ ఆశ్రమ హాస్టళ్లలో మెనూ ప్రకారం బోజనం అందించాలని జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి మంకిడి ఎర్రయ్య సూచించారు. ఆయన మండలంలోని కర్లపల్లి గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలను శని వారం మధ్యాహ్న భోజన సమయంలో ఆకస్మి కంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించడంతో పాటు ఉపాధ్యాయులు బోధిస్తున్న తీరును పరి శీలించారు. ప్రతీ ఆదివారం మాంసాహారం అందించాలని, సీజనల్ వ్యాధులు రాకుండా వైద్యపరీక్షలు నిర్వహించాలని సూచించారు. పదవ తరగతిలో 100 శాతం ఫలితాలు సాధిం చేందుకు కృషి చేయాలన్నారు. తాము కూడా ఇలాంటి హాస్టల్‌లో ఉండి చదువుకున్న వార మేనని వివరించారు. విద్యార్థులకు త్వరలో డ్యూయల్ డెస్క్ బెంచీలు అందిస్తామని తెలి పారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఈసం నర్సయ్య, డిప్యుటీ వార్డెన్ పాయం శ్యామయ్య, ఉపాధ్యాయులు దయాసాగర్, అశోక్, జగపతి, గోపిసింగ్, ఆదినారాయణ, సమ్మయ్య, సత్యనారాయణ, లక్ష్మయ్య, రాములు, వెంకటేశ్వర్లు, రాజు, సమ్మయ్య, కృష్ణమూర్తి పాల్గొన్నారు.



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎర్రయ్య

'సాక్షి' మైత్రి మహిళా ఆధ్వర్యంలో టైలరింగ్ కోర్సులో శిక్షణ

హన్మకొండ చౌరస్తా: 'సాక్షి' మైత్రి మహిళా ఆధ్వర్యంలో ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 27వ తేదీ తేదీ వరకు టైలరింగ్ కోర్సులో శిక్షణ ఇవ్వనున్నారు. శిక్షణ ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఉంటుంది. ఆసక్తి గల మహిళలు ఈ నెల 27 నుంచి 30వ తేదీ వరకు ఉదయం 10 నుంచి సాయంత్రం 6 గంటల వరకు పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. హన్మ కొండ పోలీస్‌స్టేషన్ పక్కనే ఉన్న శ్రీశైలి బ్యూటీపార్లర్‌లో రూ.2,000 చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. వివరాలకు 95055 14424 ఫోన్ నంబర్‌లో సంప్రదించవచ్చు. శిక్షణ అనంతరం సర్టిఫికెట్లు అందజేస్తారు. నెల రోజులపాటు శిక్షణ కొనసాగుతుంది. మెథడ్ ఆఫ్ కటింగ్, మెథడ్ ఆఫ్ స్టిచ్చింగ్, బేబీ ఫ్రాక్స్, డ్రెస్ పెటికోట్స్, సారీ పెటికోట్స్, స్మాల్ అంబెల్ల టాప్, ఫిష్ అంబెల్ల టాప్, సెమీ గౌన్ టాప్, సెమీ–ఫుల్ పటియాల, బెల్లి ఫ్రాక్ లాప్, రౌండ్ నెక్ బ్లౌజ్, స్క్వేర్ నెక్ బ్లౌజ్, హై నెక్ బ్లౌజ్, బ్యాక్ ఓపెన్ బ్లౌజ్, కాలర్ నెక్ బ్లౌజ్, ప్యాచ్ వర్క్ బ్లౌజ్, బోట్ నెక్ బ్లౌజ్, ప్రిన్సెస్ కట్ బ్లౌజ్‌లలో శిక్షణ ఉంటుంది.

తేజస్విని కళాశాలలో ఫ్రెషర్స్ డే



వేడుకల్లో మాట్లాడుతున్న వాసుదేవరెడ్డి

భూపాలపల్లి అర్బన్: జిల్లా కేంద్రంలోని తేజస్విని (గాంధీ) జూనియర్ కళాశాలలో శని వారం ఘనంగా ఫ్రెషర్స్ డే నిర్వహించారు. కళాశాల కరస్పాండెంట్ బిల్లా రాజిరెడ్డి అధ్య క్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర వికలాంగుల కమిటీ చైర్మన్ వాసు దేవరెడ్డి, గ్రంథాలయ కమిటీ చైర్మన్ నంగావత్ రాజేష్ హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరిం చాయి. కార్యక్రమంలో పూర్వ విద్యార్థి, ప్రస్తుత ఎస్సై దేశిని కార్తీక్, కళాశాల ప్రిన్సిపాల్, డైరెక్టర్లు, అధ్యాపకులు, దేవేందర్, మధుకర్ రెడ్డి, రఘునాథ్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, రాజేందర్ పాల్గొన్నారు.

ఎంఆర్ వ్యాక్సిన్‌ను సద్వినియోగం చేసుకోవాలి

ములుగు రూరల్: మీజిల్స్, రుబెల్లా వ్యాక్సిన్‌ను సద్వి నియోగం చేసుకో వాలని డీఎం హెచ్‌ఓ అల్లెం అప్పయ్య సూచిం చారు. మండ లంలోని రాయినిగూడెం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో చేపట్టిన ఎంఆర్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని శనివారం ఆయన పరిశీలిం చారు. పత్తిపల్లి, దేవగిరిపట్నం సెంటర్లను పరిశీలించి సిబ్బం దికి తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా అప్పయ్య మాట్లాడుతూ ఈ నెల 30 వరకు వ్యాక్సినేషన్ కార్యక్రమం కొన సాగుతుందని అన్నారు. వైద్యాధికారి అజ్మీరా చందూనాయక్, ఏఎన్‌ఎంలు స్వరూప, సత్య, శ్రీలత, తిరుపతమ్మ, స్వాతి, మంజుల, తిరుమల ఉన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న డీఎంహెచ్‌ఓ

ధర్నాను జయప్రదం చేయాలి

భూపాలపల్లి అర్బన్: కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయల్లో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలు పరిష్కరిం చాలని డిమాండ్ చేస్తూ సోమవారం కలెక్టరేట్ ఎదుట చేపట్టనున్న ధర్నాను జయప్రదం చేయాలని యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గొప్ప సమ్మారావు, నక్క తిరుపతి పిలుపు నిచ్చారు. ధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ శనివారం జిల్లాలోని పలు కేజీబీవీల్లో వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. స్పెషల్ ఆఫీసర్లు, ఉపాధ్యాయులు, సిబ్బందికి కనీస వేత నాలు అమలు చేయాలని, వేతనంతో కూడిన సెలవులు ఇవ్వాలని కోరు తూ ధర్నా చేపట్టనున్నట్లు వారు తెలిపారు.

చీరల పంపిణీకి ఏర్పాట్లు చేయాలి



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, అధికారులు

భూపాలపల్లి అర్బన్: దసరా పండుగను పురస్కరించుకుని జిల్లాలోని మహిళ లకు చీరలు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ఎస్పీ సింగ్ ఆదేశించారు. ఈ మేరకు ఎస్పీ సింగ్ శనివారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దసరా పండుగకు చీరల పంపిణీ కార్యక్రమంపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ముఖ్య మంత్రి సూచనల మేరకు జిల్లాలో ఉన్న పేద మహిళలకు సెప్టెంబర్ 17, 18, 19వ తేదీల్లో ఉచితంగా చీరలు పంపిణీ చేయాలని కోరారు. ప్రతి జిల్లాలో ఉన్న 18సంవత్సరాల వయస్సు దాటిన మహిళల సంఖ్యను బట్టి చీరలను పంపి స్తామని తెలిపారు. చీరలను ప్రభుత్వ పాఠశాలలు, గ్రామపంచాయతీ కార్యాల యం, మహిళా సమాఖ్య కార్యాలయాల్లో భద్రపరిచి రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేయాలని కోరారు. సెప్టెంబర్ 15 వరకు చీరలు జిల్లాకు వస్తాయని, 17 నుంచి 19 వరకు రేషన్ దుకాణాల ద్వారా పేద మహిళలకు పంపిణీ చేయాలని సూచించారు. చీరల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు తహసీ ల్దార్లు ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. సమావేశంలో జిల్లా జాయింట్ కలె క్టర్ అమయ్‌కుమార్, జిల్లా రెవెన్యూ అధికారి మోహన్‌లాల్, జిల్లా గ్రామీణాభి వృద్ధి అధికారి చంద్రమౌళి, జిల్లా పౌరసరఫరాల అధికారి రాజారాం పాల్గొన్నారు.

బొగతను సందర్శించిన ఎమ్మెల్యే రాజయ్య



జలపాతం వద్ద మనవడితో ఎమ్మెల్యే రాజయ్య



పర్యాటకులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజయ్య

వాజేడు(భద్రాచలం): జయశంకర్ భూపాలపల్లి జిల్లా వాజేడు మండలం చీకుపల్లి అటవీ ప్రాంతంలో ఉన్న బొగత జలపాతాన్ని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య సందర్శించారు. వినాయక చవితి పర్వదినం సందర్భంగా శుక్రవారం కుటుంబ సమేతంగా జలపాతానికి వచ్చారు. ఈ సందర్భంగా పర్యాటకులతో కలిసి ఫొటోలు దిగారు. జలపాతం చాలా బాగుందని, ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులపై సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణలో బొగత జలపాతం సుందర ప్రదేశమన్నారు.

కేటీపీపీలో నిలిచిన విద్యుదుత్పత్తి

గణపురం: మండలంలోని కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రంలోని మొదటి దశ 500 మెగావా ట్లలో శనివారం రాత్రి విద్యుదుత్పత్తి నిలిచిపో యింది. ప్రధాన ప్లాంటులోని బాయిలర్ ట్యూబ్ లీకేజీ కావడంతో విద్యుదుత్పత్తి నిలిచి పోయినట్లు జెన్‌కో అధికారులు తెలిపారు. మరమ్మతు పనులు చేపడుతున్నట్లు అధికా రులు వెల్లడించారు. వీలైనంత త్వరగా పనులు పూర్తి చేసి విద్యుత్ ఉత్పత్తి పునఃప్రారంభి స్తామని వారు తెలిపారు.

29న స్పోర్ట్స్ డే

కోల్‌బెల్ట్(భూపాలపల్లి): హాకీ లెజెండ్ మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా ఈనెల 29న స్పోర్ట్స్ డేను నిర్వహించనున్నట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా యువజన, క్రీడల అధికారి చంద్రమౌళి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా భూపాలపల్లి పట్టణంలోని సింగరేణి స్టేడియంలో అథ్లెటిక్, వాలీ బాల్ పోటీలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన వారు క్రీడలకు హాజరు కావాలని కోరారు. 16 ఏళ్ల వయస్సు కలిగిన బాలబా లికలు తమ వెంట ఆధార్‌కార్డు, స్టడీ సర్టిఫికెట్, పుట్టిన తేదీ సర్టిఫికెట్లు తేవాలని కోరారు.

రెడ్డి చికెన్ సెంటర్
కిషన్‌పురా, హన్మకొండ
హోల్‌సేల్ రేటు - 85/-
డ్రెస్డ్ చికెన్ రేటు -
స్కిన్‌లెస్ చికెన్ రేటు -
Cell: 9989299661

కరకట్ట పటిష్టతపై సర్వే



కోతకు గురైన ప్రాంతంలో వేసిన ఇసుక బస్తాలు



కరకట్టను సర్వే చేస్తున్న ఇంజనీర్లు విక్రమ్

ఏటూరునాగారం: మండలంలోని ఏటూరునాగా రం, రామన్నగూడెం గోదావరి, దయ్యాలవాగు చుట్టూ 1996లో రూ.40 కోట్లు వెచ్చించి కరకట్ట నిర్మించారు. ప్రతి వర్షాకాలంలో గోదావరి ఉధ్ధృతంగా ప్రవహించడం, దయ్యాలవాగు వరద వల్ల కరకట్ట కోతకు గురవుతుంది. కరకట్ట వెంట చేసిన రివిట్ మెంట్ (బండరాయి) కూలిపోతోంది. దీంతో కర కట్ట పటిష్టత ఏవిధంగా ఉందని చిన్న నీటి పారుదల శాఖ వారు గ్లోబల్ ఇంజనీరింగ్ హైదరాబాద్ ప్రైవేట్ సంస్థ ద్వారా సర్వే చేయిస్తున్నారు. శని వారం రామన్నగూడెం నుంచి ఏటూరునాగారం వర కు ఐదు కిలోమీటర్ల మేర సర్వే చేసినట్లు ఇంజనీర్లు విక్రమ్, సోమేష్ తెలిపారు. రామన్నగూడెం పుష్క రఘాట్ నుంచి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న కరకట్ట గతంలో కోతకు గురైంది. దీనివద్ద ఇసుక బస్తాలు వేసి మరింత కోతకు గురికాకుండా చేశారు. కానీ, ఇటీవల కురిసిన వర్షాలకు, ఎండకు బస్తాలు చిరిగిపోయి ఇసుకంతా కొట్టుకుపోయింది. కరకట్ట పూర్తిగా తెగిపోకుండా కొంత మేర ఈ ఇసుక బస్తా లు ఆపుతున్నాయి. కరకట్ట ప్రాంతంలో 1.7 కిలోమీ టర్ల మేర కాంక్రీట్ వాల్ నిర్మించడానికి రూ.2 కోట్లు మంజూరు అయ్యాయి. కానీ, ఇంతవరకు టెండర్లు కాకపోవడంతో పనులు జరగలేదు. చిన్న నీటిపారు దలశాఖ ప్రతి ఏడాది మాత్రం ఇసుక బస్తాల మేర లక్షలాది రూపాయలు ఖర్చు చేస్తోంది. సర్వేలతోనే సరిపెడుతున్నారని రైతులు వాపోతున్నారు. కరకట్ట కోతకు గురైన ప్రాంతంలో కాంక్రీట్ వాల్ నిర్మించి, పొలాలు కొట్టుకుపోకుండా చూడాలని బాధిత రైతులు కోరుతున్నారు.

'సాక్షి' ఏజెంట్‌గా చేరండి... ఆర్థికంగా ఎదగండి...
భాగస్వామ్యమునకు ఇదే మా ఆహ్వానం
పత్రికలో... వార్తల సేకరణ మరియు ప్రచురణ ఒక ఎత్తయితే..
ఆ పత్రికను జనం చెంతకు చేర్చడము మరో యజ్ఞం...
నియమ నిబంధనలు :
1) డిపాజిట్ రుసుము చెల్లించగల స్తోమత కలిగి ఉండాలి.
2) స్థానికులు అయి ఉండాలి. 3) ప్రతి నెలా బిల్ సక్రమంగా చెల్లించగలగాలి.
4) పేపర్ ఆలస్యము లేకుండా చందా దారులకు అందజేయగలగాలి.
ఫోన్ : 1800 270 1083 (ఉ.7.00 గం.ల నుండి రా॥ 8.00 గం.ల వరకు)
వివరాల కొరకు పైన ఇవ్వబడిన ఫోన్ నెంబర్ ద్వారా మమ్మల్ని నేరుగా సంప్రదించండి.
థర్డ్ పార్టీల ద్వారా పంపబడిన అప్లికేషన్స్ స్వీకరించబడవు.
ఈ ప్రకటన ! ఏజెన్సీ ప్రాతినిధ్యం లేని ప్రాంతాలకు మాత్రమే...

గుర్తింపులో పొడుస్తున్న పొత్తు!

- హైదరాబాద్‌లో ఇరు సంఘాల నేతల భేటీ !
- గుర్తింపు ఎన్నికల్లో ‘చుక్క’ గుర్తుపైనే పోటీ

ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీల ఐక్య పోటీ?

గోదావరిఖని(పెద్దపల్లి జిల్లా): సింగరేణిలో అక్టోబర్ 5వ తేదిన జరగనున్న గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఐఎన్‌టీయూసీ, ఏఐటీయూసీ కలిసి పోటీ చేసేందుకు నిర్ణయం జరిగింది. శనివారం ఈ విషయమై హైదరాబాద్‌లో ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడు జి.సంజీవరెడ్డి నివాసంలో ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ నాయకులు సమావేశమయ్యారు. సమావేశ వివరాలను ఇరు యూనియన్లకు చెందిన నాయకులెవరూ బయటకు వెల్లడించడం లేదు. విశ్వసనీయంగా తెలిసిన వివరాల ప్రకారం.. సింగరేణిలో రాబోయే ఎన్నికల్లో అధికార టీఆర్‌ఎస్ పార్టీకి అనుబంధంగా ఉన్న టీబీజీకేఎస్‌ను ఓడించేందుకు కలిసి పోటీ చేయడమే ప్రధాన లక్ష్యమని ఇరు యూనియన్లకు చెందిన నాయకులు భావిస్తున్నారు. సంజీవరెడ్డి నాయకత్వంలోని ఐఎన్‌టీయూసీకి అనుబంధంగా సింగరేణిలో పనిచేస్తున్న సింగరేణి కాలరీస్ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్, సింగరేణి కోల్‌మైన్స్ లేబర్ యూనియన్ కలిసి ఏఐటీయూసీకి మద్దతు తెలిపేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఈ వివరాలను నామినేషన్ల సమయంలో కార్మికులకు వివరించి ఓట్లు అడిగేందుకు ఇరు యూనియన్లకు చెందిన నాయకత్వం అంగీకారానికి వచ్చింది. ఎన్నికల్లో గెలిస్తే ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీకి నాయకత్వంలో ఏ యూనియన్‌కు ఎంతెంత వాటా ఇవ్వాల్సి వస్తుందనే విషయాలను మాత్రం నాయకులు బయటకు పొక్కనీయడం లేదు. శనివారం జరిగిన చర్చల్లో ఏఐటీయూసీ తరపున నర్సింహన్, వై.గట్టయ్య, వి.సీతారామయ్య, ఐఎన్‌టీయూసీ తరపున జి.సంజీవరెడ్డి, బి.జనక్‌ప్రసాద్, బడికెల రాజలింగం, ఎస్.నర్సింహారెడ్డి, త్యాగరాజన్ పాల్గొన్నారు.

పై గుర్తుపైనే రెండు సంఘాలు కలిసి పోటీ చేయాలనుకుంటున్నాయి.

నేడు పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ రాక

జీకే ఓసీని సందర్శించనున్న సైన్స్,టెక్నాలజీ అండ్ ఎన్విరాన్‌మెంట్ కమిటీ చైర్ పర్సన్ రేణుకాచౌదరి, 20 మంది సభ్యులు

సింగరేణి(కొత్తగూడెం):

కొత్తగూడెం ఏరియా పరిధిలోని గౌతంఖని ఓపెన్‌కాస్ట్ (జీకే ఓసి)ని పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ అండ్ ఎన్విరాన్‌మెంట్, ఫారెస్ట్రీ ఈ నెల 27న సందర్శించకనుందని ఏరియా జీఎం కేవీ రమణమూర్తి తెలిపారు. శనివారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్లమెంటరీ కమిటీ ఓసీలలో పర్యావరణ పరిరక్షణ పద్ధతులను, మొక్కల పెంపకం తదితర కార్యక్రమాలను పరిశీలిస్తుందని తెలిపారు. సింగరేణి యాజమాన్యం పర్యావరణంపై తీసుకుంటున్న చర్యలు తెలుసుకుని పార్లమెంట్‌కు నివేదిక ఇస్తుందన్నారు. కమిటీ చైర్‌పర్సన్ రేణుకాచౌదరి, 20 మంది సభ్యులు సందర్శిస్తారని వివరించారు. అనంతరం కమిటీ ఏరియా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించనుందని తెలిపారు. సింగరేణి సీఎండీ నడిమిట్ల శ్రీధర్ కూడా హాజరవుతారని పేర్కొన్నారు. ఏజీఎం (ఈ అండ్‌ఎం) సత్యనారాయణ, డీజీఎం పర్సనల్ డి సాల్మన్, డీవైపీఎం కిరణ్‌బాబు పాల్గొన్నారు. ఈ నెల 31న కొత్తగూడెం ఏరియాలో స్వచ్ఛ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఏరియా జీఎం తెలిపారు.



మాట్లాడుతున్న కొత్తగూడెం ఏరియా జీఎం రమణమూర్తి

జేబీసీసీఐ చర్చలు 31వ తేదీకి వాయిదా

సింగరేణి (కొత్తగూడెం): ఈ నెల 24, 25వ తేదీల్లో ఢిల్లీలో జరిగిన జేబీసీసీఐ 10వ సమావేశం అసంపూర్తిగా ముగిసి ఈ నెల 31వ తేదీకి వాయిదాపడింది. రెండురోజులపాటు జరిగిన చర్చల్లో ప్రధానంగా కోలిండియా యాజమాన్యం మినిమమ్ గ్యారెంటీ బెనిఫిట్ (ఎంజీబీ) 20 శాతం.. మొదటి కేటగిరీ కార్మికుడికి రూ.4,888 పెరుగుదలకు అంగీకరించింది. ఇన్సెంటివ్ 3 శాతం, స్పెషల్ అలవెన్స్ 4 శాతం, హెచ్‌ఆర్‌ఏ 2 శాతం ఇవ్వాలని చర్చలు జరిగినా సయోధ్య కుదరలేదు. సింగరేణిలో కూడా 7 రోజుల పని విధానాన్ని అమలు చేయాలని కోలిండియా యాజమాన్యం కోరగా.. జాతీయ కార్మిక సంఘాలు వ్యతిరేకించాయి. ఎల్ఎల్‌డీసీ, ఎల్‌టీసీ చెల్లింపులో కూడా ఎటువంటి పురోగతి లేదు. ఈ నెల 28వ తేదీలోపు ఇప్పటివరకు జరిగిన చర్చలపై కోలిండియా యాజమాన్యం ఒక డ్రాఫ్ట్‌ను తయారుచేసి కార్మిక సంఘాలకు ఇవ్వనున్నట్లు తెలిసింది. వీటిపై కార్మిక సంఘాలు పూర్తిస్థాయిలో చర్చించుకుని తమ అభిప్రాయాన్ని తెలియజేయాల్సి ఉంది.

ఆర్‌కే-1ఏ గనిలో విషవాయువు

శనివారం ఉదయం షిఫ్టులో పనుల నిలిపివేత



గనిలోకి దిగేందుకు వెళ్తున్న రెస్క్యూ సిబ్బంది

రామకృష్ణాపూర్(మంచిర్యాల జిల్లా): మందమర్రి ఏరియాలోని ఆర్‌కే-1ఏ భూగర్భ గనిలో ప్రమాదకర గ్యాస్ వెలువడింది. శుక్రవారం రాత్రి షిఫ్టులో 3వ సీమ్ 21 డిప్ డిస్ట్రిక్ట్‌లో సేఫ్టీ డిపార్ట్‌మెంట్ సిబ్బంది యథా ప్రకారం గ్యాస్ శాంపిల్‌ను సేకరించి పరిశీలించారు. ఆ పనిస్థలంలో 400 పీపీఎం గ్యాస్ ఉన్నట్లు గుర్తించారు. సాధారణంగా 50 పీపీఎం కంటే మించి గ్యాస్ ఉండొద్దు. 400 పీపీఎం ఉన్నట్లు తేలడంతో గని కార్మికులకు ప్రాణాపాయమని సేఫ్టీ డిపార్ట్‌మెంట్ అధికారులు గుర్తించారు. దీంతో ఆ ప్రదేశంలో పనులు బంద్ చేయించారు. కార్మికులను వెనక్కి పంపించివేశారు. శనివారం ఉదయం షిఫ్టును కూడా రద్దు చేశారు. రెస్క్యూ సిబ్బంది గనిలోకి దిగి గ్యాస్ వెలువడిన ప్రాంతంవైపు ఎవరూ వెళ్లకుండా గోడలు కట్టారు. ఎలాంటి ప్రమాదమూ జరగలేదు.

మూడో సీమ్‌లో భారీగా నిల్వలు

ఆర్‌కే-1ఏ గనిలో అపార బొగ్గు నిల్వలు ఉన్నట్లు తెలిసింది. దాదాపు మూడు నెలల పాటు ఉత్పత్తి చేసినా తరగని బొగ్గు నిల్వలు ఉన్నట్లు సమాచారం. ప్రమాదకరవాయివు వెలువడడంతో బొగ్గు వెలికితీయకుండా ఆటంకం ఏర్పడింది. కాగా ఏరియా జీఎం రాఘవులు ఉదయమే గని వద్దకు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. జీఎం ఆదేశాల మేరకు స్థానిక, రామగుండం రెస్క్యూ సిబ్బంది గ్యాస్ వెలువడిన చోట గోడ కట్టేందుకు గనిలోకి దిగారు. ఎస్‌ఓటు జీఎం వెంకటేశ్వర్లు, గని మేనేజర్ కృష్ణారావు, ఎస్‌ఓ రాంబరోస్, రెస్క్యూ స్టేషన్ ఇన్‌చార్జి జక్కారెడ్డి తదితరులు పనిస్థలాన్ని పరిశీలించారు.

కోటి మొక్కలు నాటాం

సింగరేణి సీఎండీ శ్రీధర్

సింగరేణి(కొత్తగూడెం): మూడో విడత హరితహారం కార్యక్రమంలో సింగరేణి నిర్దేశిత లక్ష్యాన్ని అధిగమించిందని సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ శ్రీధర్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. గడిచిన రెండేళ్లలో సంస్థ వ్యాప్తంగా కోటి యాభై లక్షల మొక్కలు నాటినట్లు తెలిపారు. ఈ ఏడాది నిర్దేశించుకున్న లక్ష్యాన్ని జూలై12వ తేదీ నుంచి ఆగస్టు 26వ తేదీ వరకు 46 రోజుల్లో పూర్తిచేశామని పేర్కొన్నారు. విజయవంతానికి కృషిచేసిన అధికారులు, కార్మికులు, వారి కుటుంబాలకు అభినందనలు తెలిపారు. సింగరేణి ప్రాంత ఎంపీలు, ఎమ్మెల్యేలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనడం హర్షణీయమని పేర్కొన్నారు.

ఏరియా	నాటినమొక్కలు
భూపాలపల్లి	12,3,5000
కొత్తగూడెం	7,50,554
బెల్లంపల్లి	5,92,000
శ్రీరాంపూర్	6,33,014
రామగుండం-1	3,86,000
రామగుండం-2	4,63,000
రామగుండం-3	4,09,000
మణుగూరు	4,60,600
ఇల్లెందు	4,20,660
మందమర్రి	3,65,366
కార్పొరేట్	3,74,127
ఉచితంగా పంపిణీచేసినవి	40,70,000
మొత్తం	1,01,27,811

ఏఐటీయూసీ సత్తా చాటాలి

సెంటినరీకాలనీ(పెద్దపల్లి జిల్లా): ఎన్నికల్లో అన్ని డివిజన్లలో ఏఐటీయూసీ జెండా ఎగురవేసి, సత్తా చాటాలని ఏఐటీయూసీ అధ్యక్షుడు వై. గట్టయ్య అన్నారు. గుర్తింపు సంఘంగా గెలుపొందిన టీబీజీకేఎస్ కార్మికులకు చేసిందేమీలేదన్నారు. శుక్రవారం ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-2లో ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్‌లో ఆయన కార్మికులనుద్దేసించి ప్రసంగించారు. కార్మికుల పక్షాన పోరాటం చేసే ఏకైక యూనియన్ ఏఐటీయూసీ మాత్రమేనని తెలిపారు. గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏఐటీయూసీకి పట్టం కట్టాలని కోరారు. గుర్తింపు ఎన్నికల్లో గెలుపొందిన నాటి నుంచి నేటి వరకు ఎన్నో హక్కులు సాధించామని టీబీజీకేఎస్ నాయకులు చెప్పుకుంటున్నారని, జాతీయ సంఘాలు లేకుండా వారు ఏమి సాధించారో తెలపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ-3 బ్రాంచ్ కార్యదర్శి వైవీ రావు, నాయకులు జూపాక రాంచందర్, సార రమణయ్య, మర్రి రాజు, మొండయ్య, రఘోత్తం, సాంబవివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఎంఎస్‌ను ఆదరించాలి

కాసిపేట(మంచిర్యాల జిల్లా): కార్మికుల వెంట ఉండి ప్రతిపక్షపాత్ర పోషించిన హెచ్ఎంఎస్‌ను ఈసారి ఎన్నికల్లో ఆదరించాలని ఆ సంఘం ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ కోరారు. శనివారం మందమర్రి ఏరియా కాసిపేటగనిపై ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్‌లో ఆయన కార్మికులనుద్దేశించి మాట్లాడారు. సింగరేణిలో కార్మికుల హక్కులు, సమస్యల పరిష్కారం హెచ్ఎంఎస్‌తోనే సాధ్యమని అన్నారు. మందమర్రి ఏరియాలో ఇప్పటి వరకు మూడుసార్లు ఏఐటీయూసీని గెలిపిస్తే ఉన్న హక్కులు పోగొట్టి, ప్రైవేటీకరణకు ఆజ్యం పోసిందని ఆరోపించారు. ఒక్కసారి ఐఎన్‌టీయూసీని గెలిపిస్తే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నా ఏమీ చేయలేకపోయిందన్నారు. రెండుసార్లు టీబీజీకేఎస్‌ను గెలిపిస్తే.. గ్రూపులు, అంతర్గత విభేదాలు సృష్టించడం తప్ప కార్మికులకు చేసిందేమీ లేదన్నారు. అన్ని సమయాల్లో కార్మికుల వెంట ఉన్న హెచ్ఎంఎస్‌ను కార్మికులు గెలిపించుకోవాలన్నారు. ఏరియా వైస్‌ప్రెసిడెంట్ బోనాల శ్రీనివాస్, కేంద్రకార్యదర్శి జీవన్ జోయల్, నాయకులు మణిరాంసింగ్, శ్రీనివాస్‌రెడ్డి, నో ముల లక్ష్మణ్, సుదర్శన్ పాల్గొన్నారు.

సీఐటీయూను గెలిపించాలి

గోదావరిఖని(పెద్దపల్లి జిల్లా): జేబీసీసీఐ ఒప్పందాలు సింగరేణిలో అమలు కావాలంటే సీఐటీయూను గెలిపించాలని యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి కోరారు. శనివారం జీడీకే-11వ గనిలో ఏర్పాటు చేసిన గేట్‌మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. జేబీ సీసీఐ ఒప్పందాలను అమలు చేయడంలో, మైనింగ్, టెక్నీషియన్, ఎస్‌అండ్‌పీసీ, పారామెడికల్, సాంప్లింగ్ మజ్దూర్ తదితర కార్మికులకు కేడర్ స్కీంలు ఇప్పించడంలో ప్రాతినిధ్య సంఘాలైన హెచ్ఎంఎస్, ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ, గుర్తింపు సంఘం టీబీజీకేఎస్ పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 10వ వేతన ఒప్పందంలో తీవ్ర జాప్యం చేస్తోందని ఆరోపించారు. ఆర్జీ-1 అధ్యక్ష, కార్యదర్శులు టి.నరహరిరావు, మెండె శ్రీనివాస్, పానుగంటి కృష్ణ, యు.కనుకయ్య, జి.మల్లయ్య, పూసాల మొండయ్య, బుర్ర తిరుపతి, సురేష్‌బాబు, మునుకుంట్ల రామన్న తదితరులు పాల్గొన్నారు.



పొంచిఉన్న ప్రమాదం



మహాముత్తారం: మండలంలోని ప్రధాన రహదారి దౌతుపల్లి వద్ద లోలెవల్ కాజ్‌వే కుంగి గుంతలు పడి ప్రమాదకరంగా మారింది.చిన్నపాటి వర్షానికే ఈ కాజ్‌వే పొంగి పొర్లుతోంది ఆ సమయంలో ద్విచక్ర వాహనాలు వెళ్లేటప్పుడు గుంతల్లో వాహనాలు పడి ప్రమాదాలు జరిగిన సంఘటనలు కూడా ఉన్నాయి. అధికారులు స్పందించి లోలెవల్ కాజ్‌వేవపై తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలని వాహనదారులు, మండలప్రజలు కోరుతున్నారు.

వాట్సప్ చేయండి.. మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా నంబర్ : 9963302807

కేజ్‌వీల్స్‌తో రోడ్లు ధ్వంసం

- అధికారుల ఆదేశాలు పట్టని ట్రాక్టర్ యజమానులు
- గుంతల్లో నిలుస్తున్న వర్షపునీరు
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

మహాముత్తారం:

కేజ్‌వీల్స్ అమర్చిన ట్రాక్టర్లు రోడ్డుపై వెళ్తుండడంతో రోడ్లన్నీ ధ్వంసమవుతున్నాయి. రోడ్డంతా గుంతల మయంగా మారుతోంది. ఆ గోతుల్లో వర్షపునీరు నిలిచి అది కాస్తా పెద్దదిగా కావడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కేజ్‌వీల్స్ అమర్చిన ట్రాక్టర్లు రోడ్డుపై నడపవద్దని ప్రభుత్వం నిబంధనలు ఉన్నా ట్రాక్టర్ యజమానులు తమ ఇష్టానుసారంగా నడుపుతున్నారు. మండలంలోని మహాముత్తారం, వజినేపల్లి, మీనాజీపేట, నర్సింగాపూర్, ములుగుపల్లి తదితర ప్రాంతాల్లో ట్రాక్టర్లు కేజ్‌వీల్స్‌తో నడుస్తున్నాయి. మహాముత్తారం పోలీసులు పలుమార్లు ట్రాక్టర్ యజమానులతో సమావేశం నిర్వహించి పలుమార్లు సూచనలు సలహాలు ఇచ్చినా వారి మాటలను పట్టించుకోకుండా ట్రాక్టర్ డ్రైవర్లు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు.



కేజ్‌వీల్స్‌తో రోడ్డుపై వెళ్తున్న ట్రాక్టర్

నిషేదం విధించినా..

కేజ్‌వీల్స్‌తో బిగించిన ట్రాక్టర్‌ను తారోడ్డుపై నడపడాన్ని ప్రభుత్వం నిషేదించింది. రహదారులు, భవనాలశాఖ, పోలీస్, రెవెన్యూ, జిల్లా ట్రాన్స్‌పోర్టు సిబ్బంది వీటిపై విస్తృతమైన తనిఖీలు నిర్వహిస్తారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై తగిన చర్యలు తీసుకోవడానికి తనిఖీ బృందాలకు అధికారాలు ఇచ్చారు. మొదటి సారి పట్టుపడితే 5వేల జరిమానా, రెండవసారి ట్రాక్టర్‌ను జప్తు చేసి డ్రైవర్‌కు 6నెలలు జైలుశిక్ష కూడా విధిస్తారు.



మీనాజీపేట వద్ద ధ్వంసమైనరోడ్డు

న్యూస్ బాక్స్

కొనసాగుతున్న ఎంఆర్ వ్యాక్సినేషన్

మహాముత్తారం: మండలంలోని బోర్లగూడెం, సింగారం, రేగులగూడెం తదితర గ్రామాల్లో వైద్య సిబ్బంది 15సంవత్సరాలలోపు ఉన్న పిల్లలకు శనివారం ఎంఆర్ వ్యాక్సినేషన్ నిర్వహించారు. మండల వైద్యాధికారి సంతోష్ కుమార్, సీహెచ్‌ఓ తిరుపతయ్య, సూపర్‌వైజర్లు ఎలిజబెత్ రాణి, సత్యవేదం, ఏఎన్ఎంలు సూర్యకళ, సరోజన, స్వరూపా, సైదా తదితరులు పాల్గొన్నారు.



కాటారం: విద్యార్థినికి టీకా వేస్తున్న వైద్య సిబ్బంది

కాటారంలో..

కాటారం: మండలంలోని పలు గ్రామాల్లో గల ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో 9 నెలల నుంచి నుంచి 15 సంవత్సరాల లోపు పిల్లలకు వైద్య సిబ్బంది టీకాలు వేశారు. ఈ నెల 25 వరకే ఈ కార్యక్రమం ముగియాల్సి ఉండగా సెలవుల కారణంగా మరో రెండు రోజుల పాటు కొనసాగుతుందని వైద్య సిబ్బంది తెలిపారు.

ముగిసిన వ్యాక్సినేషన్..

మల్హార్: తట్టు, రుబెల్లా వ్యాధులు రాకుండా ప్రభుత్వం చేపట్టిన మిజిల్స్, రుబెల్లా వ్యాక్సినేషన్ ప్రక్రియ ముగిసినట్లు వైద్యాధికారి గోపీనాథ్, శ్రీనివాస్ శనివారం తెలిపారు. మండల వ్యాప్తంగా 4,000 మంది చిన్నారులకు టీకాలు అందించినట్లు తెలిపారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

విస్తృతంగా పోలీసుల తనిఖీలు



కాటారం: వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు



కాటారం:

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంపై శనివారం నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ సమావేశాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. సివిల్, సీఆర్పీఎఫ్ బలగాలతో కూడిన పోలీస్ బృందం పెద్ద ఎత్తున మోహరించి ప్రతి వాహనాన్ని నిలిపి క్షుణ్ణంగా పరిశీలించారు. వాహనాల్లో ప్రయాణిస్తున్న వారి వివరాలు, వాహన వివరాలు నమోదు చేసుకున్నారు. ప్రతి వాహనంలో పూర్తి స్థాయి సోదాలు నిర్వహించిన తర్వాతే వాహనాలు వెళ్లడానికి అనుమతించారు. అనుమానాస్పదంగా, సమావేశంతో సంబంధం లేకుండా అటువైపుగా వెళ్తున్న వారిని ప్రశ్నించి వదిలేశారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రజాభిప్రాయ సేకరణకు ఆటంకం కల్గించే విధంగా వ్యవహరించడానికి అక్కడకు వెళ్లే అవకాశం ఉందన్న సమాచారం మేరకు ప్రతి మండలంలో పోలీసులు ఈ తనిఖీలు నిర్వహించినట్లు విశ్వసనీయ సమాచారం.

మహదేవపూర్‌లో..

మహదేవపూర్: మహదేవపూర్ మండలంలోని అంబట్‌పల్లి, మేడిగడ్డ, యాన్కపల్లి, రాపల్లికోట, కిష్టరావుపేట, సూరారం, బెగులూరు, ఎలికేశ్వరం, బొమ్మాపూర్, బ్రాహ్మణపల్లి, మహదేవపూర్, కుదురుపల్లి గ్రామాల నుంచి సుమారు 300 మంది ప్రజాభిప్రాయసేకరణ సమావేశానికి తరలివెళ్లారు. మహదేవపూర్ జూనియర్ కళాశాల వద్ద, నస్తురుపల్లి స్టేజీవద్ద, కాటారం క్రాస్‌వద్ద, బస్వాపూర్‌స్టేజీ వదవాహనాలు తనిఖీ చేశారని రైతులు తెలిపారు.

మల్హార్‌లో..

మల్హార్: మండలంలోని కొయ్యూర్ నాగులమ్మ వద్ద పోలీసులు శనివారం విస్తృత వాహనాల తనిఖీ నిర్వహించారు.

మల్హార్‌లో..

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కాళేశ్వరం పరిధిలోని 12 గ్రామాలకు ఆదివారం ఉదయం 9గం.ల నుంచి సాయంత్రం 4గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగనున్నట్లు ఎన్పీడీసీఎల్ ఏడీ సంపత్‌రావు తెలిపారు. కన్నెపల్లి పంప్‌హౌజ్‌లో 33కేవీ విద్యుత్ లైన్లు మరమ్మతులు చేస్తున్నందున విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని వినియోగదారులు సహకరించాలని కోరారు.

లోకల్ వాయిస్

పత్తి రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

మహాముత్తారం: మండలంలో ఇటీవల కురిసిన వర్షానికి వివిధ గ్రామాల్లో వేసిన పత్తి పంటలు దెబ్బతిన్నాయి. దెబ్బతిన్న పంటలను ప్రభుత్వం వ్యవసాయ అధికారులచే సర్వే చేయించి తగిన నష్టపరిహారం చెల్లించాలి.



–జగన్‌నాయక్, మహాముత్తారం

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక మరియు సాక్షి టీవీలో ఇవ్వదలుచుకుంటే సంప్రదించండి.
కె. చంద్రారెడ్డి : 9505507575
ఎ. రఘు : 9505507557



మన కాటారం

సాక్షి
జయశంకర్
ఆదివారం l ఆగస్టు l 27 l 2017

న్యూస్ బాక్స్

మృతుడి కుటుంబానికి పరామర్శ



మృతుడి కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

కాటారం: మండల కేంద్రంలోని ఎర్ర గుంటపల్లిలో టీఆర్ఎస్ నాయకుడు పైడాకుల మహేందర్ తండ్రి పైడాకుల చంద్రయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా శుక్రవారం మంథని ఎమ్మెల్యే పుట్ట మధు అతడి కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. పుట్ట లింగమ్మ ట్రస్టు ద్వారా రూ.4వేలు ఆర్థిక సాయం అందజేశారు. శనివారం టీఆర్ఎస్ నాయకులు పుట్ట ముఖేశ్ పరామర్శించి రూ.2వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఎమ్మెల్యే వెంట టీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి భూపెల్లి రాజు, పట్టణ అధ్యక్షుడు బొడ్డు రాజబాబు తదితరులు ఉన్నారు.

వర్షానికి కూలిన ఇల్లు

మహదేవపూర్: మహదేవపూర్ మండలం రాపల్లికోట గ్రామంలో గురువారం రాత్రి కురిసిన వర్షం వల్ల కొడపర్తి వెంకటస్వామికి చెందిన ఇల్లు పాక్షికంగా కూలిపోయింది. నూతనంగా నిర్మించుకున్న ఇల్లు కూలిపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని, ప్రభుత్వం ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని వెంకటస్వామి విజ్ఞప్తి చేశారు.

28న కాళేశ్వరంలో వరుణయాగం

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కాళేశ్వరాలయంలో 28 సోమవారం ఉదయం వరుణయాగం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఈఓ బుర్రి శ్రీనివాస్ తెలిపారు.లోకకల్యానార్ధం వర్షాలు కురువాలని, పంటలు సమృద్ధిగా పండాలని ఈకార్యక్రమాన్ని ఆలయంలో ప్రత్యేక పూజాకార్యక్రమాలతో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.ఈపూజా కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఈఓ కోరారు.

ఆది ముక్తీశ్వరాలయం తాళం పగులగొట్టిన దుండగులు

కాళేశ్వరం(మంథని): మహదేవపూర్ మండలం కాళేశ్వరాలయం అనుబందదేవాలయమైన ఆదిముక్తీశ్వరాలయం తాళం శుక్రవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు పగులగొట్టారు.ఈఓ బుర్రి శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం...రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు తాళం పగులగొట్టినట్లు తెలిపారు.కానీ ఆలయంలో ఎలాంటి ఆభరణాలు చోరీకి గురికాలేదు. ఈవిషయమై కాళేశ్వరం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు.

నడిరోడ్డుపై హరితహారం..



కాటారం: హరితహారం అంటే ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటి పెంచడం అని మనందరికి తెలుసు. కానీ మండలంలోని చిద్నెపల్లి గ్రామపంచాయితీ పరిధిలోని బొప్పారం గ్రామానికి చెందిన బోనాల రమేశ్ నడి రోడ్డుపై మొక్కను నాటి అధికారుల నిర్లక్ష్య ధోరణిని వేలెత్తి చూపాడు. కాళేశ్వరం–భూపాలపల్లి 353(సి) జాతీయ రహదారిపై మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రి సమీపంలో చిద్నెపల్లి క్రాస్ రోడ్డు వద్ద పెద్ద గుంత ఏర్పడింది. రహదారి మధ్యలో ఏర్పడిన ఈ గుంత కారణంగా గత కొంత కాలంగా అనేక రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. జాతీయ రహదారి అయినప్పటికీ అధికారులు ఏ మాత్రం స్పందించడం లేదు. కనీసం చిన్నపాటి మరమ్మతులు చేయించిన పాపాన పోలేదు. చివరకు చేసేది ఏం లేక అధికారుల తీరును నిరసిస్తూ రమేశ్ గుంత ఉన్న చోట మొక్కను నాటి అటు అధికారుల తీరును ప్రశ్నించడంతో పాటు ఇటు ప్రమాదాలు జరగకుండా వాహనదారులకు గుర్తుగా మొక్కను నాటారు.

కొలువుదీరిన గణనాథులు

కాటారం/మహాముత్తారం/మహదేవపూర్/మల్హర్: మండల కేంద్రాలతో పాటు ఆయా గ్రామాల్లో శుక్రవారం ఘనంగా వినాయక చవితి వేడుకలు నిర్వహించారు. వినాయకుడి విగ్రహాలను ప్రతిష్టించి శుభాలు కలగాలని కోరుతూ ప్రత్యేక పూజలు చేశారు. పిండి వంటలు, పాయసాలు గణేశుడికి నైవేధ్యాలుగా సమర్పించారు. ఇంటిల్లి పాది సంతోషంగా గడిపారు. యువత, స్వచ్ఛంధ సంస్థలు, కుల సంఘాలు, ప్రైవేటు పాఠశాలల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మంటపాల్లో వినాయకుడి విగ్రహాలను ప్రతిష్టించారు. ఆయా రూపాల్లో కొలువుదీరిన వినాయకులు తొమ్మిది రోజుల పాటు పూజలు అందుకోనున్నారు. ఈ కార్యక్రమాల్లో పిల్లలు, యువకులు, నాయకులు, ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.



మల్హర్: వెంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు



మహదేవపూర్: కొలువుదీరిన గణనాథుడు



కాటారం: పూజలు చేస్తున్న భక్తులు



మహదేవపూర్‌లో..



మహాముత్తారం: కొర్లకుంట్లలో



మహదేవపూర్‌లో..

ఆర్టీసీ బస్సు ఢీ కొని రెండు గేదెల మృతి



మృతి చెందిన గేదె

కాటారం: కాటారం– భూపాలపల్లి 353(సి) జాతీయ రహదారిపై మండలంలోని బస్వాపూర్ వద్ద శుక్రవారం ఆర్టీసీ బస్సు ఢీ కొని గడవేణ దేవేందర్‌కు చెందిన రెండు గేదెలు మృతి చెందాయి. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం కాటారం నుంచి భూపాలపల్లి వైపుగా వెళ్తున్న భూపాలపల్లి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు డ్రైవర్ అతివేగం, అజాగ్రత్తతో వచ్చి పశుగ్రాసం కోసం వెళ్లి వస్తున్న రెండు గేదెలను ఢీ కొట్టాడు. గేదెలకు తీవ్రగాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు బాధితుడు దేవేందర్ తెలిపారు. బస్సుకు సైతం ముందు భాగం కొంత మేర చెడిపోయినట్లు తెలిసింది. ఢీ కొట్టిన అనంతరం డ్రైవర్ బస్సు ఆపకుండా భూపాలపల్లి డిపోకు వెళ్లి మరమ్మత్తులు చేయిస్తుండగా తాము బస్సు నెంబర్ ఆధారంగా గుర్తించి ప్రశ్నించినట్లు దేవేందర్ పేర్కొన్నారు. రెండు గేదెల విలువ సుమారు రూ.50 వేల వరకు ఉంటుందని తెలిపారు. ఆర్టీసీ డ్రైవర్లు తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ అనేక మూగజీవాల ప్రాణాలను బలికొంటున్నారని ఆరోపించారు. గతంలో కూడా ఆర్టీసీ బస్సులు ఢీ కొనడంతో గ్రామంలో అనేక గేదెలు మృతి చెందినట్లు వివరించారు. గేదెల మృతికి కారణమైన బస్సు డ్రైవర్‌పై కాటారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు దేవేందర్ పేర్కొన్నారు.

మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

కాటారం: పర్యావరణ కాలుష్య నివారణలో భాగంగా వినాయక చవితిని పురస్కరించుకొని మండల కేంద్రంలో టీఆర్ఎస్ మండల పార్టీ అద్యక్షుడు సంతోషం శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో మట్టి వినాయకుల విగ్రహాలను పంపిణీ చేశారు. రెండు రోజుల పాటు సుమారు 1000కి పైగా విగ్రహాలను పంపిణీ చేసినట్లు శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో విగ్రహదాతలు సింగిరెడ్డి మధూకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

రాజు, ఐకేపీ ఏపీఎం
అంశం: పొదుపు సంఘాల పనితీరు



మహాముత్తారం:

ప్రశ్న: ఐకేపీలో ఎన్ని పొదుపు సంఘాలున్నాయి. సభ్యులు ఎంత మంది ఉన్నారు?

జవాబు: మండలంలోని వివిధ గ్రామాల నుంచి 542 సంఘాలు ఉన్నాయి. ఇందులో 4943 మంది సభ్యులు ఉన్నారు.

ప్రశ్న: వీరిలో ఎంమంది సభ్యులకు రణాలు ఇప్పించారు?

జవాబు: 50 సంఘాలతోపాటు 20 వీఓ సంఘాలకు కలుపుకొని 50లక్షల రుణాలను ఇప్పించాం.

ప్రశ్న: రుణాల రికవరీ ఎలా ఉంది?

జవాబు: ఇప్పటివరకు 50 లక్షలరుణాలకుగాను 60శాతం రుణాలను రికవరీ చేశాం.

ప్రశ్న: పొదుపు సంఘాలతో సమావేశాలు నిర్వహిస్తున్నారా?

జవాబు: ప్రతినెల 15 తేదీన సమావేశాలు నిర్వహించి సంఘాలు ముందుకు వెళ్లే విధంగా పలు సూచనలు చేసి డబ్బును ఏ విధంగా పొదుపు చేసుకోవాలనే దానిపై అవగాహన కల్పిస్తాం. అదే విధంగా రుణాలు పొందిన వారు నెలనెలా తప్పకుండా రుణాలు చెల్లించే విధంగా సలహాలు, సూచనలు ఇస్తున్నాం.



తొలగించారు.. వదిలేశారు..



ములుగు రూరల్: ములుగు మండలంలోని మదనపల్లిలో డ్రైనేజీ కాల్వల నుంచి తొలగించిన మురుగు, చెత్తను పంచాయతీ సిబ్బంది అక్కడే వదిలేశారు. వరుసగా కురుస్తున్న వర్షాలతో చెత్తాచెదారం అంతా వరదకు రోడ్లపైకి వచ్చి చేరుతుంది. గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. డ్రైనేజీల నుంచి తీసిన చెత్తాచెదారాన్ని చెత్త డంపింగ్ యార్డుకు తరలించాలి.

–పంపిన వారు భూక్య మధు, మధనపల్లి

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా నంబర్ : 9959916565

సాక్షి ఫోకస్



బ్రిడ్జి నిర్మాణానికి నోచుకోని పంబపూర్ వాగు



నిధులు మంజూరైనా నిర్మాణానికి నోచుకోని గోనెపల్లి వాగు

గిరిజనుల గోడు వినేదెవరు..

ప్రభుత్వాలు మారినా.. కొత్త అధికారులు వచ్చినా గిరిజనుల రవాణా కష్టాలు మారడం లేదు. పది గ్రామాల గిరిజనుల రాకపోకలకు వర్షాకాలంలో వాగులు అడ్డొస్తున్నాయి. మా గోడు వినేదెవరు అంటూ గిరిజనులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

- వాగులు దాటలేక ఇబ్బందులు
- 10 గ్రామాల్లో ఇదే పరిస్థితి
- శంకుస్థాపలకే పరిమితమైన మంత్రులు
- పట్టించుకోని అధికారులు, పాలకులు

ఎస్ఎస్ తాడ్వాయి: మండలంలోని మారుమూల గిరిజన గ్రామాలైన పోచాపూర్, అల్లిగూడెం, గోనేపల్లి వాగుల అడ్డంకులతో ప్రతీ ఏటా వర్షాకాలంలో 10 గ్రామాల్లోని గిరిజన ప్రజలు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. ఈ గ్రామాల ప్రజలకు ఏదైనా వ్యాధి వస్తే వైద్య పరీక్షల కోసం ఆస్పత్రులకు వెళ్లలేని పరిస్థితి. గోనేపల్లి వాగుపై బ్రిడ్జి నిర్మాణానికి ఐదేళ్ల క్రితం రూ.3కోట్ల నిధులు మంజూరైనప్పటికీ రీ డిజైన్ పేరుతో నేటికి బ్రిడ్జి నిర్మాణానికి నోచుకోలేదు. ఈ విషయాన్ని ఆ గ్రామ గిరిజనులు ప్రజాప్రతినిధుల దృష్టికి చాలాసార్లు తీసుకెళ్లారు. ఇటీవల జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ మురళిని కలిసి విన్నవించుకున్నా ఫలితం లేదు.

పాతపంబపూర్ వాగుపై బ్రిడ్జి నిర్మాణానికి రూ. 3. 50 కోట్ల నిధులను ఆర్అండ్‌బీ శాఖకు ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ ఏడాది ఫిబ్రవరి 2న బ్రిడ్జి నిర్మాణానికి మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, అజ్మీరా చందూలాల్‌లు శంకుస్థాపన చేశారు. ఐదు నెలలు గడుస్తున్నా ఆ బ్రిడ్జి నిర్మాణం పనులు ప్రారంభం కాలేదు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యమా..? సంబంధిత అధికారుల అలసత్వ కారణమోగాని ఆ గ్రామ గిరిజనులకు ఈ సారి కూడా రావాణా కష్టాలు తప్పలేదు. ప్రభుత్వం నిధులు మంజూరు చేసిన బ్రిడ్జి నిర్మాణం పనులు చేపట్టకపోవడం అధికారుల నిర్లక్ష్యమే కారణమని గిరిజనులు పేర్కొంటున్నారు. అధికారులు స్పందించి బ్రిడ్జి నిర్మాణం పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

సెప్టెంబర్ ఒకటిని చీకటి రోజుగా పాటించాలి

ఏటూరునాగారం : కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని నిరసిస్తూ ఉద్యోగులు సెప్టెంబర్ ఒకటవ తేదీని చీకటి రోజుగా పాటించాలని టీసీపీఎస్ఈఏ మండల అధ్యక్షుడు మంచర్ల వీరభద్రం పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో శనివారం ఆయన మాట్లాడారు. సారంగపాణి, సతీష్, సర్వర్ అహ్మద్, కమాలొద్దీన్, నయీమొద్దీన్ పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

ములుగు : ఈ నెల 30న మండలకేంద్రంలోని డీఎల్ఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్న చంద్ర పుల్లారెడ్డి శత జయంతి కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకోవాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు చెట్టబోయిన సారంగం పిలుపునిచ్చారు. మండలకేంద్రంలో శుక్రవారం కార్యక్రమ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. బొమ్మెడ సాంబయ్య,సమ్మయ్య పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాల హాస్టల్‌లో వసతులు కరువు

ఏటూరునాగారం : మండల కేంద్రంలోని డిగ్రీ కళాశాల హాస్టల్‌లో వసతులు అరకొరగా ఉన్నాయని యాంటి ఫర్ కరప్షన్ (యాక్) జిల్లా ప్రధాన కార్యదర్శి పంబిడి శ్రీధర్‌రావు, డివిజన్ కార్యదర్శి కబ్బాక శ్రావణ్ అన్నారు. శనివారం వారు హాస్టల్‌ను సందర్శించి విద్యార్థుల ఇబ్బందులు తెలుసుకున్నారు.వెంకట్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, అనిల్ పాల్గొన్నారు.

బెల్ట్ షాపుల నిర్వహణపై లొల్లి



సభలో మాట్లాడుతున్న ఎంపీడీఓ ప్రవీణ్‌కుమార్

ఏటూరునాగారం : ఏటూరునాగారం, కన్నాయిగూడెం మండలాల్లో గల్లీ గల్లీకి బెల్ట్ షాపుల నిర్వహణ ఇష్టానుసారంగా సాగుతుందని, వాటిని వెంటనే బంద్ చేయించాలని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు లొల్లికి దిగారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన సర్వసభ్య సమావేశం రసబాసాగా సాగింది. ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ బెల్ట్ షాపులను బంద్ చేయించడం మండల సభ వల్ల కాదన్నారు. అదేవిధంగా ఏటూరునాగారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీకి కూతవేటు దూరంలో రోడ్డు వెడల్పు, మురుగు కాల్వల కోసం తీసిన గొయ్యి మృత్యుకూపంగా మారిందని, ఆ ప్రాంతంలోని ప్రజలు మండల సభలోకి వచ్చి ఆందోళనకు దిగారు. పంచాయతీ నుంచి చేయిస్తామని చెప్పి ఇప్పుడు తమకు తెలియదని అనడం ఏమిటని గ్రామ పంచాయతీ కార్యదర్శి భాస్కర్‌ను నిలదీశారు. నిధులు ఉన్నా పట్టించుకోవడం లేదని దడిగల సమ్మయ్య, రవి అన్నారు. పీఆర్, ఆర్‌డబ్ల్యూఎస్, సీడీపీఓ, ఐటీడీఏ అధికారులు సభకు రాకపోవడంపై సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసరా పింఛన్లను ఏటూరునాగారం పోస్టాఫీసులో కాకుండా మరో చోట ఇచ్చే విధంగా చూడాలని ఎంపీపీ మెహరున్నీసా, జెడ్పీటీసీ వలియాబీ అన్నారు. గుడుంబా అమ్మి కేసులైన వ్యక్తులకు స్కీం వచ్చే విధంగా చూడాలని సభ్యులు తీర్మాణించారు. సమావేశంలో సర్పంచ్‌లు ఉమా మహేశ్వరి, సుగుణ, శారద, ఎంపీటీసీ రమేష్, నర్సింగరావు, అపర్ణ, అనిత, దొడ్డ పద్మ, శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

కుక్కలను చంపిన సిబ్బంది

ములుగు : ప్రజలపై దాడులు చేస్తూ గాయాల పాలు చేస్తున్న కుక్కలను ములుగు గ్రామపంచాయతీ సిబ్బంది మందులు అందించి హతమార్చారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాధులతో పాటు కుక్కల స్వైర విహారం ఎక్కువగా ఉందని గమనించి ప్రతి మూడు నెలలకు ఓ సారి కుక్కలను సూది మందులు ఇచ్చి చంపుతున్నట్లు సర్పంచ్ గుగ్గిళ్ల సాగర్ తెలిపారు.

వ్యాపారులకు నోటీసులు

ములుగు రూరల్ : ప్లాస్టిక్ వస్తువుల నిషేదంపై మండలంలోని మల్లంపల్లి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో శనివారం వ్యాపారులకు నోటీసులు అందించారు. మొదటి జరిమానాగా రూ.500, రెండవ సారి ఉల్లఘిస్తే రూ.1000 జరిమానా విధించి తగిన చర్యలు తీసకుంటామని సర్పంచ్ గొల్కొండ రవి, పంచాయతీ కార్యదర్శి కొండల్‌రెడ్డి హెచ్చరించారు.

లోకల్ వాయిస్

స్థలం కేటాయించాలి



ఎస్ఎస్ తాడ్వాయి: మేడారంలోని సమ్మక్కతల్లి ఎదురుకోలు పూజ మందిరానికి రెండెకరాల స్థలం కేటాయించాలి. పూజా మందిరం వద్ద ఉన్న స్థలంలో రెండెకరాలు కేటాయించాలని అధికారులను కోరాం. ప్రభుత్వ, ప్రైవేటు భవనాల నిర్మాణాలకు ఈ స్థలం ఇవ్వొద్దు –సిద్దబోయిన జగ్గారావు, పూజారుల సంఘం అధ్యక్షుడు

సమాచారం

ములుగు: సివిల్ ఆస్పత్రిలో ఆదివారం సెలవు దినం కావడంతో ఉదయం 9గంటల నుంచి మద్యాహ్నం 12గంటల వరకు మాత్రమే ఓపీ సేవలుంటాయి. ఎమర్జెన్సీ, ప్రసూతి 24గంటల వైద్య సదుపాయం ఉంటుంది. వార్డు డ్యూటీలో ఒకరు, ఓపాలో నలుగురు స్పెషలిస్టు డాక్టర్లు అందుబాటులో ఉంటారు.

గ్యాస్ సమాచారం: హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీ పరిధిలో శనివారం వరకు బుకింగ్ చేసుకున్న వినియోగదారులకు ఆదివారం నియోజకవర్గంలోని ములుగు, వెంకటాపురం, గణపురం, గోవిందరావుపేట, తాడ్వాయిలోని గ్రామాల్లో గ్యాస్ సరఫరా ఉంటుంది. ఆన్‌లైన్ బుకింగ్ కోసం 966023456గల నెంబర్‌లో సంప్రదించాలి.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక మరియు సాక్షి టీవీలో ఇవ్వదలుచుకుంటే సంప్రదించండి.
కె.చంద్రారెడ్డి
9505507575





జయజానకీ నాయక
తిరుమల కళామందిర్ (ములుగు)
11.30, 2.30, 6.30, 9.30
జయజానకీ నాయక
మేయర్ రంగా (పస్రా)
11.30, 2.30, 6.30, 9.30
గౌతమ్‌నంద
వెంకటేశ్వర (ఏటూర్‌నాగారం)
11.30, 2.30, 6.30, 9.30

కట్ట పనులు పూర్తి చేయాలి



తహసీల్దార్‌కు వినిపత్రం ఇస్తున్న నాయకులు

ములుగు : మినీ ట్యాంకు బండ్ పేరుతో చేపట్టిన తోపుకుంట కట్ట పనులను త్వరగా పూర్తి చేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వేములపల్లి భిక్షపతి, ఎంపీటీసీ సభ్యుడు ఇమ్మడి రాజుయాదవ్, నాయకులు చింతలపూడి నరేందర్‌రెడ్డి, జన్ను రవిలు తహసీల్దార్ ములక్నూరి శ్రీనివాస్‌కు శనివారం వినతిపత్రం అందించారు. ఈ దారి వెంబడి వెళ్లే మాధవరావుపల్లి, మదనపల్లి, జగ్గన్నపేట, సారంగపల్లి, చిన్నగుంటూరుపల్లి, పత్తిపల్లి, పొట్లాపురం, కొడిశలకుంట, పత్తిపల్లి ప్రజలు రోజువారిగా రవాణాపరంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.



పరుచుకున్న పచ్చని దివిటి

ములుగు : ఎలాంటి చెరువుల ఆధారం లేకున్నప్పటికీ ములుగు మండలంలోని రాంచంద్రాపురం, దేవనగర్, భూపాల్‌నగర్(పందికుంట), కొడిశలకుంట గ్రామ పంచాయతీ పరిధిలోని 16 గ్రామాల్లో ప్రస్తుతం వరి పంట ఏపుగా పెరిగి పచ్చని దివిటి పరుచుకున్నట్లు ఆహ్లాదకరంగా దర్శనమిస్తుంది. తీవ్ర వర్షాభావ పరిస్థితుల్లో సైతం ఇక్కడ ఖరీఫ్, రబీ పంటలు ఇబ్బందులు లేకుండా పండుతుండడం విశేషం.

‘కళ్యాణలక్ష్మి’తో నిరుపేద కుటుంబాలకు సాయం

గోవిందరావుపేట: నిరుపేద కుటుంబాల్లో ఆడపిల్లల పెళ్లిళ్లకు పడే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన కళ్యాణలక్ష్మి పథకం వారికి ఓ వరం లాంటిదని ఎంపీపీ జెట్టి సుజాత అన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది.తహసీల్దార్ రవిరాజ్‌కుమార్‌రావు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించగా ఎంపీపీ హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ముగ్గురికి 75116, ఒకరికి రూ. 51వేలు అందించారు. ఆర్‌ఐ రాజునాయక్ సిబ్బంది పాల్గొన్నారు.



లబ్ధిదారులకు చెక్కు అందజేస్తున్న ఎంపీపీ, తహసీల్దార్

గణనాథుడికి ఘనంగా పూజలు

ములుగు/ఏటూరునాగారం/మంగపేట/వాజేడు/ వెంకటాపురం(కె)/వెంకటాపురం(ఎం) :
ములుగు నియోజకవర్గంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. పండితుల వేద మంత్రాల నడుమ వినాయకుడికి పూజలు చేశారు. ములుగు వీవర్స్‌కాలనీ, రామాలయం, మహ్మద్‌గౌస్‌పల్లి, మల్లంపల్లి, క్రిష్ణకాలనీ, సుభాష్‌నగర్‌కాలనీ, ఆటోనగర్, పత్తిపల్లిలో భారీ వినాయక విగ్రహాలను ఏర్పాటు చేశారు. ఎంపీపీ భూక్య మంజూల, సర్పంచ్‌లు బుర్రి రజిత తదితరులు పాల్గొన్నారు. వెంకటాపురం(ఎం) మండల కేంద్రంలో యాక్ రాష్ట్ర కన్వీనర్ పల్నాటి రాజేందర్, రామాలయ కమిటీ ఛైర్మన్ నరెడ్ల భాస్కర్, వర్తక సంఘం అధ్యక్షుడు చింతిరెడ్డి రమణారెడ్డిలు, ఉత్సవకమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఏటూరునాగారం, మంగపేట మండలాల్లో గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భజన భక్త మండలి సభ్యులు ఆదిదేవుడు గణపతి విగ్రహాలను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కన్నాయిగూడెంలో మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా 1000 వినాయక మట్టి విగ్రహాలను శుక్రవారం గ్రామ పంచాయతీ ఆవరణలో ఎస్సై చేతుల మీదుగా భక్తులకు పంపిణీ చేశారు. వాజేడు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఘనంగా పూజలను నిర్వహించారు. తొమ్మిది రోజుల పాటు జరిగే ఈ పూజలను భక్తి శ్రద్ధలతో జరుపనున్నారు. వెంకటాపురం(కె) మండలంలో ఘనంగా గణపతి నవరాత్రి వేడుకలు శనివారం రెండవ రోజు ప్రారంభమయ్యాయి.కిరణ్, ఇప్పాల సత్యనారాయణ, నర్సింహారావు తదితరులు ఉన్నారు. మంగపేట మండలంలో వినాయక చవితి సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల్లో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసి పూజలు నిర్వహిస్తున్నారు. పిండివంటలను నైవేద్యంగా సమర్పించి వినాయకచవితి పండుగను ఘనంగా జరుపుకున్నారు.



ములుగు : మహ్మద్‌గౌస్‌పల్లిలో పూజలు చేస్తున్న భక్తులు



వాజేడు: గణపతి విగ్రహం వద్ద పూజలు



వెంకటాపురం(ఎం): రామాలయంలో..



మంగపేటలో..



వెంకటాపురం(కె)లో..



ఏటూరునాగారం: మట్టి విగ్రహాల పంపిణీ దృశ్యం

కాంగ్రెస్ గ్రామ కమిటీ

ఏటూరునాగారం : కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేసేందుకు గ్రామాల్లో కమిటీలను ఏర్పాటు చేసినట్లు మండల పార్టీ అధ్యక్షుడు మాదరి రామయ్య అన్నారు. మండలంలోని షాపెల్లి, కొండాయి, మల్యాల, షాపెల్లి, చిన్నబోయినపల్లి గ్రామాల్లో కమిటీలను శనివారం ఏర్పాటు చేశామన్నారు. కొండాయి గ్రామ కమిటీ అధ్యక్షుడు బొచ్చు నాగయ్య, మల్యాల అధ్యక్షుడు పాయం భుజంగారావు, షాపెల్లి అధ్యక్షుడు కుక్కల రామయ్య, చిన్నబోయినపల్లి అధ్యక్షుడు నీలం శ్రీనివాస్ ఎన్నికైనట్లు ఆయన తెలిపారు.. నాయకులు రామ్మూర్తి, ఎల్లయ్య పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శిగా చందూలాల్



మంగపేట: మండలంలోని కమలాపురం గ్రామ పంచాయతీ కార్యదర్శిగా గుగులోత్ చందూలాల్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో పంచయతీ కార్యదర్శిగా పనిచేసిన జంపుల ఆంజనేయులు పంచాయతీ అభివృద్ధి నిధుల దుర్వినియోగానికి పాల్పడటంతో ఆయనను జిల్లా కలెక్టర్ ఇటీవల సస్పెండ్ చేసిన విషయం విధితమే. ఆయన స్థానంలో చల్వాయి గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న చందూలాల్‌ను కమలాపురం పంచాయతీ కార్యదర్శిగా నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేయడంతో ఆయన శనివారం బాధ్యతలు స్వీకరించారు.

జాగృతి మహిళా కన్వీనర్‌గా రమ

ములుగు : తెలంగాణ జాగృతి ములుగు నియోజకవర్గ మహిళా కన్వినర్‌గా మండలంలోని జంగాలపల్లికి చెందిన గోల్కొండ రమను ఎంపిక చేసినట్లు జిల్లా కన్వినర్ ఎదుళ్ల సారక్క శనివారం జరిగిన సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా రమ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన జాగృతి యువత రాష్ట్ర కన్వినర్ విజయ్‌కుమార్, జిల్లా కన్వినర్ జ్యోతి, కో కన్వినర్ మోహన్‌రావులకు కృతజ్ఞతలు తెలిపారు.

టీఆర్‌ఎస్ ప్రభుత్వంలోనే రాష్ట్రాభివృద్ధి

వెంకటాపురం (ఎం) : టీఆర్‌ఎస్ ప్రభుత్వంలోనే తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని టీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు అబ్బ గోపాల్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కేశవపురంలో జరిగిన టీఆర్‌ఎస్ కార్యకర్తల సమావేశానికి గ్రామాధ్యక్షుడు సల్వాల శ్రీనివాస్ అధ్యక్షత వహించగా గోపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పెరక కోటేశ్వర్‌రావు, కొలుగూరి స్వామిరావు, ఎండీ.అక్బర్‌పాషా, చిటికనేని కృష్ణ, గోవిందు రాజ్‌కుమార్, మేకల బాపురావు,రవి పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ

మంగపేట : మండలంలోని కోమటిపల్లి గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలలో క్రీడలపై ఆసక్తి కలిగిన 30 మంది విద్యార్థులకు ప్రోత్సాహకంగా స్ఫూర్తి యువసేన, అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో టీషర్ట్స్, బూట్లను శనివారం అందజేశారు. పాఠశాల హెచ్‌ఎం తాటి రమేష్, యువజన సంఘాల నాయకులు లోడె శ్రీను, ఎండీ సత్తార్ షఫీ, నాగరాజు, శ్రీకాంత్, నాగేష్, భీమరాజు సంపత్ పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

మాచర్ల నరేందర్
అంశం : పట్టు పురుగులు
సెరికల్చర్ అధికారి



ఏటూరునాగారం: ప్రశ్న: మండలంలో ఎక్కడ పట్టుపురుగులను పెంచుతున్నారు?

జవాబు: మండలంలో షాపెల్లిలో మద్ది చెట్లపై 20 మంది గిరిజన రైతులతో దసలి పురుగుల పెంపకాన్ని చేపట్టాం.

ప్రశ్న: ఎన్ని గుడ్లు ఇచ్చారు.. ఎన్ని రోజుల్లో పంట వస్తుంది ?

జవాబు: 200ల గుడ్లను రైతులకు అందజేశాం. 40 వేల కుకూన్స్(పట్టు పురుగులు) వస్తాయి. ఇవి 40 రోజుల్లో పెరిగి పంట చేతికి వస్తుంది.

ప్రశ్న: ఒక్కో గూడు ఎంత విలువ ఎంత..?

జవాబు: ఒక్కో గూడు రూ. 2లు విలువ చేస్తోంది. రైతులు కనీసం 20 వేల పట్టు గూడులను అందిస్తే వారికి రూ. 40 వేల వరకు ఆదాయం వచ్చే అవకాశం ఉంది. ఈ డబ్బులను వారి ఖాతాలో నేరుగా జమ అవుతాయి.

మట్టి గణపతికే.. జై

'ఎకో' గణపతికి అపూర్వ స్పందన

గణపతి నవరాత్రి ఉత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ ఏడాది ఉమ్మడి జిల్లాలోని ప్రజలు చాలా మట్టి గణపతికే జై కొట్టారు. ముఖ్యంగా తమ తమ ఇళ్లల్లో ఈసారి మట్టి బొమ్మలనే ప్రతిష్ఠించారు. ఎకో ఫ్రెండ్లీ గణేష్‌కు పూజలు చేసి పర్యావరణ పరిరక్షణకు నడుం బిగించారు.


గట్ల సురేందర్, నీరజ, ఏటూరునాగారం


ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల, చిన్నబోయినపల్లి

ఎస్.రమ్య, హంటర్‌రోడ్, హన్మకొండ



సూరం రాజు, దేవన్నపేట, హసన్‌పర్తి మండలం


తోట రజిత సతీశ్‌కుమార్ , రంగశాయిపేట, వరంగల్


కుంటమళ్ల ఈశ్వర్, పవన్‌కుమార్, హన్మకొండ


జి. బాలకృష్ణుడు, వెంకటాపురం, భద్రాచలం

పి.రాజేశ్, నర్సంపేట, వరంగల్ రూరల్


కొండ శ్రీనివాస్, వీవర్స్ కాలనీ, జనగామ



కె.సాయికుమార్, తిరుమలగిరి, రేగొండ


ఆడెపు ప్రసన్న, దేవగిరిపట్నం, ములుగు


కుసుమ రాజేశ్, పెద్దపెండ్యాల


సిరిమళ్ల సాకేత,
మడికొండ, వరంగల్ అర్బన్


దీపక్, కౌశిక్ అండ్ ఫ్రెండ్స్, పోచమ్మమైదాన్, వరంగల్


ఎ. సౌత్విక్, కమలాపురం, మంగపేట


వడ్డేపల్లి భాస్కర్‌రావు, పరిమళ కాలనీ, హన్మకొండ


జి.అక్షయ, విద్యానగర్ కాలనీ, హన్మకొండ


విష్ణువర్ధన్, గీసుకొండ, వరంగల్ రూరల్


జనగామ : మట్టి గణపతితో చిన్నారులు


కె.వంశీకృష్ణ,
వడ్డేపల్లి, హన్మకొండ


మౌనిక, సరస్వతినగర్,
గోపాలపురం, హన్మకొండ


మౌనిక,
పాపయ్యపేట్ చమన్, వరంగల్



నిఖిల్,
కాజీపేట, వరంగల్


యు.అశోక్, తొర్రూరు,
మహబూబాబాద్


తాళ్ల రాకేష్, అనంతారం,
మహబూబాబాద్


పవన్‌కుమార్,
కట్కూర్, బచ్చన్నపేట


కొత్తపల్లి విశాల్,
బచ్చన్నపేట, జనగామ


ఎం.ప్రకాశ్, కొత్తపేట,
మహబూబాబాద్


పి.చంద్రశేఖర్, నాంచారి మడూరు,
తొర్రూరు, మహబూబాబాద్


పున్నం తరుణ్, నర్సింహులగూడెం,
నెల్లికుదురు, మహబూబాబాద్